జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 09 అక్టోబర్ 2026 | సంపుటి: 19 | సంచిక: 213 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , భాద్రపద మాసము , తిథి: షష్ఠి - 10:17:05 వరకు నక్షత్రంమృగశిర - 26:55:46 వరకు కరణంవణిజ - 10:17:05 వరకు, విష్టి - 21:08:34 వరకు పక్షంకృష్ణ యోగంవ్యతీపాత - 18:17:27 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఆన్ కార్సన్‌కు 2026 సాహిత్య నోబెల్..!

**కెనడా రచయిత్రిని వరించిన నోబెల్**
**సాహిత్య హద్దులను చెరిపేసిన రచయిత్రి**

న్యూఢిల్లీ, అక్టోబర్ 08(ప్రజాజ్యోతి): కెనడాకు చెందిన ప్రముఖ కవయిత్రి, వ్యాసకర్త, అనువాదకురాలు, పండితురాలు ఆన్ కార్సన్‌కు 2026 సాహిత్య నోబెల్ బహుమతి దక్కింది. కవిత్వం, వ్యాసం, అనువాదం, ప్రాచీన సాహిత్యం, కల్పనా రచనల మధ్య ఉన్న సరిహద్దులను చెరిపేస్తూ ప్రత్యేకమైన శైలిని అభివృద్ధి చేసినందుకు ఆమెకు ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం మిగతా 2లో..

## రాజ్యాంగ సంస్థలు ఎవరి సొత్తు కాదు

**విశ్వసనీయతను దెబ్బతీసే ప్రయత్నాలు**
**అనవసర గందరగోళం సృష్టించరాదు**
**మాజీ న్యాయమూర్తుల ఘాటు వ్యాఖ్యలు!**

న్యూఢిల్లీ, అక్టోబర్ 08(ప్రజాజ్యోతి): దేశంలోని రాజ్యాంగ సంస్థలపై, ముఖ్యంగా ఎన్నికల సంఘం, ఉన్నత న్యాయవ్యవస్థపై జరుగుతున్న విమర్శలపై 42 మంది మాజీ న్యాయమూర్తులు, పదవీ విరమణ చేసిన అధికారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు దేశ పౌరులను ఉద్దేశించి వారు ఓ బహిరంగ మిగతా 2లో..

# వ్యాపారులకు భారీ ఊరట..

- పన్ను అధికారులకు అరెస్ట్ అధికారం రద్దు
- ప్రాసిక్యూషన్ పరిమితి రూ. 5 కోట్లకు పెంపు
- ఇ-కామర్స్ వ్యాపారులకు జరిమానా తగ్గింపు
- ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పై అధ్యయనానికి కమిటీ
- జీఎస్టీ నిభంధనల్లో సంచలన మార్పులు
- జీఎస్టీ రేట్లలో ఊరట.. ఈసారి లేని మార్పులు
- 57వ జీఎస్టీ కౌన్సిల్ కీలక నిర్ణయాలు!



న్యూఢిల్లీ, అక్టోబర్ 08(ప్రజాజ్యోతి): జీఎస్టీ కౌన్సిల్ గురువారం (అక్టోబర్ 08) ఢిల్లీలోని భారత్ మండపంలో ఒక ముఖ్యమైన సమావేశం నిర్వహించింది. ఈ కౌన్సిల్ ఒక కీలకమైన, చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం, జీఎస్టీ కింద ఎటువంటి అరెస్టులు జరగవు. జీఎస్టీ కింద అరెస్టు చేసే అధికారాన్ని కౌన్సిల్ పూర్తిగా తొలగించింది. అలాగే, ప్రాసిక్యూషన్ పరిమితిని రూ. 1 కోటి నుండి రూ. 5 కోట్లకు పెంచింది. జీఎస్టీ విధానంలో కేంద్ర ప్రభుత్వం మరో కీలక సంస్కరణకు శ్రీకారం చుట్టింది. ఢిల్లీలోని భారత్ మండపంలో గురువారం జరిగిన 57వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో పన్ను చెల్లింపుదారులకు సంబంధించిన అమలు, ప్రాసిక్యూషన్ నిబంధనలపై ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా జీఎస్టీ అధికారులకు ఉన్న అరెస్ట్ అధికారాలను మిగతా 2లో..

### జీఎస్టీ సంస్కరణల్లో రాష్ట్రాల ప్రయోజనాలు కాపాడాలి

- నిజాయితీ పన్నుదారులకు సులభమైన విధానం రావాలి
- పన్ను మోసాలపై కఠిన చర్యలు తీసుకునేలా ఉండాలి
- తెలంగాణకు ఏటా రూ.800 కోట్లకుపైగా ఆదాయ ప్రభావం
- మరింత ఆర్థిక నష్టం జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి
- హైదరాబాద్‌లో ప్రాంతీయ కార్యాలయాలు ఏర్పాటు చేయాలి
- జీఎస్టీ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క

న్యూఢిల్లీ, అక్టోబర్ 08(ప్రజాజ్యోతి): జీఎస్టీ సంస్కరణలను స్వాగతిస్తూనే రాష్ట్రాల ఆదాయ ప్రయోజనాలను పరిరక్షించాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, మిగతా 2లో..



# పేదల ఓట్లు తొలగించే కుట్ర

- ఓటు హక్కు హరణకు బీజేపీ పార్టీ పన్నాగం
- సైమన్ కమిషన్‌లా ఉపయోగించే ప్లాన్
- మోదీ కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారు
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలి
- గల్లీ నుంచి దిల్లీ వరకూ పోరాటం తప్పదు
- ఢిల్లీ ఇండియా కూటమి నిరసనలో రేవంత్

న్యూఢిల్లీ, అక్టోబర్ 08(ప్రజాజ్యోతి): ఓటమి భయంతోనే బీజేపీ దేశంలోని పేదల ఓటు హక్కును హరించాలని కుట్ర చేస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. పేదలు, దళితులు, గిరిజనులు, ఓబీసీలు, మైనారిటీలు బీజేపీకి వ్యతిరేకంగా మారడంతో ఆ పార్టీ భయపడుతోందని, అందుకే వారి ఓట్లను దొంగిలించాలని చూస్తోందని ఆయన ధ్వజమెత్తారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో ఇండియా కూటమి చేపట్టిన నిరసనలో రేవంత్ రెడ్డి వరుసగా రెండో రోజు పాల్గొన్నారు. గురువారం మిగతా 12లో..

## గ్రీన్ కార్డు ప్రక్రియ నిలిపివేత!

**అమెరికాలో పెర్మ్ సస్పెన్షన్..**
**ఐటీ దిగ్గజాలకు భారీ షాక్**
**భారత టెక్కీల గ్రీన్ కార్డ్ ఆశలు గల్లంతు!**




న్యూఢిల్లీ, అక్టోబర్ 08(ప్రజాజ్యోతి): అమెరికాలో ఐటీ రంగంలో పనిచేస్తూ శాశ్వత నివాస హోదా పొందాలని ఆశపడుతున్న వేలాది మంది భారతీయ నిపుణులకు అమెరికా ప్రభుత్వం తీరని గుండెకోత మిగిల్చింది. అమెరికన్ల ఉద్యోగ అవకాశాలు, వేతన భద్రతను పరిరక్షించడమే ధ్యేయంగా వైట్‌హౌస్ వేదికగా జరిగిన అత్యున్నత సమావేశంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ లేబర్ సంచలన నిర్ణయం ప్రకటించింది. వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ నేతృత్వంలోని మిగతా 2లో..

## కొత్త ఓటు కోసం భారీగా దరఖాస్తులు..

- 4.88 లక్షల అప్లికేషన్లు నమోదు
- ఫామ్-6 దరఖాస్తులు అందజేత
- ఫారం-7 దరఖాస్తు గణాంకాలు వెల్లడి
- వంబర్ 9న వెలువడే తుది జాబితా
- ఓటర్ల సంఖ్యపై రానున్న స్పష్టత

తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా కొత్త ఓటు కోసం భారీ సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. రాష్ట్రవ్యాప్తంగా 4,88,417 ఫామ్-6 దరఖాస్తులు అందినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. అలాగే విదేశాల్లో నివసిస్తున్న భారతీయుల నుంచి 6,270 ఫామ్-6ఎ దరఖాస్తులు వచ్చాయి. ఓటర్ల వివరాల్లో మార్పులు, చిరునామా సవరణలు వంటి అంశాల కోసం 5,04,782 ఫామ్-8 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.

హైదరాబాద్, అక్టోబర్ 08(ప్రజాజ్యోతి): తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా కొత్త ఓటు కోసం భారీ సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. రాష్ట్రవ్యాప్తంగా 4,88,417 ఫామ్-6 దరఖాస్తులు అందినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. అలాగే విదేశాల్లో నివసిస్తున్న భారతీయుల నుంచి 6,270 ఫామ్-6ఎ దరఖాస్తులు వచ్చాయి. ఓటర్ల వివరాల్లో మార్పులు, చిరునామా సవరణలు వంటి అంశాల కోసం 5,04,782 ఫామ్-8 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ఇదే సమయంలో ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపుపై అభ్యంతరాలు, తొలగింపు అభ్యర్థనల కోసం ఫామ్-7లు కూడా వేల సంఖ్యలో వచ్చాయి. ఫామ్-7 ద్వారా




## కాంగ్రెస్ చలో లోక్ భవన్ ముట్టడి ఉద్రిక్తం

- సీఈసీ రాజీనామాకు డిమాండ్ చేస్తూ నిరసన
- భారీ ప్రదర్శనగా ఇండీ కూటమి ప్రతినిధులు ర్యాలీ
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు అరెస్ట్



హైదరాబాద్, అక్టోబర్ 08(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లో ఓటర్ల సవరణ ప్రక్రియలో భారీగా అక్రమాలు, అవకతవకలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపునిచ్చిన చలో లోక్ భవన్ ముట్టడి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ శ్రేణులు నగరంలో భారీ నిరసన ప్రదర్శన చేపట్టాయి. నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ నిరసన ర్యాలీ లోక్ భవన్ వైపు దూసుకెళ్లింది. వందలాది మంది కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు లోక్ భవన్‌ను ముట్టడించేందుకు యత్నించడంతో మిగతా 12లో..

## సీఈసీ రాజీనామా చేయాల్సిందే

మోదీ, షాకు సద్బుద్ధి కలగాలి
రాజ్‌ఘాట్ వద్ద ఇండీ నేతల ప్రార్థనలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 08(ప్రజాజ్యోతి): స్వాతంత్ర్యం కోసం పోరాడిన జాతిపిత మహాత్మా గాంధీ ఆశీస్సులతో తమ పోరాటాన్ని కొనసాగిస్తామని కాంగ్రెస్ ఎంపీలు స్పష్టం చేశారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసే మిగతా 12లో..

## నటుడు నానా పటేకర్ కన్నుమూత

**గుండెపోటుతో పటేకర్ కన్నుమూత**
**'నటసామ్రాట్'గా ప్రత్యేక గుర్తింపు**



న్యూఢిల్లీ, అక్టోబర్ 08(ప్రజాజ్యోతి): భారతీయ సినీ పరిశ్రమలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. విలక్షణ నటనకు చిరునామాగా నిలిచిన ప్రముఖ నటుడు నానా పటేకర్ (75) గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. గోవాలోని తన నివాసంలో ఆయనకు తీవ్రమైన గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు మిగతా 2లో..

## కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు

**1045.46 పాయింట్లు పతనమైన సెన్సెక్స్**
**371 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ**

న్యూఢిల్లీ, అక్టోబర్ 08(ప్రజాజ్యోతి): భారత ఈక్విటీ మార్కెట్లు గురువారం భారీ అమ్మకాల ఒత్తిడితో కుప్పకూలాయి. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు భగ్గుమనడం, వడ్డీ రేట్లు దీర్ఘకాలం పాటు అధిక స్థాయిలోనే కొనసాగుతాయనే ఆందోళనలు, విదేశీ సంస్థాగత పెట్టుబడుల తరలింపు వంటి అంశాలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను తీవ్రంగా దెబ్బతీశాయి. ఫలితంగా సూచీలు వరుసగా రెండో రోజూ భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి, బీఎస్ఈ సెన్సెక్స్ 1045.46 పాయింట్లు (1.44%) పతనమై 71,593.24 వద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా మిగతా 2లో..

## బీజేపీవ్యతిరేక ఓట్లు తొలగించే కుట్ర

- సర్ ప్రక్రియతో ఆ కుట్రకు తెరతీసారు
- అభిజీత్ దీప్కే, ధ్రువ్ రాఠీ, ప్రకాశ్ రాజ్
- సీఈసీ రాజీనామాకు పలువురు డిమాండ్
- పీపుల్స్ ట్రైబ్యునల్ పేరుతో భారీ నిరసన
- కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన

న్యూఢిల్లీ, అక్టోబర్ 08(ప్రజాజ్యోతి): కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ దేశవ్యాప్తంగా తీవ్ర రాజకీయ దుమారానికి దారితీసింది. కొద్ది రోజులుగా ఈ సర్ ప్రక్రియను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి, ఇతర ప్రతిపక్ష పార్టీలు సహా కాక్రోచ్ జనతా పార్టీ, ఇతర పౌర సమాజ సంఘాలు నిరసనలు, ఆందోళనలు మిగతా 12లో..



## జూరాల కాలువకు నీరొదిలిన రైతులపై కేసు

- 14 మంది అన్నదాతలపై ఎఫ్ఐఆర్ నమోదు
- ఇది ప్రజా పాలన కాదు.. ప్రజా పీడన పాలన
- సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయి
- అందుకే రైతులు జూరాల ప్రాజెక్టు వద్ద ఆందోళన
- రైతులపై కేసులు పెట్టడం హేయమైన చర్య
- రైతులపై కేసుపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం
- కేసులు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్

హైదరాబాద్, అక్టోబర్ 08(ప్రజాజ్యోతి): జూరాల ఎడమగట్టు కాలువ నుంచి నీటిని విడుదల చేసుకున్న రైతులపై అమరచింత పోలీసులు కేసు నమోదు చేశారు. జూరాల ప్రాజెక్టు అధికారుల ఫిర్యాదుతో 14 మంది రైతులపై ఎఫ్ఐఆర్ దాఖలు చేశారు. పంటలు ఎండుతున్నందున కాలువలకు నీటిని విడుదల చేయాలంటూ గత నెలలో స్థానిక గ్రామాల రైతులు ఆందోళన నిర్వహించారు. అయినప్పటికీ అధికారులు స్పందించకపోవడంతో సెప్టెంబర్ 19న ఎడమ కాలువ హెడ్ రెగ్యులేటర్ ధ్వంసం చేసి బలవంతంగా నీటిని విడుదల చేసుకున్నారు. దీంతో ప్రజా ఆస్తులను ధ్వంసం చేయడంతో పాటు అధికారుల విధులకు ఆటంకం కలిగించారంటూ ప్రాజెక్ట్ నీటి పారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సమీవుల్లా అమరచింత ఠాణాలో ఫిర్యాదు చేశారు. ఆరేపల్లి, మూలమల్ల, క్యాతెపల్లి తదితర గ్రామాల రైతులు భారీగా గుమిగూడి జూరాల ఎడమ కాలువ హెడ్ రెగ్యులేటర్ యాక్సెస్ డోర్లు, సెక్యూరిటీ ఫాస్టెనింగ్‌లు సైతం పగులగొట్టినట్లు డీఈఈ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. కంట్రోల్ మిగతా 12లో..



# సంపాదకీయం

## నోబెల్ పై ట్రంప్ ఆశలు

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నోబెల్ బహుమతి ఈ సారి ఎవరిని వరించనుంది? ఈ శాంతి బహుమతి కోసం పలువురి మధ్య కీలక పోటీ నెలకొంది. ముఖ్యంగా ప్రపంచ శాంతి, మానవతా సంక్షోభాలపై నిరంతరం దౌత్యపరమైన పిలుపునిస్తున్న పోప్ లియోతో పాటు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొడిమిర్ జెలెన్‌స్కీ, కెనడా ప్రధాని మార్క్ కార్నీ, నార్డిక్ ప్రజాప్రతినిధులు లీసా మౌర్యోస్కీ, అజా చెమినిట్జ్‌లు నామినేట్ అయినవారిలో ఉన్నారు. రష్యా దండయాత్రకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్యాన్ని, శాంతిని కాపాడేందుకు చేస్తున్న ప్రయత్నాలకు గానూ ఉక్రెయిన్ అధ్యక్షుడు పేరు గత కొన్నాళ్లుగా నామినేట్ అవుతోంది. అయితే ఈ ఏడాది నోబెల్ బహుమతుల ప్రకటన కొనసాగుతోంది. ఇప్పటికే మెడిసిన్, ఫిజిక్స్, కెమిస్ట్రీలతో పాటు సాహిత్యంలో విజేతలను ప్రకటించారు. అయితే, శాంతి బహుమతిపై యావత్తు ప్రపంచం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోంది. శుక్రవారం (అక్టోబరు 8న) విజేతను ప్రకటించనున్నారు. ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి కోసం 208 మంది, 79 సంస్థలు సహా 287 నామినేషన్లు నమోదయ్యాయి. నోబెల్ కమిటీ నియమాల ప్రకారం అధికారిక నామినేషన్ల జాబితా 50 ఏళ్ల వరకు అత్యంత గోప్యంగా ఉంచుతారు. అయితే, నామినేట్ చేసిన వ్యక్తులు లేదా సంస్థల బహిరంగ ప్రకటనలు, అంతర్జాతీయ మీడియా కథనాలు, నిపుణుల విశ్లేషణల ఆధారంగా ఈ రేసులో ప్రముఖంగా పలు పేర్లు వినిపిస్తున్నాయి. వీటిలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరు కూడా ఉన్నట్టు వెల్లడయ్యింది. నోబెల్ బహుమతి కోసం కొన్నేళ్లుగా విశ్వప్రయత్నాలు చేస్తున్న ట్రంప్.. బహిరంగంగా వ్యాఖ్యలు చేస్తున్న విషయం తెలిసిందే. ట్రంప్ తన మొదటి పదవీకాలం నుంచే నోబెల్ కల కంటున్నారు. అనేక యుద్ధాలను ఆపిన తానే అసలైన శాంతిదూతను అంటూ గొప్పలు చెప్పుకుంటున్నారు. ఇజ్రాయెల్, అరబ్ దేశాల మధ్య అబ్రహమ్ అకార్డ్‌తో చారిత్రక దౌత్య సంబంధాలు కుదిర్చినందుకు శాంతి బహుమతి పలుమార్లు నామినేట్ చేశారు. నార్వే పార్లమెంట్ సభ్యులు, అమెరికా కాంగ్రెస్‌లోని రిపబ్లికన్ ప్రతినిధులు, పాకిస్థాన్ వంటి దేశాలకు చెందిన నాయకులు అనేక సందర్భాల్లో ట్రంప్ పేరును అధికారికంగా ప్రతిపాదించారు. ఈ ఏడాది కూడా శాంతి బహుమతిపై అమెరికా అధ్యక్షుడు గంపెడాశలు పెట్టుకున్నారు. ఇదే సమయంలో 'అయినా నాకు ఇవ్వరు లే' అంటూ నోబెల్ కమిటీపై బాహటంగానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 'ఎన్నో యుద్ధాలను ఆపానని, ఈ పురస్కారం నాకే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న ట్రంప్.. నా కృషికి తగిన గుర్తింపు ఇవ్వడం లేదు' అంటూ రుసరుసలాడుతున్నారు. ఇటీవల నోబెల్ బహుమతుల ప్రకటనకు ముందు కూడా " నేను ఎనిమిది యుద్ధాలను ఆపాను.. నోబెల్ కమిటీ నాకు ఇవ్వకపోతే వారికే అవమానం" అని వ్యాఖ్యానించారు. అమెరికా అధ్యక్షుడైన కొద్ది నెలలకే బరాక్ ఒబామాకు నోబెల్ రావడంపై కూడా పలుసార్లు తన అక్కసు వెళ్లగక్కారు. భారత్‌కు చెందిన ప్యాడ్‌మాన్‌గా గుర్తింపు పొందిన అరుణాచలం మురుగనాథన్ కూడా నామినేట్ అయ్యారు. మహిళల రుతుక్రమ పరిశుభ్రతపై అద్భుతమైన సామాజిక విప్లవాన్ని తెచ్చినందుకు, ఆయన చేసిన కృషికి గానూ బహిరంగంగా నామినేట్ అయినట్టు నివేదికలు పేర్కొన్నాయి. ప్రపంచ వివాదాలు, మానవ హక్కుల ఉల్లంఘనలు, యుద్ధ నేరాలపై చట్టపరమైన జవాబుదారీతనాన్ని పెంపొందించడానికి కృషిచేసిన అంతర్జాతీయ న్యాయస్థానం, అంతర్జాతీయ నేరాల కోర్టు , భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ, అనేక దేశాలు శాంతియుతంగా అంతరిక్ష సహకారాన్ని కొనసాగిస్తున్నందుకు ప్రతీకగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం పేరు కూడా నామినేట్ అయ్యింది. మరోవైపు నోబెల్ శాంతి బహుమతికి తానే పూర్తిగా అర్హుడినని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రకటించుకున్నారు. ఇప్పటివరకు ఏ అమెరికా అధ్యక్షుడూ చేయని విధంగా ప్రపంచ శాంతి కోసం తాను విశేష కృషి చేశానని, ఏకంగా ఎనిమిది యుద్ధాలను ఆపానని ఆయన పాతపాటే పాడారు. నార్వేజియన్ పీస్ కమిటీ శుక్రవారం ఈ అవార్డులను ప్రకటించనున్న నేపథ్యంలో శ్వేతసౌధంలో మీడియాతో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. తనకు నోబెల్ పురస్కారం ఇవ్వకపోతే, అది ఆ కమిటీకే పెద్ద అవమానమని ఆయన అన్నారు. 2009లో మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామాకు నోబెల్ బహుమతి ఎందుకు ఇచ్చారో ఇప్పటికీ ఆయనకే తెలియదంటూ ట్రంప్ ఎద్దేవా చేశారు. గత ఏడాది నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, మారియా కొరినా మచాడో ఆ అవార్డుకు తనకంటే ట్రంపే ఎక్కువ అర్హుడని చెబుతూ ఆమె బహుమతిని తనకు అందించారని గుర్తుచేశారు. వివిధ దేశాలపై వాణిజ్య సుంకాలను అస్త్రంగా ఉపయోగించి, అనేక యుద్ధాలు జరగకుండా అడ్డుకోగలిగానని ట్రంప్ చెప్పుకొచ్చారు. అమెరికా- ఇరాన్ ఉద్రిక్తతలను కూడా త్వరలోనే పరిష్కరిస్తానని ధీమా వ్యక్తం చేశారు. తానెన్నో యుద్ధాలను ఆపానని, నోబెల్ శాంతి బహుమతికి తన కంటే అర్హులెవరూ లేరంటూ గతంలో కూడా చాలాసార్లు ట్రంప్ పేర్కొన్నారు. నోబెల్ కమిటీని ఉద్దేశిస్తూ, వారి నిర్ణయం ఏంటో తమకు తెలియదని, తనలాంటి వారికి ఈ పురస్కారం ఇవ్వకపోవడమే వారికి అలవాటుగా కనిపిస్తోందని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇంతకుముందు ఎవరూ చేయలేని పనులు నేను చేశా. నేను గొప్పలు చెప్పుకోవడం లేదు. కేవలం వాస్తవాలు మాత్రమే చెబుతున్నా. బహుశా ఏ అధ్యక్షుడు కూడా ఇన్ని యుద్ధాలను పరిష్కరించి ఉండకపోవచ్చు. కానీ నేను మాత్రం ఒకటి రెండు కాదు, ఏకంగా 8 యుద్ధాలు ఆపాను. కాబట్టి నోబెల్ శాంతి బహుమతి పొందేందుకు నేను అర్హుడిని. కానీ అది నాకు వస్తుందనే నమ్మకం మాత్రం తక్కువే. ఒకవేళ నాకు నోబెల్ ఇవ్వకపోతే అది కమిటీకి పెద్ద అవమానం అవుతుందని అన్నారు. ఇదిలా ఉండగా, ఈ ఏడాది నామినేషన్లలో ట్రంప్ పేరు ఉండొచ్చని గతంలోనే ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం ఎవరిని వరిస్తుందన్న విషయంపై ఉత్కంఠ నెలకొంది. ఏది ఏమైనా అన్నివిధాల అర్హుడికే ఈ నోబెల్ శాంతి బహుమతి దక్కాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు

మొదటిపేజీ తరువాయి..

371.25 పాయింట్లు (1.64%) నష్టపోయి 22,231.80 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ ధర ఏకంగా 4% పెరిగి బ్యారెల్‌కు 104 డాలర్ల మార్కును దాటడం మార్కెట్లలో భయాందోళనలకు ప్రధాన కారణమైంది. ఇది ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను మరింత పెంచుతుందనే ఆందోళనలు రేకెత్తించింది. ట్రేడింగ్ సమయంలో నిఫ్టీ 22,179.90 వరకు పడిపోయి, 2026 సంవత్సరంలోనే అత్యంత కనిష్ఠ స్థాయిని నమోదు చేసింది. టెక్నికల్‌గా చూస్తే, నిఫ్టీ కీలకమైన మద్దతు స్థాయిలను కోల్పోయిందని, ఇప్పుడు 22,000 పాయింట్ల మానసిక మద్దతు స్థాయిపై దృష్టి కేంద్రీకృతమైందని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఒకవేళ సూచీ కోలుకోవడానికి ప్రయత్నిస్తే 22,400, ఆ తర్వాత 22,600 వద్ద ప్రతిఘటన ఎదుర్కోవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ అమ్మకాల ఒత్తిడి అన్ని రంగాల్లోనూ కనిపించింది. మెటల్ రంగ షేర్లు అత్యధికంగా నష్టపోగా, ఐటీ రంగం మాత్రం కొంతమేర తట్టుకుని నిలబడింది. సెన్సెక్స్-30 షేర్లలో టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్, ఇన్ఫోసిస్ మాత్రమే లాభపడగా.. ఐటీసీ, ఇండిగో, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, భారత్ ఎలక్ట్రానిక్స్ షేర్లు 3 శాతానికి పైగా నష్టపోయాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎన్‌టీపీసీ, మారుతీ సుజుకీ వంటి దిగ్గజాలు కూడా నష్టాల్లో ముగిశాయి. బ్రాడర్ మార్కెట్లలోనూ ఇదే ధోరణి కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 2.53%, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 2.34% చొప్పున పడిపోయాయి. రానున్న రోజుల్లో మార్కెట్ దృష్టి క్యూ2 (రెండో త్రైమాసికం) ఫలితాలపైకి మళ్లనుంది. డిమాండ్ స్థిరత్వం, ముడిసరుకుల వ్యయాల నిర్వహణపై కంపెనీల యాజమాన్యాలు చేసే వ్యాఖ్యలు సమీప భవిష్యత్తులో మార్కెట్ గమనాన్ని నిర్దేశించనున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

## నటుడు నానా పటేకర్ కన్నుమూత

మొదటిపేజీ తరువాయి..

హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో తెల్లవారుజామున 5:20 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచినట్లు ఆసుపత్రి వర్గాలు ధ్రువీకరించాయి. ఆసుపత్రికి తీసుకొచ్చిన తర్వాత దాదాపు 45 నిమిషాల పాటు వైద్యులు ఆయనను బతికించేందుకు తీవ్రంగా ప్రయత్నించారని, అయినప్పటికీ వారి ప్రయత్నాలు ఫలించలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఆయన మరణవార్తతో చిత్ర పరిశ్రమ దిగ్భ్రాంతికి గురైంది. 1978లో 'గమన్' చిత్రంతో బాలీవుడ్‌లో అడుగుపెట్టిన నానా పటేకర్, తన విలక్షణమైన నటన, డైలాగ్ డెలివరీతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. 'పరిందా', 'అబ్ తక్ ఛప్పన్', 'యశ్వంత్', 'వజూద్' వంటి చిత్రాలతో ఆయన నటనకు దేశవ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా 2000 తర్వాత 'శక్తి: ది పవర్', 'అపహరణ్', 'టాక్సీ నెం 9211' వంటి సినిమాల్లో ఆయన నటన విమర్శకుల మన్ననలు పొందింది.

# వ్యాపారులకు భారీ ఊరట..

మొదటిపేజీ తరువాయి..

తొలగిస్తూ.. కౌన్సిల్ నిర్ణయించింది. దీంతో జీఎస్టీ ఉల్లంఘనలకు సంబంధించి పన్ను అధికారులు నేరుగా అరెస్ట్ చేసే అవకాశం ఇక ఉండదు. ఇప్పటివరకు తీవ్రమైన పన్ను ఎగవేత, నకిలీ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ వంటి కొన్ని కేసుల్లో జీఎస్టీ అధికారులు అరెస్ట్ చేసే అధికారం ఉంది. ఈ అధికారాన్ని పరిమితం చేయడం ద్వారా సాధారణ పన్ను వివాదాలు, వ్యాపార సంబంధిత పొరపాట్లు క్రిమినల్ చర్యల స్థాయికి వెళ్లకుండా చూడాలనే ఉద్దేశంతో సంస్కరణలు తీసుకొచ్చింది కేంద్రం. పన్ను బకాయిల వసూలు, వడ్డీ, జరిమానాల విధింపు వంటి ఇతర చర్యలు మాత్రం కొనసాగుతాయి. అదే సమయంలో జీఎస్టీ కింద ప్రాసిక్యూషన్ ప్రారంభించే పరిమితిని కూడా భారీగా పెంచారు. ఇప్పటివరకు రూ.1 కోటి పన్ను ఎగవేతకు సంబంధించిన కేసుల్లో ప్రాసిక్యూషన్ ప్రారంభించే అవకాశం ఉండగా.. ఇకపై ఆ పరిమితిని రూ.5 కోట్లకు పెంచారు. అంటే రూ.5 కోట్లకు లోబడిన పన్ను ఎగవేత కేసుల్లో క్రిమినల్ ప్రాసిక్యూషన్‌కు వెళ్లే అవకాశం తగ్గనుంది. ఈ మార్పులను పన్ను వ్యవస్థను మరింత సులభతరం చేయడం, వ్యాపార సంస్థలపై అనవసరమైన చట్టపరమైన ఒత్తిడిని తగ్గించడం, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను మెరుగుపరచడం వంటి లక్ష్యాలతో కొత్త సంస్కరణలను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చింది.



జీఎస్టీ 2.0లో భాగంగా కేవలం అరెస్ట్, ప్రాసిక్యూషన్ నిబంధనలే కాకుండా.. రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం చేయడం, ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ వ్యవస్థలో మార్పులు, రిఫండ్లను వేగవంతం చేయడం, వివాదాలను తగ్గించడం వంటి పలు అంశాలపై కూడా కౌన్సిల్ దృష్టి సారించింది. మొత్తంగా చూస్తే, జీఎస్టీ అమలులో కఠినమైన క్రిమినల్ చర్యల కంటే పన్ను వసూళ్లు, అనుసరణ, సులభమైన వ్యాపార విధానాలకు ప్రాధాన్యం ఇచ్చే దిశగా తాజా నిర్ణయాలు ఉన్నాయని చెప్పొచ్చు. అయితే ఈ మార్పులు పూర్తిగా అమల్లోకి రావడానికి అవసరమైన చట్టపరమైన సవరణలు, తదుపరి ప్రక్రియ కూడా కీలకం కానున్నాయి.

## జీఎస్టీ సంస్కరణల్లో రాష్ట్రాల ప్రయోజనాలు కాపాడాలి

మొదటిపేజీ తరువాయి..

ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు కేంద్రాన్ని కోరారు. 57వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఆయన పలు కీలక అంశాలను ప్రస్తావించారు. నిజాయితీగా పన్నులు చెల్లించే వారికి అనుసరణ ప్రక్రియను సరళీకరించడంతో పాటు, ఉద్దేశపూర్వకంగా పన్ను ఎగవేతకు పాల్పడే వారిపై జీరో టాలరెన్స్ విధానం కొనసాగాలని స్పష్టం చేశారు. జీఎస్టీ అమలుకు పునాది పరస్పర విశ్వాసమేనని భట్టి పేర్కొన్నారు. ఉమ్మడి జాతీయ మార్కెట్ ఏర్పాటుతో దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందన్న నమ్మకంతో రాష్ట్రాలు తమ స్వతంత్ర పన్ను విధించే అధికారంలో గణనీయమైన భాగాన్ని వదులుకున్నాయని గుర్తుచేశారు. కేంద్రం, రాష్ట్రాలు భాగస్వాములుగా పనిచేయడం, రాష్ట్రాల ఆదాయాన్ని కాపాడటం, కీలక మార్పులను సంప్రదింపులు, ఏకాభిప్రాయంతో చేపట్టడం ఈ వ్యవస్థకు మూల సూత్రాలని అన్నారు. తెలంగాణ సొంత పన్ను ఆదాయంలో జీఎస్టీ వాటా సుమారు 35 శాతం ఉందని భట్టి తెలిపారు. ఈ ఆదాయంతోనే రాష్ట్రంలో పాఠశాలలు, ఆసుపత్రులు, సంక్షేమ కార్యక్రమాలు, మౌలిక సదుపాయాలకు నిధులు సమకూరుతున్నాయని చెప్పారు. జీఎస్టీ ఆదాయంలో తగ్గుదల కేవలం లెక్కల అంశం కాదని, ప్రజలకు సేవలు అందించే రాష్ట్ర సామర్థ్యంపై నేరుగా ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. మోటార్ వాహనాలు, క్యాపిటల్ గూడ్స్, ఇన్‌పుట్ సర్వీసుల రీఫండ్‌లకు సంబంధించిన మార్పులు చేపట్టే ముందు వాటి పూర్తి ఆర్థిక ప్రభావాన్ని రాష్ట్రాలకు వివరించాలని కోరారు. మోటార్ వాహనాల విషయంలో కేంద్రం అందించిన అంచనాల ప్రకారం తెలంగాణకు ఏడాదికి సుమారు రూ.800 కోట్ల ఆదాయ ప్రభావం ఉంటుందని, రాష్ట్ర సొంత అంచనాల ప్రకారం ఈ నష్టం అంతకంటే రెట్టింపు కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. తగిన సందర్భాల్లో ఆటోమేటిక్ జీఎస్టీ రిజిస్ట్రేషన్, రిజిస్ట్రేషన్ మార్పులు, రద్దు దరఖాస్తుల ఆటోమేటిక్ ప్రాసెసింగ్‌కు భట్టి మద్దతు తెలిపారు. రిస్క్ లేని కేసుల్లో ఆటోమేటిక్‌గా రీఫండ్‌లు మంజూరు చేయడం ద్వారా నిజాయితీగల పన్నుదారులకు త్వరగా ప్రయోజనం అందుతుందని అన్నారు. అదే సమయంలో అధిక రిస్క్ ఉన్న కేసులపై పన్ను అధికారులు మరింత దృష్టి సారించేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. పెనాల్టీలను హేతుబద్ధీకరించడం, రహదారులపై సరుకుల వాహనాలను యాదృచ్ఛికంగా నిలిపివేయడాన్ని తగ్గించడం వంటి చర్యలను స్వాగతించారు. జీఎస్టీ రిటర్నుల్లో అవసరమైన మార్పులు చేసి పన్ను వివరాల్లో తేడాలను తగ్గించాలని, నిజాయితీగల పన్నుదారులకు అనవసర నోటీసులు జారీ కాకుండా చూడాలని సూచించారు. జీఎస్టీ అమలులో స్పష్టత, ఏకరూపత కోసం తగిన సర్క్యులర్లు, వివరణలు జారీ చేయాలని కోరారు. పన్నుదారులకు అనుకూలమైన విధానాలను అమలు చేయడంతో పాటు జీఎస్టీ మోసాలు, నకిలీ రిజిస్ట్రేషన్లు, గుర్తింపు వివరాల దుర్వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని భట్టి డిమాండ్ చేశారు. వృద్ధులు, గృహిణులు, రోజువారీ కూలీలు, ఇతర అమాయకుల ఆధార్, పాన్ వివరాలను దుర్వినియోగం చేసి మోసపూరిత జీఎస్టీ రిజిస్ట్రేషన్లు సృష్టిస్తున్న ఘటనలను ప్రస్తావించారు. నకిలీ ఇన్వాయిస్‌లు సృష్టించడం, అక్రమంగా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందడం లేదా ఇతరులకు బదిలీ చేయడం వంటి కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తులు, వ్యవస్థీకృత ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విధానాలను సరళీకరించడం పేరుతో వ్యవస్థీకృత పన్ను ఎగవేతపై అమలు చర్యలు బలహీనపడకూడదని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా స్క్రాప్ రంగంలో జరుగుతున్న పన్ను ఎగవేతను భట్టి ప్రస్తావించారు. అసంఘటిత, నగదు ఆధారిత వ్యవస్థ కారణంగా నకిలీ ఇన్వాయిస్‌లు సృష్టించడం, నకిలీ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ బదిలీ చేయడం జరుగుతోందని చెప్పారు. అదే సమయంలో ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్న చెత్త సేకరించే కార్మికులు, చిన్న స్థాయి సేకరణదారుల జీవనోపాధికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. స్క్రాప్ రంగం, గుర్తింపు దొంగతనం వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించి, పేద ప్రజల ప్రయోజనాలను కాపాడే కార్యాచరణను రూపొందించేందుకు జీఎస్టీ కౌన్సిల్ మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రతిపాదించింది. దేశంలో అత్యంత చురుకైన పన్ను ఆధారాల్లో తెలంగాణ ఒకటని భట్టి అన్నారు. అయితే చాలా కాలంగా అధికారుల కమిటీల్లో తెలంగాణకు తగిన ప్రాతినిధ్యం లభించలేదని పేర్కొన్నారు. జీఎస్టీ కౌన్సిల్ పునర్వ్యవస్థీకరించే కమిటీల్లో తెలంగాణకు సభ్యత్వం కల్పించాలని కోరారు. స్టాండింగ్ కమిటీ ఆఫ్ ఆఫీసర్స్‌లోనూ తెలంగాణకు ప్రాతినిధ్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ కేవలం భౌగోళికంగా అనుకూలమైన నగరం మాత్రమే కాదని, టెక్నాలజీ, డేటా అనలిటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో దేశంలోని ప్రముఖ కేంద్రాల్లో ఒకటని భట్టి పేర్కొన్నారు. భవిష్యత్ జీఎస్టీ పరిపాలనకు అవసరమైన





సాంకేతిక సామర్థ్యాలు హైదరాబాద్‌లో ఉన్నాయని తెలిపారు.

ఈ నేపథ్యంలో జీఎస్టీఎన్, జీఎస్టీ కౌన్సిల్ సెక్రటేరియట్‌కు హైదరాబాద్‌లో ప్రాంతీయ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని కోరారు. దీనివల్ల జీఎస్టీ పరిపాలన రాష్ట్రాలకు మరింత చేరువ కావడంతో పాటు, సాంకేతికత ఆధారిత పన్ను మోసాల గుర్తింపు వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని అన్నారుసరుకుల వాహనాల తనిఖీల విషయంలో ప్రస్తుతం ఉన్న అధికారాలను మూల రాష్ట్రం, గమ్య రాష్ట్రం రెండింటికీ కొనసాగించాలని తెలంగాణ సూచించింది. పన్ను ఎగవేతను అరికట్టడంతో పాటు, వ్యాపార కార్యకలాపాలకు అనవసరమైన ఇబ్బందులు కలగకుండా సమతుల్య విధానం అవసరమని భట్టి పేర్కొన్నారు. తెలంగాణ వంటి ఎగుమతి రాష్ట్రాల సహకారాన్ని గుర్తించాలని భట్టి కోరారు. పోటీతో కూడిన ఎగుమతి వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు మౌలిక సదుపాయాలు, ప్రజా ప్రయోజనాల కోసం పెట్టుబడులు పెట్టే రాష్ట్రాలకు తగిన మద్దతు, ప్రోత్సాహకాలు అందించాలని సూచించారు. ప్రజారోగ్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు హెల్త్ సెక్యూరిటీ, నేషనల్ సెక్యూరిటీ సెస్సులలో రాష్ట్రాలకు నిర్దిష్టమైన, పారదర్శక వాటా కల్పించాలని కోరారు. జీఎస్టీ ద్వారా వచ్చే ఆదాయం అంతిమంగా కేంద్రానిదీ, రాష్ట్రాలదీ కాదని.. అది భారత ప్రజలకు చెందినదని భట్టి పేర్కొన్నారు. ప్రజలపై ఉన్న బాధ్యతను గుర్తుంచుకుని నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. "నిజాయితీగల పన్నుదారులకు అనుసరణ ప్రక్రియను సులభతరం చేయడం.. ఉద్దేశపూర్వక పన్ను మోసాలపై జీరో టాలరెన్స్ విధానాన్ని కొనసాగించడం.. ఈ రెండూ సమాంతరంగా సాగాలి" అని భట్టి స్పష్టం చేశారు. ప్రజలు కేంద్రం, రాష్ట్రాలపై ఉంచిన విశ్వాసానికి తగిన విధంగా జీఎస్టీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు.

## గ్రీన్ కార్డు ప్రక్రియ నిలిపివేత!

మొదటిపేజీ తరువాయి..

యాంటీ ఫ్రాడ్ టాస్క్‌ఫోర్స్ పర్యవేక్షణలో ఐటీ ఔట్‌సోర్సింగ్ దిగ్గజాలైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ , ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సీఎల్, కాగ్నిజెంట్, కాప్‌జెమినిలతో పాటు అంతర్జాతీయ టెక్ దిగ్గజాలు మైక్రోసాఫ్ట్, అడోబ్ వంటి సంస్థలపై పెర్మనెంట్ లేబర్ సర్టిఫికేషన్ కార్యక్రమం నుంచి తాత్కాలిక సస్పెన్షన్ వేటు వేసింది. ఇకపై ఈ సంస్థల నుంచి కొత్త పెర్మ్ దరఖాస్తులు స్వీకరించబోమని, ప్రస్తుతం ప్రాసెసింగ్‌లో ఉన్న ఫైళ్లను కూడా తక్షణమే నిలిపివేస్తున్నామని తేల్చిచెప్పింది. అసలు అమెరికాలో విదేశీ ఉద్యోగికి ఇబీ-2, ఇబీ-3 కేటగిరీల కింద గ్రీన్ కార్డ్ స్పాన్సర్‌షిప్ ప్రారంభించాలంటే ఈ పెర్మ్ ప్రక్రియే అత్యంత కీలకమైన, చట్టబద్ధమైన మొదటి మెట్టు. సదరు ఉద్యోగానికి అవసరమైన అర్హతలున్న అమెరికన్ పౌరులు ఎవరూ స్థానికంగా అందుబాటులో లేరని, విదేశీయుడిని నియమించడం వల్ల స్థానిక వర్కర్ల వేతనాలపై ఎలాంటి ప్రతికూల ప్రభావం పడటం లేదని కంపెనీలు సాక్ష్యాధారాలతో కార్మిక శాఖకు నిరూపించి సర్టిఫికేషన్ పొందాల్సి ఉంటుంది. ఈ అనుమతి వచ్చిన తర్వాతే కంపెనీలు యూఎస్‌సీఐఎస్ వద్ద ఐ-140 పిటిషన్ దాఖలు చేసే అర్హత సాధిస్తాయి. ఇప్పుడు ఈ ప్రధాన రహదారినే అమెరికా మూసివేయడంతో సదరు దిగ్గజ సంస్థలు తమ ఉద్యోగుల తరపున గ్రీన్ కార్డ్ ప్రక్రియను ప్రారంభించే అర్హతను కోల్పోయాయి. గత కొన్నేళ్లుగా అమెరికా హెచ్-1బీ మరియు పెర్మ్ నిబంధనలను ఈ ఔట్‌సోర్సింగ్ కంపెనీలు పక్కదారి పట్టిస్తున్నాయని, లొసుగులను ఆసరాగా చేసుకుని విదేశీ నిపుణుల రిక్రూట్‌మెంట్‌లో తీవ్ర దుర్వినియోగానికి పాల్పడ్డాయని ఫెడరల్ దర్యాప్తు బృందాలు నిర్ధారించాయి. దాదాపు 30 లక్షల మంది విదేశీయుల కోసం దరఖాస్తులు చేసి, 2.3 లక్షలకు పైగా హెచ్-1బీ అనుమతులు, లక్షకు పైగా పెర్మ్ సర్టిఫికేషన్లు పొందడం ద్వారా అమెరికన్ పౌరులకు చెందాల్సిన స్థానిక ఉద్యోగ అవకాశాలను దెబ్బతీశారని కార్మిక శాఖ మండిపడింది. తీవ్ర ఫెడరల్ విచారణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, స్థానిక కార్మికుల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా ఈ కఠిన ఆంక్షలను అమలు చేస్తున్నట్లు స్పష్టం చేసింది.





## ఆన్ కార్సన్‌కు 2026 సాహిత్య నోబెల్..!

మొదటిపేజీ తరువాయి..

లభించింది. 1950లో టొరంటోలో జన్మించిన కార్సన్.. చిన్నప్పటి నుంచే ప్రాచీన గ్రీకు సాహిత్యంపై ఆసక్తి పెంచుకున్నారు. టొరంటో విశ్వవిద్యాలయంలో క్లాసిక్స్ చదివి పీహెచ్‌డీ పూర్తి చేశారు. ప్రాచీన గ్రీకు సాహిత్యం, పురాణాలు ఆమె రచనల్లో కీలక పాత్ర పోషించాయి. కవయిత్రిగానే కాకుండా అనువాదకురాలిగా, వ్యాసకర్తగా, అధ్యాపకురాలిగా కూడా ఆమె విశేష గుర్తింపు పొందారు. కార్సన్ రచనా ప్రత్యేకతకు 'ఆటోబయోగ్రఫీ ఆఫ్ రెడ్' మంచి ఉదాహరణ. 1998లో వెలువడిన ఈ పద్య నవల ప్రాచీన గ్రీకు పురాణంలోని గెరియాన్ కథ ఆధారంగా రూపొందింది. హెరాకిల్స్ చేతిలో హతమైన రెక్కల రాక్షసుడి కథను కార్సన్ ఒక సున్నితమైన యువకుడి ప్రేమ, ఎదుగుదల, వ్యక్తిత్వ అన్వేషణ కథగా మలిచారు. అలాగే ఎలెక్ట్రా, సాఫో వంటి ప్రాచీన గ్రీకు రచనలను అనువదించడం ద్వారా తన శాస్త్రీయ పాండిత్యాన్ని సృజనాత్మక రచనతో మేళవించారు. 2026 నోబెల్ రేసులో కార్సన్ పేరు ముందంజలోనే ఉంది. సాహిత్య ప్రక్రియల మధ్య గీతలను ప్రశ్నిస్తూ దశాబ్దాలుగా సాగించిన ప్రయోగాత్మక రచనకు ఈ పురస్కారం అంతర్జాతీయ గుర్తింపుగా నిలిచింది. ఇప్పటివరకు అన్నే కార్సన్ రచనలు, అనువాదాలకు సంబంధించి 20కిపైగా పుస్తకాలు ప్రచురితమయ్యాయి. గ్రిఫిన్ పోయెట్రీ ప్రైజ్, లానన్ లిటరరీ అవార్డు వంటి పలు ప్రతిష్ఠాత్మక సాహిత్య పురస్కారాలను ఆమె అందుకున్నారు. ఇప్పుడు నోబెల్ సాహిత్య పురస్కారం కూడా ఆమె ఖాతాలో చేరింది. 2025లో హంగేరియన్ రచయిత లాస్లో క్రాస్నహోర్కైకి నోబెల్ సాహిత్య పురస్కారం లభించింది. ఆయన రచనల్లో కనిపించిన వినూత్నతకు ఈ గౌరవం దక్కింది. తాజాగా 2026లో అన్నే కార్సన్ ఈ అవార్డును అందుకున్నారు. 1901 నుంచి 2025 వరకు నోబెల్ సాహిత్య పురస్కారం 118 సార్లు ప్రకటించగా, మొత్తం 122 మంది ఈ గౌరవాన్ని అందుకున్నారు. ఇప్పటివరకు 18 మంది మహిళలు నోబెల్ సాహిత్య పురస్కారం పొందారు. 1909లో స్వీడన్‌కు చెందిన సెల్మా లాగర్‌లెఫ్ ఈ అవార్డు అందుకున్న తొలి మహిళగా నిలిచారు. ఈ ఏడాది నోబెల్ పురస్కారం కింద 12 మిలియన్ స్వీడిష్ క్రోనాలు, భారత కరెన్సీలో రూ.11 కోట్లకు పైగా నగదు బహుమతి అందనుంది. ఒక విభాగంలో ఒకరి కంటే ఎక్కువ మంది విజేతలు ఉంటే ఈ మొత్తాన్ని సమానంగా పంచుతారు. ఇక నోబెల్ పురస్కారాల ప్రకటనల్లో భాగంగా శుక్రవారం నోబెల్ శాంతి బహుమతిని ప్రకటించనున్నారు. అక్టోబర్ 12న అర్థశాస్త్రంలో నోబెల్ స్మారక పురస్కారాన్ని ప్రకటించనున్నారు.

## రాజ్యాంగ సంస్థలు ఎవరి సొత్తు కాదు

మొదటిపేజీ తరువాయి..

లేఖ విడుదల చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా రాజ్యాంగ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరిచే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రాజకీయ వేదికలపై ఎన్నికల సంఘం అధికారులు, న్యాయస్థానాలపై అవమానకరమైన భాషను ఉపయోగించడం ఆందోళనకరమని లేఖలో పేర్కొన్నారు. కొందరు రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో ఓట్ల దొంగతనం జరిగిందంటూ ఆరోపణలు చేస్తున్నప్పటికీ, అదే ఆరోపణలకు సంబంధించి కోర్టుల్లో అఫిడవిట్లు, ఆధారాలు సమర్పించే విషయంలో వెనక్కి తగ్గుతున్నాయని వారు విమర్శించారు. ఎన్నికల్లో గెలిచినప్పుడు అదే ఈవీఎంలపై ఆధారపడే పార్టీలు ఓటమి ఎదురైనప్పుడు మాత్రం వాటి విశ్వసనీయతను ప్రశ్నించడం సరికాదని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సవరణపై జరుగుతున్న వివాదాన్ని కూడా మాజీ న్యాయమూర్తులు, అధికారులు ప్రస్తావించారు. 1950 చట్టం ప్రకారం ఓటర్ల జాబితాల సవరణకు చట్టపరమైన ఆధారం ఉందని తెలిపారు. మరణించిన వారు, ఒక ప్రాంతం నుంచి శాశ్వతంగా వెళ్లిపోయిన వారు లేదా అర్హత లేని పేర్లను తొలగించడం, కొత్తగా అర్హత పొందిన పౌరుల పేర్లను చేర్చడం వంటి చర్యలు ఎన్నికల జాబితాలను మరింత ఖచ్చితంగా ఉంచేందుకు ఉద్దేశించినవేనని వివరించారు. నిష్పక్షపాత, విశ్వసనీయ ఎన్నికల కోసం ఓటర్ల జాబితాలను నిరంతరం సరిచేయడం అవసరమని వారు పేర్కొన్నారు. అయితే ఈ పరిపాలనా ప్రక్రియను కుట్రగా చిత్రీకరించడం ద్వారా ప్రజల్లో అనవసరమైన అనుమానాలు, గందరగోళం సృష్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజలు విశ్వాసం కోల్పోతే దాని ప్రభావం ప్రజాస్వామ్యంపై తీవ్రంగా ఉంటుందని లేఖలో హెచ్చరించారు. ప్రజల్లో పెరిగే అవిశ్వాసం సామాజిక ఉద్రిక్తతలకు దారితీయవచ్చని, దానిని దేశ వ్యతిరేక శక్తులు తమ ప్రయోజనాలకు ఉపయోగించుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాజ్యాంగ సంస్థలు ఏ ఒక్క ప్రభుత్వం, రాజకీయ పార్టీకి చెందినవి కావని..



అవి దేశ ప్రజలందరికీ చెందినవని గుర్తుచేశారు. వాటి విశ్వసనీయతను దెబ్బతీయడం అంటే పౌరుల ప్రజాస్వామ్య హక్కులపై ప్రభావం చూపడమేనని తెలిపారు. రాజకీయ పార్టీలు ఎన్నికల్లో తీవ్రంగా పోటీ చేయవచ్చని, అయితే రాజ్యాంగ సంస్థల ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా వ్యవహరించకూడదని సూచించారు. ఏదైనా ఫిర్యాదు ఉంటే ఆధారాలతో ఎన్నికల సంఘం లేదా న్యాయస్థానాలను ఆశ్రయించాలని కోరారు. మీడియా సంస్థలు కూడా దర్యాప్తు, ఆధారాలు లేకుండా వచ్చే ఆరోపణలు, పుకార్లను వార్తలుగా ప్రచారం చేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగ సంస్థలు పూర్తి పారదర్శకతతో, రాజకీయ ఒత్తిళ్లకు అతీతంగా పనిచేయాలని సూచించారు. అదే సమయంలో పౌరులు కూడా రాజకీయ వాదనలను గుడ్డిగా నమ్మకుండా వాస్తవాలను పరిశీలించాలని, విశ్వసనీయ ఆధారాల ఆధారంగానే నిర్ణయాలకు రావాలని పిలుపునిచ్చారు. ప్రజల ఓటు శక్తిపై, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని 42 మంది మాజీ న్యాయమూర్తులు, అధికారులు తమ బహిరంగ లేఖలో పేర్కొన్నారు.

## బ్లాక్ డే ఫర్ ఇండియన్ డెమోక్రసీ" నిరసన కార్యక్రమాన్ని చేపట్టిన కాంగ్రెస్ శ్రేణులు



**సోనాల, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి) :** బిజెపి ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కడం, కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నాయకులపై లాఠీ చార్జి చేయడం లాంటి ధమనకాండ కు పూనుకోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని, రాజ్యాంగానికి వ్యతిరేక విధానాలను అమలుపరచడం లాంటి పనికిమాలిన చర్యలకు గాను, బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నేడు ఎసిసి, టిపిసిసి మరియు జిల్లా శాఖ పిలుపు మేరకు నిరసన కార్యక్రమం చేపట్టి, ఎన్నికల అధికారి అయిన జ్ఞానేష్ కుమార్ ని వెంటనే తొలగించాలని, ఈ దేశంలో తొలగించబడ్డ 13 కోట్ల ఓటర్లను నమోదు చేయాలని, వారికి ఓటు హక్కు కల్పించాలని ప్రధాన డిమాండ్తో నల్ల బ్యాడ్జీలు ధరించి స్థానిక తహసీల్దార్ కు వినతి పత్రం రూపంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గాజుల పోతన్న, ఉపాధ్యక్షులు ఎస్కే మహమ్మద్, ప్రధాన కార్యదర్శి బాసెట్టి సుదర్శన్, మహదు గూడా సర్పంచ్ లక్ష్మణ్, మండల స్పోక్స్ పర్సన్ జాదవ్ రామచందర్,

సాగర గ్రామ కమిటీ అధ్యక్షులు సంతోష్, మాధవరావు పాటిల్. బీసీ సెల్ అధ్యక్షుడు కార్డర్ల శ్రీనివాస్, ఆశా రావు, రాజారాం, మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఏసీబీ వలలోచిక్కిన ఖానాపూర్

### ఎఫ్ ఎస్ ఓ అయిండ్ల రవీందర్ ఏసీబీ దాడులతో కలకలం






**ఖానాపూర్ అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి) :** ఓ కలప డిపోకు చెందిన రెన్యువల్ కేసులో 12 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయంలో సెక్షన్ ఆఫీసర్గా పని చేస్తున్న ఆయిండ్ల రవీందర్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు గత కొంతకాలంగా తమ కలప డిపో రెన్యూవల్ కోసం ముప్పు తిప్పలు పెడుతూ చివరకు 20వేల లంచం అడిగినట్లు దాన్ని బేరం ఆడి 12వేల కుదించుకుని ఏసిబిని ఆశ్రయించిన కలప డిపో యజమాని కామోజీ రవితేజ ఈ మేరకు గురువారం ఏసీబి అధికారులు దాడి చేసి పట్టుకొని కేసు రిజిస్టర్ చేసి రిమాండ్కు పంపినట్లు అధికారులు తెలిపారు. ఎసిబి దాడుల వల్ల ఖానాపూర్ లో కలకలం రేగింది గతంలో ఖానాపూర్ మండల కేంద్రంలోని ఎమ్మార్వో నరేందర్ ఏసీబీకి చిక్కిన తర్వాత మళ్ళీ ఇలా జరగడం తో అధికారుల గుండెల్లో గుబులు రేగింది ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ జీతాలు తీసుకొని అదనంగా అక్రమ సంపాదన పేరా లంచం తీసుకున్నట్లయితే శిక్ష తప్పదని ఇలాంటి అవినీతి అధికారులు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటామని అదిలాబాద్ ఏసీబీడిఎస్పి మధు తెలిపారు.

## ప్రధాన ఎన్నికల కమిషనర్ వెంటనే రాజీనామా చేయాలి



**జన్నారం, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి) :** సర్ పేరుతో అక్రమాలకు పాల్పడిన కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు గురువారం రోజున ప్రధాన రహదారిపై "బ్లాక్ డే" నిరసన కార్యక్రమము మరియు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నందు నాయక్ మాట్లాడుతూ ఓట్ల తొలగింపు ప్రక్రియలో జరిగిన అవక తవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఎంపీలను దౌర్జన్యంగా అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మంద రాజేష్,ఏఎంసీ చైర్మన్ లక్ష్మినారాయణ, వైస్ చైర్మన్ ఫసిఉల్లా,డీసీసీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇసాక్, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హేమంత్ చారి, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు సోహెల్ షా, ఎంపీటీసీ ఫోరమ్ అధ్యక్షులు ఎండి. రియజోద్దీన్,నాజ సెల్ అధ్యక్షులు మామిడి పెల్లి ఇందయ్య,సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు కుదిరే వెంకన్న, మాజీ ఎంపీటీసీ,దాముక కరుణాకర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముత్యం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10 వేల వేతనం చెల్లించాలి

– పెండింగ్ జీతాలు, బిల్లులు వెంటనే విడుదల చేయాలి
– అక్టోబర్ 12న కలెక్టరేట్ ఎదుట ధర్నాను జయప్రదం చేయాలి: సీఐటీయూ




**మంచిర్యాల, 8,అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** మధ్యాహ్న భోజన కార్మికులకు ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నెలకు రూ.10 వేల వేతనం చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్కుమార్ డిమాండ్ చేశారు. ప్రతి నెల రావాల్సిన జీతాలు, బిల్లులు సకాలంలో విడుదల కాకపోవడంతో మధ్యాహ్న భోజన కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షురాలు కామ్రేడ్ మధునమ్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంజిత్కుమార్ మాట్లాడుతూ, మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ బాధ్యతలను స్వచ్ఛంద సంస్థలకు అప్పగించడాన్ని తీవ్రంగా ఖండించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా పథకం నిర్వహణను ఇతర సంస్థలకు అప్పగించడం వల్ల కార్మికులకు మరిన్ని ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు. మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.డి. రఫీయా మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ తమ బతుకుల్లో మాత్రం మార్పు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు రూ.10 వేల వేతనం చెల్లించడంతో పాటు పెండింగ్లో ఉన్న జీతాలు, బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం అక్టోబర్ 12న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాలో జిల్లాలోని మధ్యాహ్న భోజన కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి సవిత, నాయకులు వెంకటలక్ష్మి, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల సమస్యల పరిష్కారానికి

# వాట్సాప్ గ్రీవెన్స్ సెల్ ప్రారంభం

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 8, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ప్రజల సమస్యలను సులభంగా, వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక వాట్సాప్ గ్రీవెన్స్ సెల్ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రజలు తమ ఫిర్యాదులు, వినతుల కోసం ప్రతిసారీ కలెక్టరేట్కు రావాల్సిన అవసరం లేకుండా, ఇంటి వద్ద నుంచే తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేలా ఈ డిజిటల్ వేదికను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ప్రజలు తమ ఫిర్యాదులను వాట్సాప్ నంబర్ 8317557897కు మెసేజ్ రూపంలో పంపవచ్చని తెలిపారు. ఫిర్యాదుతో పాటు సమస్యకు సంబంధించిన పూర్తి వివరాలు, సమస్య ఉన్న ప్రదేశం, చిరునామా, అవసరమైన ఆధారాలు, ఫొటోలు పంపించాలని సూచించారు.

ప్రజల నుంచి అందే ప్రతి ఫిర్యాదును ప్రత్యేక బృందం నమోదు చేసి, వెంటనే సంబంధిత శాఖాధికారులకు పంపిస్తుందని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, నిర్ణీత కాలపరిమితిలో సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.

జిల్లా ప్రజలు ఈ వాట్సాప్ గ్రీవెన్స్ సెల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ సేవలకు సంబంధించిన ఫిర్యాదులను మాత్రమే ఈ నంబర్కు పంపించాలని, అనవసరమైన లేదా తప్పుడు సందేశాలను పంపవద్దని సూచించారు.

8317557897 నంబర్ను కేవలం వాట్సాప్ సేవల కోసం మాత్రమే వినియోగించాలని, ఈ నంబర్కు ఫోన్ కాల్స్ చేయరాదని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

### ఆయా శాఖల ఆధ్వర్యంలో పుష్కరాల పనులన్నీ

# పకడ్బందీగా పూర్తి చేయాలి









జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 8, (ప్రజాజ్యోతి) :** గోదావరి పుష్కరాల సందర్భంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన పనులన్నింటినీ పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దేవస్థానం ఈవో కార్యాలయంలో పుష్కరాల పనుల నిర్వహణపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. బాసరలో జరుగుతున్న పనుల వివరాలను శాఖల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి అధికారి తమ పరిధిలోని పనులను నిరంతరం పర్యవేక్షించాలని, గడువులోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు, దుస్తులు మార్చు కునే గదులు, పార్కింగ్ వంటి సౌకర్యాలన్నీ కల్పించాలని ఆదేశించారు. పుష్కరాల నిర్మాణ పనులకు సంబంధించి అటవీ శాఖ అనుమతులు ఏవైనా ఉంటే, వెంటనే ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించాలని తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కోసం విశాలమైన పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని, అలాగే భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ సందీప్, హార్టికల్చర్ అధికారి రమణ, ఆలయ ఈవో అంజనా దేవి, తహసిల్దార్ పవన్ చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కౌన్సిల్‌లో కార్పొరేటర్ల ఫైర్!





**మంచిర్యాలరూరల్, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం సమస్యల పై చర్చ వాడీవేడిగా సాగింది. డివిజన్లలో పారిశుద్ధ్య సమస్యలు, ప్రభుత్వ భూముల పరిరక్షణ, బయోమెడికల్ వ్యర్థాల అక్రమ డంపింగ్, పారిశుద్ధ్య కార్మికులజీతాలు, పీఎఫ్, ఈఎస్ఐ బకాయిలు, అభివృద్ధి నిధుల కొరత వంటి అంశాలపై పలువురు కార్పొరేటర్లు పాలకవర్గంతో పాటుగా అధికారులను నిలదీశారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో అధికారులు మరింత వేగంగా స్పందించాలని డిమాండ్ చేశారు.

**ప్రభుత్వభూమి కబ్జా.. :** 50వ డివిజన్ కార్పొరేటర్ బోట్ల అనిత తన డివిజన్లో పది రోజులుగా వ్యర్థాల సేకరణ సక్రమంగా జరగడం లేదని సభలో ప్రస్తావించారు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదే సమయంలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ భూములను గుర్తించి పరిరక్షించడంతో పాటు కబ్జాలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్ మేయర్, కమిషనర్ను కోరారు. కమిషనర్ స్పందిస్తూ వ్యర్థాల సేకరణను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ భూముల కబ్జా అంశాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**గోదావరిలో బయోవేస్ట్.. ఎవరి నిర్లక్ష్యం? :** గుడిపేట డివిజన్ కార్పొరేటర్ మెడికల్ కాలేజీ నుంచి వెలువడే బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా బయోవేస్ట్ గోదావరిలో కలుస్తుండటంతో ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడే అవకాశం ఉందని సభ దృష్టికితీసుకువచ్చారు. బాధ్యతలు అప్పగించిన ఏజెన్సీపై కఠిన చర్యలు తీసుకోవాలని టెండర్ రద్దు చేయాలని కోరారు. కమిషనర్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా బయోవేస్ట్‌ను గోదావరిలో కలిపిన ఘటన తమ దృష్టికి వచ్చిందన్నారు.

సంబంధిత వాహనాన్ని గతంలో సీజ్ చేసినట్లు తెలిపారు. అనంతరం మరోసారి నిబంధనలు ఉల్లంఘిం చడంతో రూ.5 వేల జరిమానా విధించినట్లు వెల్లడించారు. అయినప్పటికీ బహిరంగ ప్రదేశాల్లో బయోవేస్ట్‌ను పడేస్తున్నట్లు సమాచారం రావడంతో వాహనాన్ని మరోసారి స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు చెప్పారు. కౌన్సిల్ ఆమోదంతో సంబంధిత ఏజెన్సీ టెండర్ రద్దు చేసి చర్యలు చేపడతామని మేయర్ వెల్లడించారు.

**కార్మికుల జీతాలు ఎక్కడ? పీఎఫ్ బకాయిలెందుకు? :** 11 వ డివిజన్ కార్పొరేటర్ హరికృష్ణ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను సభలో ప్రస్తావించారు. సుమారు 120 మంది కార్మికులకు మూడు నెలలుగా జీతాలు అందలేదని తెలిపారు. పీఎఫ్,ఈఎస్ఐ చెల్లింపుల్లోనూ బకాయిలు ఉన్నాయని పేర్కొన్నారు. పీఎఫ్‌కు సంబంధించిన సుమారు రూ.2 కోట్ల బకాయిల అంశాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. పీఎఫ్, ఈఎస్ఐ బకాయిల్లో సుమారు రూ.1కోటి 30 లక్షలు చెల్లింపులకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ చెప్పడం హర్షణీయమన్నారు. పదవీ విరమణ చేసిన కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు.

**రూ.3 లక్షలకే డివిజన్ అభివృద్ధా? :** 50వ డివిజన్ కార్పొరేటర్ ముకేశ్ గౌడ్ తన డివిజన్లో పారిశుద్ధ్యం,కుక్కలు, కోతుల బెడద వంటి సమస్యలు ఉన్నప్పటికీ తగిన నిధులు కేటాయించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. పాలకవర్గం ఏర్పడి 8 నెలలు గడుస్తున్నా రూ.3 లక్షల నిధులు మంజూరు చేయడం తప్ప పెద్దగా అభివృద్ధి పనులు జరగలేదని పేర్కొన్నారు. డివిజన్లలో మౌలిక సమస్యలు పేరుకుపోతున్న సమయంలో పాలకవర్గం మరింత చురుగ్గా వ్యవహరించాలని కోరారు. దీనిపై మేయర్ స్పందిస్తూ ప్రతి డివిజన్‌కు రూ.3 లక్షల మేర నిధులు మంజూరయ్యాయని,అవసరాన్ని బట్టి మిగిలిన నిధులను అభివృద్ధి పనులకు వినియోగిస్తామని తెలిపారు.

# ప్రభుత్వ సేవలు మరింత సులభతరం

– వాట్సాప్ ద్వారా నేరుగా ఫిర్యాదులు.. సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్ సెల్
– జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, 8, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు, ప్రజా సమస్య లను సత్వరమే పరిష్కరించే లక్ష్యంతో జిల్లా సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో ప్రత్యేక వాట్సాప్ నంబర్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. రాష్ట్ర ఆబ్కారీ, మద్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రజలు ఇకపై ప్రభుత్వ సేవలకు సంబం ధించిన ఫిర్యాదులు, వినతుల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఇంటి నుంచే వాట్సాప్ ద్వారా తమ సమస్యలను సంబంధిత అధికా రుల దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. హైదరాబాద్‌లోని జిల్లా ఇన్‌చార్జి మంత్రి పేషీలోనూ ప్రత్యేక వాట్సాప్ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వివరించారు. ప్రజల నుంచి అందే ప్రతి ఫిర్యాదును సం బంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఫిర్యాదులను సంబంధిత శాఖలకు పంపించడంతో పాటు, వాటి పరిష్కారంలో జాప్యం జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పేషీ వాట్సాప్ నంబర్ 8500689596, మంచిర్యాల కలెక్టరేట్ వాట్సాప్ నంబర్ 9492123642గా తెలిపారు. ప్రజలు ఈ నంబర్లకు కాల్ చేయకుండా కేవలం వాట్సాప్ ద్వారా మెసేజ్ రూపంలోనే తమ ఫిర్యా దులను పంపించాలని సూచించారు. ఫిర్యాదులో సమస్యకు సంబంధించిన పూర్తి వివరాలతో పాటు సమస్య ఉన్న ప్రదేశం, చిరునామా, అవసరమైన ఆధారాలు, సంబంధిత ఫొటోలను జత చేయాలని తెలిపారు. తద్వారా సమస్యను స్పష్టంగా గుర్తించి, సంబంధిత శాఖకు ఫిర్యాదును పంపించి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుందని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత పారదర్శకంగా, సులభంగా అందించడంతో పాటు, వారి సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపడమే ప్రత్యేక గ్రీవెన్స్ సెల్‌ల ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## యాపల్‌గూడలో ఉచిత వైద్య శిబిరం

– సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి
– హెల్త్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి



**నేరడిగొండ, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని యాపల్‌గూడ సబ్‌సెంటర్‌లో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెల్త్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ ఎ.సంతోష్ ముఖ్య అతిథులుగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. హెల్త్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత వాతావ రణ పరిస్థితుల నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే సమీపం లోని ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు. శిబిరంలో పలువురు గ్రామస్థులకు ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించి, వైద్యుల సూచనల మేరకు అవసరమైన మందులను పంపిణీ చేశారు. అలాగే సీజనల్ వ్యాధుల నివారణ, ఆరోగ్య పరిరక్షణ, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల్లో వైద్య సేవలు

పరిశుభ్రత, పోషకాహారంపై అవగాహన



**జన్నారం, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని రాయికుంట, కొత్తపేట గిరిజన గ్రామాలలో గురువారం పీఎం జన్ మన్ సంచార వైద్య బృందం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు.

వైద్యులు డాక్టర్ ఆదిత్య బాబు ఆధ్వర్యంలో గిరిజనులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, వర్షాకాలంలో వచ్చే వ్యాధులు, పోషకాహార లోపం వల్ల వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. అనంతరం గిరిజనులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంచార వైద్య బృందం, ల్యాబ్ టెక్నీషియన్ మరియు ఏఎన్ఎంలు ప్రియాంక, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐఎంఏ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ నలువల శ్రీనివాస్

మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకుల ఘన సన్మానం



**మంచిర్యాల, 8, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) మంచిర్యాల జిల్లా శాఖ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన డాక్టర్ నలువల శ్రీనివాస్‌ను మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన వైద్య దంపతులు డాక్టర్ రోజా రాణి, డాక్టర్ నలువల శ్రీనివాస్ వైద్య వృత్తిలో విశేష సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ నలువల శ్రీనివాస్ వైద్య రంగానికి అందిస్తున్న సేవలను గుర్తించి ఐఎంఏ మంచిర్యాల జిల్లా శాఖ అధ్యక్షుడిగా ఎన్నుకోవడం అభినందనీయమని అన్నారు.

డాక్టర్ నలువల శ్రీనివాస్ ఐఎంఏ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదె సత్యం పటేల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబిలపు శ్రీనివాస్ పటేల్ ఆధ్వర్యంలో డాక్టర్ రోజా రాణి, డాక్టర్ శ్రీనివాస్ పటేల్ దంపతులకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ నలువల శ్రీనివాస్ మరింత బాధ్యతాయుతంగా సేవలు అందిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. వైద్య రంగంలో ఆయన చేస్తున్న సేవలు మరింత విస్తరించాలని అభినందనలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు తోట తిరుపతి పటేల్, లక్కాకుల శ్రీనివాస్ పటేల్, అమెరిశెట్టి రాజు పటేల్, మొగిలి శ్రీనివాస్ పటేల్, బోయిని హరికృష్ణ పటేల్, జిల్లా నాయకులు పడాల శ్రీనివాస్ పటేల్, ఓడ్నాల రవీందర్ పటేల్, పడాల రవీందర్ పటేల్, పుప్పాల స్వర్ణాకర్ పటేల్, శంకర్ పటేల్, మొగిలి తిరుపతి పటేల్, ఎడ్ల కిషన్ పటేల్, ముదాం చందు పటేల్, కొంతం రవీందర్ పటేల్, మల్క ప్రతాప్ పటేల్, ఊరుగొండ సత్యనారాయణ పటేల్, కొత్త సాయి కృష్ణ పటేల్, బూస తిరుపతి పటేల్, ఎం. శ్రీకాంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో 'నాణ్యత'కు పెద్దపీట

– విద్య, భోజనం విషయంలో రాజీపడొద్దని కలెక్టర్ ఆదేశం

– విద్యార్థుల భవిష్యత్తుకు పక్కా ప్రణాళిక ఉండాలి: కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, అక్టోబరు 8 (ప్రజాజ్యోతి): విద్యార్థులకు గుణాత్మక విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. గురువారం వనపర్తి పట్టణంలోని షెడ్యూల్డ్ తెగల గురుకుల ఆశ్రమ పాఠశాల, కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల నమోదు, హాజరు శాతం, గతేడాది ఉత్తీర్ణత వివరాలను ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకు





న్నారు. గతేడాది ఇంటర్‌లో ఉత్తీర్ణులైన వారిలో ఐఐటీ, ఎన్ఐటీలకు అర్హత సాధించిన విద్యార్థుల వివరాలను తెలుసుకున్నారు. ఆయా సంస్థల్లో సీట్లు సాధించిన పూర్వ విద్యార్థులతో ప్రస్తుత విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించాలని సూచించారు. వచ్చే ఏడాది ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిపుల్ఐటీల్లో ఎక్కువ మంది విద్యార్థులు సీట్లు సాధించేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. ఇంటర్ విద్యార్థుల విద్యా సామర్థ్యాన్ని తెలుసుకునేందుకు బోర్డుపై గణిత సమస్యలను పరిష్కరించాల్సిందిగా కలెక్టర్ సూచించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి భోజనం, ఇతర వసతులపై వివరాలు తెలుసుకున్నారు. వంట సామగ్రి నిల్వ గదిని పరిశీలించి ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రతను తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, ఆహార నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడవద్దని అధికారులను ఆదేశించారు. కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకే పెన్షన్.. పారదర్శకంగా వెరిఫికేషన్

- నిబంధనల మేరకు అర్హత పరిశీలించాలి: అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

వనపర్తి ప్రతినిధి, అక్టోబరు 8 (ప్రజాజ్యోతి):
అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ నిబంధనల మేరకు పెన్షన్ అందేలా వెరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం గోపాల్‌పేట





మండలం చాకల్‌పల్లి గ్రామంలో నిర్వహిస్తున్న పెన్షన్ వెరిఫికేషన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. లబ్ధిదారుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం చాకల్‌పల్లి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. పంచాయతీ రికార్డులను నిబంధనల ప్రకారం క్రమబద్ధంగా నిర్వహించాలని, పరిపాలనా వ్యవహారాలను సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. మల్టీపర్పస్ వర్కర్ల హాజరు, విధుల నిర్వహణను పరిశీలించి, వారికి కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించేలా చూడాలని ఆదేశించారు.

### గురుకులంలో తనిఖీ

పెద్దమందడి మండలం పాపిగాని తండా సమీపంలోని బాలుర గిరిజన గురుకుల పాఠశాలను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. సిబ్బంది, విద్యార్థుల హాజరుతో పాటు విద్యా, పరిపాలనా వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారి విద్యా ప్రగతిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులతో మాట్లాడి చదువు, విద్యా ప్రగతిని తెలుసుకున్నారు. గురుకులంలో విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించిన ఆయన.. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. తరగతి గదులు, వసతి గృహాలు, వంటగదిని పరిశీలించి పరిశుభ్రత, మౌలిక వసతులపై తగిన సూచనలు చేశారు. ఈ పర్యటనలో జిల్లా పరిషత్ సీఈఓ యాదయ్య, ఎంపీడీఓ, ఎంపీవో, పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కులాంతర వివాహ దంపతులకు రూ.30 లక్షల చెక్కుల పంపిణీ

అలంపూర్ అక్టోబర్ 8(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)
జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో కులాంతర వివాహాలు చేసుకున్న 12 మంది లబ్ధిదారులకు రూ.30 లక్షల విలువైన చెక్కులను అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు విజయుడు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ.. కులాంతర వివాహాలు సమాజంలో కుల వివక్షను తగ్గించి, సమానత్వం మరియు సామాజిక ఐక్యతను పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు. కులాంతర వివాహం చేసుకున్న దంపతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కులాలు, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవంతో, ఐకమత్యంతో జీవించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు,బాధితులకు సత్వర న్యాయం:ఎస్పీ టి.శ్రీనివాసరావు

★ నేరాల నియంత్రణకు పటిష్ట పోలీసింగ్

గద్వాల అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి ప్రతినిధి): నేరాల నియంత్రణతో పాటు ప్రజల భద్రతకు పటిష్టమైన పోలీసింగ్ చేపట్టాలని జోగుళాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మంత్లీ క్రైమ్ రివ్యూ సమావేశంలో నేరాల నియంత్రణ,కేసుల దర్యాప్తు, పెండింగ్ కేసులు,బీట్ సిస్టమ్,పెట్రోలింగ్,సీసీటీఎన్ఎస్,ట్రాఫిక్ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి నేరస్తులకు శిక్ష పడేలా,బాధితులకు సత్వర న్యాయం అందేలా పనిచేయాలని ఎస్పీ సూచించారు. దర్యాప్తులో జాప్యం,విధుల్లో నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు.నేరం జరిగిన తర్వాత స్పందించడంతో పాటు,నేరాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టడమే లక్ష్యంగా పోలీసింగ్ ఉండాలని అన్నారు.ప్రతి గ్రామం,కాలనీలో బీట్ వ్యవస్థను మరింత పటిష్టం చేసి స్థానిక సమస్యలు,అనుమానాస్పద వ్యక్తుల కదలికలు,అసాంఘిక కార్యకలాపాలపై ముందస్తు సమాచారాన్ని సేకరించాలని ఆదేశించారు.బీట్ సిబ్బంది ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకోవాలని,బ్లూకోల్ట్స్,పెట్రోలింగ్ వాహనాలతో నిరంతరం గస్తీ నిర్వహిస్తూ ప్రజలకు పోలీసుల ఉనికి స్పష్టంగా కనిపించేలా విజిబుల్ పోలీసింగ్‌ను పెంచాలని సూచించారు.సీసీటీఎన్ఎస్ పనితీరును సమీక్షిస్తూ పోలీస్ స్టేషన్లలో ఎలాంటి పనులు పెండింగ్‌లో ఉండకూడదని,కేసుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని తెలిపారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకుని దర్యాప్తును వేగవంతం చేయాలని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రత్యేక దృష్టితో పరిష్కరించాలని ఆదేశించారు. దొంగిలించబడిన సొత్తును రికవరీ చేసి బాధితులకు అందించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్లను గుర్తించి సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని,డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ ఆదేశించారు.సైబర్ నేరాలు,ఆన్‌లైన్ మోసాలపై గ్రామస్థాయి వరకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.గంజాయి,మట్కా, జూదం,ఇసుక అక్రమ రవాణా,పీడీఎస్ బియ్యం అక్రమ తరలింపు వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రానున్న దేవి నవరాత్రుల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించారు.ప్రతి మండపం వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు మండపాలు,నిమజ్జన కార్యక్రమాలు,ట్రాఫిక్,ప్రజల రాకపోకలపై ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు.సంబంధిత శాఖలు,మండపాల నిర్వాహకులతో సమన్వయం చేసుకుని ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరిగేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.మహిళలు,చిన్నారుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ చైల్డ్ అండ్ ఉమెన్ సేఫ్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని, యువతను మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచేందుకు డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని సూచించారు.ప్రజల భద్రత,శాంతిభద్రతల పరిరక్షణే పోలీసుల ప్రథమ కర్తవ్యమని ఎస్పీ తెలిపారు.అధికారులు,సిబ్బంది సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేస్తూ ప్రజలకు మెరుగైన,నాణ్యమైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు.సమావేశంలో అదనపు ఎస్పీ కె.శంకర్,డీఎస్పీ గద్వాల్‌వై. మొగిలయ్య,సీఐలు,ఎస్సైలు,జిల్లా పోలీస్ అధికారులు పాల్గొన్నారు.






# టీబీ రహిత జిల్లాగా వనపర్తిని తీర్చిదిద్దాలి

– ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, అక్టోబరు 8 (ప్రజాజ్యోతి): జిల్లాను టీబీ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు. టీబీని ప్రారంభ దశలోనే గుర్తించి సకాలంలో చికిత్స అందిస్తే పూర్తిగా నయం చేయవచ్చన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా టీబీ రహిత గ్రామపంచాయతీలుగా ఎంపికైన 57 టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా జిల్లాలో 57 గ్రామపంచాయతీలు టీబీ ముక్త్ గ్రామపంచాయతీలుగా ఎంపిక కావడం అభినందనీయమన్నారు. గ్రామాలను టీబీ రహితంగా తీర్చిదిద్దేందుకు కృషి చేసిన ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, సర్పంచులను కలెక్టర్ అభినందించారు. అనంతరం 57 గ్రామపంచాయతీల ప్రతినిధులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. దావాజిపల్లి గ్రామపంచాయతీ వరుసగా




గ్రామాలకు ప్రశంసా పత్రాల అందజేత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో గత రెండేళ్లుగా మొబైల్ ఎక్స్‌రే వాహనాల ద్వారా గ్రామాల్లో టీబీ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనుమానితులను గుర్తించి అవసరమైన వారికి చికిత్స అందిస్తున్నామని చెప్పారు. టీబీ నిర్ధారణ అయిన వారు వైద్యుల సూచన మేరకు మందులను క్రమం తప్పకుండా వినియోగించాలని సూచించారు. మందులను మధ్యలో నిలిపివేస్తే వ్యాధి పూర్తిగా నయం కాకపోవడంతో పాటు ఇతరులకు వ్యాపించే ప్రమాదం ఉందన్నారు. టీబీ బాధితులు మందులు సక్రమంగా వినియోగిస్తున్నారా లేదా అనే విషయాన్ని ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. టీబీ నియంత్రణ కార్యక్రమాల్లో పనిచేస్తున్న సిబ్బంది కూడా తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, అవసరమైన సందర్భాల్లో మాస్కులు ధరించాలని సూచించారు. జిల్లాలో ఇప్పటికే గుర్తించిన సుమారు 400 టీబీ కేసులకు పూర్తిస్థాయి చికిత్స అందించి బాధితులను నయం చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజల్లో టీబీపై నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు.

### 57 గ్రామాలకు ప్రశంసా పత్రాలు



మూడేళ్లుగా టీబీ రహిత గ్రామపంచాయతీగా కొనసాగుతూ గోల్డ్ సర్టిఫికెట్ సాధించడం విశేషమని అధికారులు తెలిపారు. అంతకుముందు న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి జేపీ నడ్డా చేతుల మీదుగా నిర్వహించిన 'జోష్ బృందాల ప్రారంభ' కార్యక్రమాన్ని కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది టీబీ ముక్త్ భారత్ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్, జిల్లా పరిషత్ సీఈఓ యాదయ్య, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, జీఎంసీ ప్రిన్సిపల్ మల్లికార్జున్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# టీబీపై అవగాహన కల్పించాలి:కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

★ టీబీ రహిత జిల్లాకు అందరూ కృషి చేయాలి

గద్వాల అక్టోబర్ 08(ప్రజా జ్యోతి ప్రతినిధి):
టీబీ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించి, ప్రతి ఒక్కరూ టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపుని





చ్చారు.టీబీ వ్యాధి సోకిన వ్యక్తుల కుటుంబ సభ్యులకు వ్యాధి వ్యాప్తి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.గురువారం ఢిల్లీలో కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జె.పి.నడ్డా ఇతర అతిథులతో కలిసి'ముక్త భారత్ అభియాన్'నినాదంతో జోష్ (జాయింట్ స్క్వాడ్ ఫర్ హెల్త్) కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని గద్వాలలోని ఐడీఓసీ మినీ సమావేశ మందిరంలో కలెక్టర్ జిల్లా అధికారులతో కలిసి వీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,టీబీ సోకిన వారు వైద్యుల సూచన మేరకు క్రమం తప్పకుండా మందులు వాడడంతో పాటు పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు.వారికి న్యూట్రి ఫుడ్ అందించేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు.టీబీ లక్షణాలు ఉన్న వారు సమీపంలోని ప్రభుత్వ వైద్యశాలల్లో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.టీబీ వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు జిల్లాలోని ఎన్‌సీసీ,ఎన్ఎస్ఎస్,మై భారత్ వాలంటీర్లు,స్నేహ గ్రూపుల సభ్యులు ప్రజల్లో అవగాహన కల్పించడంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ కోరారు.జిల్లాలోని ఖమ్మంపాడు,కోదండపురం,బస్వాపురం,ఇటిక్యాలపాడు,గుర్రంగడ్డ గ్రామ పంచాయతీలు టీబీ ముక్త గ్రామ పంచాయతీలుగా ఎంపికైన సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులకు కలెక్టర్ జ్ఞాపికలను అందజేశారు.కార్యక్రమంలో డీఎంహెచ్‌వో సంధ్య కిరణ్మయి,డిప్యూటీ డీఎంహెచ్‌వో అస్గర్ అలీ,ఇన్‌చార్జి డీవైఎస్ఓ రామలింగేశ్వర గౌడ్,రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ అయ్యపు రెడ్డి,టీబీ ప్రోగ్రాం అధికారి రాజు,వివిధ మండలాల ఎంపీడీవోలు,పలువురు సర్పంచులు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎస్ఎల్‌బీసీ అవుట్‌లెట్ టన్నెల్ పరిశీలన

**ముంపు బాధితుల సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించాలి**

**నిర్వాసితులకు మెరుగైన పునరావాస సౌకర్యాలు కల్పించే లక్ష్యంతోనే ప్రభుత్వం ఉంది**

**ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్**

నాగర్ కర్నూల్ అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి బ్యూరో)
నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న ఎస్ఎల్‌బీసీ అవుట్‌లెట్ టన్నెల్, నక్కలగండి రిజర్వాయర్ పనులను అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రాతో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.మన్నెవారిపల్లి సమీపంలోని ఎస్ఎల్‌బీసీ అవుట్‌లెట్ టన్నెల్ పనులను పరిశీలించి, పనుల పురోగతిపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.



అనంతరం నక్కలగండి రిజర్వాయర్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ప్రాజెక్టు నిర్మాణ పురోగతి, ముంపు ప్రాంతాలు, భూసేకరణ, నిర్వాసితులపునరావాసం, పరిహారం తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ప్రాజెక్టు పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.నక్కలగండి రిజర్వాయర్ ముంపు పరిధిలోని మర్లపాడు తండా, కేశతాండలోని రీ-లోకేటెడ్ ( ఆర్ అండ్ ఆర్ ) స్థలాలను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్ పరిశీలించారు. పునరావాస ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, తాగునీరు, విద్యుత్, రహదారులు తదితర సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముంపునకు గురవుతున్న మర్లపాడు తండా గ్రామస్తులతో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే నేరుగా మాట్లాడి వారి సమస్యలనుతెలుసుకున్నారు. పునరావాసం, పరిహారం, భూములు, మౌలిక వసతులు తదితర అంశాలపై గ్రామస్తులు తమ సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ....., నక్కలగండి రిజర్వాయర్ ముంపు ప్రభావిత కుటుంబాలకు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం పునరావాసం, పరిహారం, అవసరమైన మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ముంపు బాధితుల సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. పునరావాస ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాష్ట్ర ప్రభుత్వ నిబంధన ప్రకారం అవసరమైన సౌకర్యాలను కల్పించాలని సూచించారు. ప్రాజెక్టు పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ... నక్కలగండి రిజర్వాయర్ నిర్మాణంలో భాగంగా ముంపునకు గురవుతున్న కుటుంబాల ప్రయోజనాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. నిర్వాసితులకు న్యాయబద్ధమైన పరిహారంతో పాటు, వారి భవిష్యత్ జీవనానికి ఉపయోగపడే విధంగా మెరుగైన పునరావాస సౌకర్యాలు కల్పించేలా చర్యలు ప్రభుత్వం జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా కలెక్టర్ రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.

అదేవిధంగా ఎస్ఎల్‌బీసీ అవుట్‌లెట్ టన్నెల్, నక్కలగండి రిజర్వాయర్ పనులను వేగవంతం చేసి, నిర్దేశిత లక్ష్యాల మేరకు పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో పనులు ముందుకుసాగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ప్రాజెక్టుల నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత రైతాంగానికి, ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, ఇంజినీరింగ్ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు, ప్రజల సమస్యలపై అలంపూర్ నియోజక వర్గ శాసనసభ్యుడు విజయుడు ప్రత్యేక చర్చ

ఆలంపూర్ అక్టోబర్ 8(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి):
జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని పల్లెపాడు, ఆర్.గార్లపాడు, ధర్మవరం, చండూరు గ్రామాల ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు విజయుడు



అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.గురువారం గద్వాల్ జిల్లా కేంద్రంలో పీజేపీ.ఎస్ఈతో అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు విజయుడు ప్రత్యేకంగా భేటీ అయిఆయా గ్రామాలకు సకాలంలో సాగునీరు విడుదల చేయడం, కాలువల మరమ్మతులు చేపట్టడం వంటి అంశాలపై చర్చించారు.అలాగే గ్రామాల్లో తాగునీటి సరఫరా సక్రమంగా లేకపోవడం, పనిచేయని బోర్లు, మోటార్లను వెంటనే మరమ్మతు చేసి ప్రజలకు తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా రైతులకు సాగునీటి విషయంలో ఇబ్బందులు లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను సకాలంలో అందించడం, విద్యుత్ సరఫరాలో అంతరాయాలను నివారించడం, రైతులకు సంబంధించిన విద్యుత్ సబ్సిడీ సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అలాగే రైతులు, ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు విజయుడు విజ్ఞప్తి చేయగా, పీజేపీ. ఎస్ఈ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పల్లెపాడు శంకర్ రెడ్డి, సత్యా రెడ్డి, సర్పంచ్ రమేష్ మౌర్య, గోపాల్ రెడ్డి, విష్ణువర్ధన్ గౌడ్, జాల గురుస్వామి, టి. నాగేంద్రం, బోయ వెంకటస్వామి, కె. లక్ష్మి నారాయణ, ధర్మవరం సర్పంచ్ వెంకటేశ్వర రెడ్డి, ఆర్.గార్లపాడు సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి, ధర్మవరం రంగారెడ్డి తదితర రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు

**1, 2వ వార్డుల్లో లబ్ధిదారులకు కార్డులు పంపిణీ చేసిన కౌన్సిలర్లు**



**పరకాల, అక్టోబర్ 08, (ప్రజాజ్యోతి):** పరకాల మున్సిపాలిటీలోని 1, 2వ వార్డుల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆయా వార్డులకు చెందిన లబ్ధిదారులకు కౌన్సిలర్లు దుబాసి వెంకటస్వామి, బొచ్చు శ్యామల బాబురావు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.

ప్రభుత్వం చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీతో అర్హులైన పేద కుటుంబాలకు రేషన్ సరుకులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందనున్నాయని కౌన్సిలర్లు తెలిపారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబం ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు స్మార్ట్ రేషన్ కార్డులు అందుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రెండు వార్డులకు చెందిన రేషన్ షాప్ డీలర్ అశోక్, బీఆర్ఎస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రహదారుల పరిశుభ్రత, భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి..

**– అక్రమ ఆక్రమణలు తొలగించి ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించాలి..**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి) :** నగరంలోని రహదారుల వెంట ఉన్న అక్రమ ఆక్రమణలను తక్షణమే తొలగించి, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేకాధికారి చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్నతో కలిసి కల్లుమండువా జంక్షన్, చింతగట్టు క్యాంపు, రామారం, కాకతీయ యూనివర్సిటీ రెండో గేట్ తదితర ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటించి రహదారుల పరిస్థితి, ట్రాఫిక్, ఆక్రమణలు, పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించారు. రహదారుల వెంట ప్రజలు, వాహనదారులకు ఇబ్బందులు కలిగించే బిల్‌బోర్డులు, ఫ్లెక్సీలు, డబ్బాలు తదితర ఆక్రమణలను గుర్తించి వెంటనే తొలగించాలని టౌన్ ప్లానింగ్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆక్రమణల కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడటంతో పాటు ప్రమాదాలకు అవకాశం ఉన్నందున వేగంగా చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా రహదారులు, ప్రధాన కూడళ్లు, పరిసర ప్రాంతాల్లో నిరంతరం పారిశుద్ధ్య పనులు చేపట్టి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. డివైడర్లు, మీడియన్లకు మరమ్మతులు అవసరమైతే వెంటనే చేపట్టాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యానికి తావులేకుండా క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని స్పష్టం చేశారు. కమిషనర్ టి. వెంకన్న మాట్లాడుతూ రహదారుల వెంట ఉన్న ఆక్రమణలను గుర్తించి తొలగించడంతో పాటు ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి సంబంధిత విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్వో డాక్టర్ రాజారెడ్డి, ఎస్ఈ రాజ్‌కుమార్, సీహెచ్వో లక్ష్మారెడ్డి, సిటీ ప్లానర్ రవీందర్ రెడేకర్, డీఎఫ్ఓ శంకర్ లింగం, ఈఈ రవికుమార్‌తో పాటు ఇంజనీరింగ్, పారిశుద్ధ్య, టౌన్ ప్లానింగ్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## మిషన్ వాత్సల్య కింద 12 పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి) :** మిషన్ వాత్సల్య కింద




జనగామ జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ లో మొత్తం 12 పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేయడానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భర్తీ చేయనున్న పోస్టుల్లో డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ -- 1, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఇన్‌స్టిట్యూషనల్ కేర్ -- 1, ప్రొటెక్షన్ ఆఫీసర్ నాన్–ఇన్‌స్టిట్యూషనల్ కేర్ -- 1, లీగల్ కమ్ ప్రొబేషన్ ఆఫీసర్ -- 1, కౌన్సిలర్ -- 1, సోషల్ వర్కర్ -- 2 ఒక పురుషుడు, ఒక మహిళ, అకౌంటెంట్ -- 1, డేటా అనలిస్ట్ -- 1, అసిస్టెంట్ కమ్ డేటా ఎంట్రీ ఆపరేటర్ -- 1, ఔట్‌రీచ్ వర్కర్ -- 2 ఒక పురుషుడు, ఒక మహిళ పోస్టులు ఉన్నాయన్నారు. అభ్యర్థుల వయసు 01 అక్టోబర్ 2026 నాటికి 21 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు గరిష్ట వయోపరిమితిలో 5 సంవత్సరాల సడలింపు ఉంటుందన్నారు. అభ్యర్థుల ఎంపిక నెగెటివ్ మార్కింగ్‌తో కూడిన రాత పరీక్ష ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు. రాత పరీక్ష 16 అక్టోబర్ 2026 శుక్రవారం ఉదయం 10 గంటలకు జరుగుతుందన్నారు. అదే రోజు మౌఖిక పరీక్ష నిర్వహించి ఫలితాలను ప్రకటిస్తారన్నారు. ఎంపికైన వారికి మరుసటి రోజు నియామక ఉత్తర్వులు జారీ చేయడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యే సమయంలో తమ అసలు ధ్రువపత్రాలను వెంట తీసుకురావాలన్నారు. ఈ యూనిట్‌లో ప్రస్తుతం పనిచేస్తున్న వారు కూడా ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. నిర్దేశిత నమూనాలో పూర్తి చేసిన దరఖాస్తులను అక్టోబర్ 09నుంచి 15 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు జనగామ ఐడీఓసీలోని కలెక్టరేట్ ఇన్‌వార్డ్ సెక్షన్‌లో స్వీకరిస్తారన్నారు. హాల్ టికెట్లను కౌంటర్ వద్దనే జారీ చేస్తారన్నారు.

పోస్టులకు సంబంధించిన విద్యార్హతలు, అనుభవం, పరీక్ష సిలబస్, దరఖాస్తు నమూనా, ఇతర నిబంధనలు, షరతులు, తదితర పూర్తి వివరాలను జనగామ జిల్లా అధికారిక వెబ్‌సైట్ https://jangaon.telangana.gov.inలో, జనగామ కలెక్టరేట్ నోటీసు బోర్డులో అందుబాటులో ఉంచిన వివరణాత్మక నోటిఫికేషన్‌లో పరిశీలించవచ్చని వెల్లడించారు.

# ఆర్టీసీ కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం







**– ఐక్య కూటమి అభ్యర్థులను గెలిపించాలి**

**– ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి**

**పరకాల, అక్టోబర్ 08, (ప్రజాజ్యోతి):** టీజీఎస్‌ఆర్టీసీ కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. గురువారం పరకాల ఆర్టీసీ డిపోలో టీజీఎస్‌ఆర్టీసీ ఎన్నికల సందర్భంగా టీయూడబ్ల్యూయూ--ఎస్‌డబ్ల్యూఎఫ్--ఐఎన్‌టీయూసీ ఐక్య కూటమి అభ్యర్థుల తరఫున ఆయన ప్రచారం నిర్వహించారు. రీజియన్ క్లాస్ సీరియల్ నంబర్ 6, స్టేట్ క్లాస్ సీరియల్ నంబర్ 3 బాణం గుర్తుపై ఓటు వేసి ఐక్య కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కార్మికులను కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు ఆర్టీసీ కార్మికుల ఎన్నికలను అడ్డుకుని వారి సమస్యలను పట్టించుకోలేదని ఎమ్మెల్యే విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకు ప్రజాస్వామ్య హక్కులు కల్పిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందన్నారు. ఐక్య కూటమి అభ్యర్థులు కార్మికుల సంక్షేమం కోసం పనిచేస్తారని తెలిపారు.

**పరకాలను మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం – ఎమ్మెల్యే రేవూరి**

పరకాల పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి పట్టణంలోని వివిధ వార్డుల్లో ఆయన పర్యటించారు. ప్రత్యేక డీపీఆర్‌లతో సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు తదితర మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. పరకాలకు పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రజలు సహకరించాలని కోరారు. గత బీఆర్ఎస్ పాలకుల మోసపూరిత హామీలతో పట్టణం వెనుకబడిందని విమర్శించారు.

# మత్స్య సహకార సంఘంలో వర్గ విభేదాలు భగ్గుమంటున్నాయి!







**పర్వతగిరి, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలోని మత్స్య సహకార సంఘంలో వర్గ విభేదాలు రోజురోజుకూ ముదురుతున్నాయి. సంఘంలో తమ వర్గానిదే పైచేయి ఉండాలనే ఉద్దేశంతో కొందరు తమకు అనుకూలంగా ఉన్న వ్యక్తులను నియమించేందుకు ప్రయత్నించారనే ఆరోపణలు వినిపించగా, దీనిపై మరో వర్గం అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం.

**కల్లెడలో ఎన్నికల తర్వాత కొత్త వివాదం.. కుల బహిష్కరణ ఆరోపణలతో పోలీసులను ఆశ్రయించిన సభ్యులు**

ఈ నేపథ్యంలో ఇరువర్గాల మధ్య నెలకొన్న విభేదాలు చివరకు ఎన్నికల వరకు వెళ్లినట్లు తెలుస్తోంది. ఎన్నికల కమిషనర్ నుంచి ఉత్తర్వులు తీసుకుని నిర్వహించిన ఎన్నికల్లో ఇరువర్గాలు హోరాహోరీగా పోటీ పడగా, ఒక వర్గం విజయం సాధించి మరో వర్గం ఓటమి పాలైనట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది.

**ఎన్నికల ఫలితాల తర్వాత మరో వివాదం :** ఎన్నికల్లో ఓటమి చెందిన వర్గానికి చెందిన ముగ్గురు వ్యక్తులను గ్రామం లోని శుభకార్యాలకు హాజరు కాకుండా అడ్డుకుంటున్నారని, వారిపై 'కుల బహిష్కరణ' పేరుతో సామాజికంగా దూరం పెడుతున్నారని ఆరోపణలు తెరపైకి వచ్చాయి. తమను కులం నుంచి బహిష్కరించారంటూ బాధితులు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. కుల పెద్దమనుషులు తమపై బహిష్కరణ విధించారని, శుభకార్యాలకు రాకుండా ఆంక్షలు విధిస్తున్నారని వారు ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిసింది.

**వివాదానికి తెరపడేదెప్పుడు? :**

మత్స్య సహకార సంఘం ఎన్నికలతో మొదలైన వర్గ విభేదాలు ఇప్పుడు సామాజిక వివాదంగా మారడంతో గ్రామంలో చర్చనీయాంశంగా మారాయి. ఎన్నికల అనంతరం తలెత్తిన ఈ పరిణామాలపై అధికారులు, పోలీసులు సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో బోనగిరి దుర్గేష్, పులిగుజ్జ రాజు, పిట్టల రాజు, చిరుత ప్రసాద్, చిరుత శ్రీను, పిండి సారంగపాణి, పూస యాకయ్య (చిన్న), కాగితం రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులో.. స్మార్ట్‌గా తప్పులు!

**– రేషన్ కార్డులో గ్రామం మారిపోయింది! – అధికారుల తీరుపై లబ్ధిదారుల అసంతృప్తి..**









**పరకాల అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి) :** పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను మరింత సులభంగా అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పంపిణీ చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల్లో తప్పులు వెలుగుచూడటం చర్చనీయాంశంగా మారింది. పరకాల పట్టణంలో చేపట్టిన నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు అందిన కార్డులో గ్రామం, మండలం వివరాలు తప్పుగా ముద్రించి ఉండటంతో బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. పరకాల పట్టణానికి చెందిన మహమ్మద్ మైముదా బేగంకు అందించిన స్మార్ట్ రేషన్ కార్డులో ఆమెకు సంబంధం లేని విధంగా గట్లకనిపర్తి గ్రామం, పరకాల మండలంగా వివరాలు నమోదయ్యాయి. దీంతో అసలు వివరాలు పరిశీలించకుండా కార్డుల ముద్రణ, పంపిణీ ఎలా జరిగిందంటూ ఎండి అఫ్జల్ ప్రశ్నిస్తున్నారు.

**వివరాల పరిశీలనలో ఎందుకు నిర్లక్ష్యం :** రేషన్ కార్డుల తయారీకి ముందు లబ్ధిదారుల కుటుంబ వివరాలు, చిరునామా, గ్రామం, మండలం తదితర అంశాలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాల్సి ఉంటుంది. అయితే పట్టణం, గ్రామీణ ప్రాంతాలకు సంబంధించిన వివరాలను సరిగా పరిగణనలోకి తీసుకోకపోవడం వల్లే ఇలాంటి తప్పులు చోటుచేసుకున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డులలోనే ప్రాథమిక వివరాలు తప్పుగా నమోదవడంతో లబ్ధిదారులు అయోమయానికి గురవుతున్నారు. కార్డులోని చిరునామా వంటి వివరాలు భవిష్యత్తులో సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవల విషయంలో సమస్యలకు దారితీసే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**తప్పులు సరిచేసి కార్డులు అందించాలి :** స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ పూర్తయిన నేపథ్యంలో ఇలాంటి తప్పులు మరెంతమంది కార్డుల్లో ఉన్నాయో అధికారులు పరిశీలించాలని లబ్ధిదారులు కోరుతున్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల వారీగా వివరాలను మరోసారి పరిశీలించి, తప్పుగా నమోదైన గ్రామాలు, మండలాలు, చిరునామాలు తదితర వివరాలను సరిచేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారులు స్పందించి మహమ్మద్ పైముదా బేగం కార్డులో నమోదైన తప్పు వివరాలను సరిచేసి కొత్త కార్డును అందించడంతో పాటు, ఇతర కార్డుల్లోనూ ఇలాంటి పొరపాట్లు ఉన్నాయా అనే విషయాన్ని పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు.

# క్షయ వ్యాధి నిర్మూలనకు సమష్టిగా కృషి చేయాలి

- **టీబీ రహిత జిల్లాగా జనగామను తీర్చిదిద్దాలి**
- **జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాలి**



**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి) :** క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, వ్యాధి లక్షణాలు ఉన్న వారిని తొలి దశలోనే గుర్తించి, వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో టీబీ ముక్త్ పంచాయత్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుత క్షయ వ్యాధి ఒక తీవ్రమైన అంటువ్యాధి అని, దీనిపై ప్రజలకు సరైన అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యమన్నారు. క్షయ వ్యాధి ప్రధానంగా దగ్గు, తుమ్ముల ద్వారా వెలువడే తుంపర్ల ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాపించే అవకాశం ఉంటుందని తెలిపారు. టీబీలో సాధారణ టీబీతో పాటు మల్టీ డ్రగ్ రెసిస్టెంట్ టీబీ వంటి రకాలు ఉన్నాయని, వ్యాధి నిర్ధారణ అయిన వారికి వైద్యుల సూచనల మేరకు నిర్ణీత కాలం పాటు మందులు క్రమం తప్పకుండా వినియోగించాలని సూచించారు. డాట్స్ వంటి చికిత్సా విధానాల ద్వారా రోగులకు నిరంతర వైద్య పర్యవేక్షణ అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామస్థాయిలో టీబీతో పాటు హెచ్ఐవీ పరీక్షలను కూడా విస్తృతంగా నిర్వహించాలని, పరీక్షల విషయంలో వంద శాతం లక్ష్యాన్ని సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనుమానిత లక్షణాలు ఉన్న ప్రతి వ్యక్తిని గుర్తించి, పరీక్షలు నిర్వహించడం ద్వారా వ్యాధి వ్యాప్తిని నియంత్రించవచ్చున్నారు. టీబీ బాధితులకు మందులతో పాటు పౌష్టికాహారం కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు. రోగులకు అవసరమైన ప్రోటీన్‌తో కూడిన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చికిత్సను మధ్యలో నిలిపివేయకుండా వైద్యులు సూచించిన మేరకు పూర్తిస్థాయిలో మందులు వినియోగించేలా రోగులకు అవగాహన కల్పించాలన్నారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు కొనసాగుతున్నట్లయితే తప్పనిసరిగా సమీపంలోని ఆసుపత్రికి వెళ్లి వైద్యులను సంప్రదించి టీబీ పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు కలెక్టర్ సూచించారు. టీబీ లక్షణాలు, వ్యాధి నిర్ధారణ, చికిత్స, పోషకాహారం, వ్యాధి నివారణ, తదితర అంశాలపై గ్రామస్థాయిలో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాను టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంతకుముందు టీబీ ముక్త్ భారత్ అభియాన్ పై డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్ డాక్టర్ బ్లెస్సీ కార్యక్రమంలో పాల్గొన్న వారికి అవగాహన కల్పించారు. టీబీ వ్యాధి లక్షణాలు, వ్యాధి వ్యాప్తి, పరీక్షలు, చికిత్స, పోషకాహారం, వ్యాధి నివారణ, తదితర అంశాలను వివరించారు. జిల్లాలో టీబీ ముక్త్ పంచాయత్ కార్యక్రమంలో భాగంగా 17 గ్రామ పంచాయతీలను టీబీ ముక్త్ పంచాయతీలుగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎంపికైన పంచాయతీల సర్పంచులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలను కలెక్టర్ ప్రశంసాపత్రాలతో అభినందించి, శాలువాతో సత్కరించారు. టీబీ నిర్మూలనలో గ్రామ పంచాయతీల పాత్రను మరింత బలోపేతం చేయాలని, తమ పరిధిలో క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న వ్యక్తులను గుర్తించి, పరీక్షలు చేయించడంతో పాటు, చికిత్స పొందుతున్న రోగులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. క్షయ వ్యాధి రోగులకు కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ న్యూట్రిషన్ కిట్లను అందజేశారు. టీబీ బాధితులకు పోషకాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరచడంతో పాటు, చికిత్స సమయంలో శరీరానికి అవసరమైన పోషకాలు అందేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ వాణిశ్రీ, ప్రోగ్రామింగ్ అధికారి మల్లికార్జున రావు, జనగామ ఆర్డీఓ గోపీరాం, జెడ్పీ సీఈవో బాలరామ రావు, సీపీఓ చినకోట్యా నాయక్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి విక్రమ్, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మురళీధర్ రావు, అదనపు డీఆర్డీఏ అధికారి సూరి, ఇతర సంబంధిత అధికారులు, వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓట్ల నమోదుకు ఇంటింటా ప్రచారం..



**పరకాల అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి) :** రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో 7వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా తిరుగుతూ గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. అర్హులైన గ్రాడ్యుయేట్లు తమ ఓట్లను నమోదు చేసుకోవాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని గ్రాడ్యుయేట్ ఓటర్లను కోరారు. పార్టీ అభ్యర్థి గెలుపునకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 6, 7, 8వ వార్డుల ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి, 7వ వార్డు బీఆర్ఎస్ పార్టీ కాంటెస్టెడ్ అభ్యర్థి దుంపేటి నాగరాజు, 7వ వార్డు అధ్యక్షుడు ఉడుత సుమన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గునిగంటి రవి, గోపు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడి ఆకలి తీర్చుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**– నూతన రేషన్ కార్డులతో పేదలకు భరోసా**

**– కౌన్సిలర్ కొయ్యడ శ్రీనివాస్**



**పరకాల, అక్టోబర్ 08, (ప్రజాజ్యోతి):** పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని 19వ వార్డు కౌన్సిలర్, మాజీ పరకాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. పరకాల పట్టణంలోని 19వ వార్డులో నూతన రేషన్ కార్డులు, డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన రేషన్ కార్డులతో పాటు పేదలకు సన్నబియ్యం అందిస్తున్న ఘనత సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానిదేనన్నారు. పేదలకు కూడు, గూడు, గుడ్డ అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ బండి శ్రీధర్, సురేష్, షఫీ, రాహుల్ తదితరులు, ప్రజలు పాల్గొన్నారు.

## అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

**– బిఆర్ఎస్ మహిళా నాయకురాలు గంట కళావతి**



**పరకాల, అక్టోబర్ 08, (ప్రజాజ్యోతి) :** వరంగల్--నల్గొండ--ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పరకాల 12వ వార్డులో ఓటరు నమోదు కార్యక్రమం కొనసాగుతోంది. డిగ్రీ లేదా తత్సమాన విద్యార్హత కలిగిన అర్హులైన పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఓటరుగా నమోదు చేసుకోవాలని కాంటెస్టెడ్ కౌన్సిలర్ గంట కళావతి కోరారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి హమీద్, వార్డు అధ్యక్షుడు అవినాష్‌గౌడ్, ఉమతో పాటు స్థానిక నాయకులు, పట్టభద్రులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేయాలి

**– బతుకమ్మ ఆడే ప్రాంతాల్లో విద్యుత్ దీపాలు, ఇతర వసతులు కల్పించాలి..**

**– హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్..**



**పరకాల, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి) :** పరకాలలో బతుకమ్మ ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. బతుకమ్మ ఆడే ప్రాంతాల్లో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని వసతులు కల్పించాలని సూచించారు. బుధవారం కలెక్టర్ పరకాల పట్టణంలోని దామెర చెరువు, అంగడి మైదానం ప్రాంతాల్లో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించే ప్రదేశాలను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ ఉత్సవాలు జరిగే ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. బతుకమ్మ ఆడే ప్రదేశాల్లో తగినంత విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రజలకు అవసరమైన ఇతర మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు, అసౌకర్యానికి తావులేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ కమిషనర్ పోతరాజు పవన్, ఆర్డీవో డీఎస్. వెంకన్న, తహసీల్దార్ విజయలక్ష్మి, కౌన్సిలర్లు బండి శ్రీధర్, అల్లె దశరథం, కుక్కల విజయ్, ఏఈ ప్రవీణ్ కుమార్, టీపీఎస్ రాజ్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## సొంతింటి కలకు సర్కారు భరోసా

**- 33 మందికి ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు**

**- మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే చాంద్ మియా**



**గరిడేపల్లి,అక్టోబర్ 08(ప్రజా జ్యోతి) :** పేదల సొంతింటి కలను సాకారం చేయ డమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని గరిడేపల్లి మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే చాంద్ మియా అన్నారు.కీతవారిగూడెం గ్రామం లోని ఎస్సీ కాలనీలో మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు 33 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చాంద్ మియా మాట్లాడు తూ గ్రామంలో మొత్తం 70 కుటుంబా లకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా,తొలివిడతగా 33 మంది లబ్ధిదారులకు పట్టాలు అందజే యడం సంతోషంగా ఉందన్నారు మిగిలిన 37 కుటుంబాలకు కూడా త్వరలో పట్టాలు అందిస్తా మని తెలిపారు.పేదల సంక్షేమ మే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందన్నారు.మహిళ లకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,సన్నబియ్యం పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నా రు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గ అభివృద్ధి,పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్య క్రమంలో పంచాయతీ కార్యదర్శి జానకమ్మ,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కీత సోమయ్య,ఉప సర్పంచ్ చిత్తలూరు వీరస్వామి, వార్డు సభ్యులు,కాంగ్రెస్ నాయకులు,యువజన నాయకులు,కార్యకర్తలు, మహిళలు,గ్రామ పెద్దలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు



**భువనగిరి, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి) :** భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల,కిరణ్ కుమార్ రెడ్డి వాయిస్ మార్ఫింగ్ (ఏ ఐ) ద్వారా గొంతు మార్చి )చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబం పై తప్పుగా మాట్లాడినట్లు సృష్టించి సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్న డిగ్ టీవీ పారడి అనే చానెల్ పై చర్యలు తీసుకోవాలని భువనగిరి ఎస్పీ,ఆకాంష్ యాదవ్ కు కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా భువనగిరి మున్సిపల్ ఛైర్పర్స్ తంగెళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్, పీసీసీ ప్రధాన కార్యదర్శి పొత్నాక్ ప్రమోద్ కుమార్, మహమ్మద్ అతహర్ మాట్లాడుతూ ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక బిఆర్ఎస్ పార్టీ ఫేక్ ఛానల్లు పెట్టి వారి ప్రతిష్టను దిగజార్చే విధంగా తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటు అని అన్నారు. అదేవిదంగా కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రత్యేకంగా ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని ప్రజా క్షేత్రంలో ఎదుర్కొలేక ఇలాంటి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపిం చారు.ఇది కేటీఆర్ మరియు బిఆర్ఎస్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శ నమని అన్నారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ ఛైర్పర్సన్ తంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, పీసీసీ ప్రధానకార్యదర్శి పొత్నాక్ ప్రమోద్ కుమార్, పీసీసీ డెలిగేట్ మెంబెర్ తంగేళ్లపల్లి రవికుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు కుక్కదువ్వు సోమయ్య, బెండెలాల్ రాజ్,షఫీక్ అహ్మద్,తదితరులు పాల్గొన్నారు.

## టీబి వ్యాధి గ్రస్తులకు పోషకహార కిట్స్ పంపిణి



**భువనగిరి, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి) :** టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా జోష్ టీం ప్రారంభంటీబీ, ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో జోష్ టీంను,యాదాద్రి భువనగిరి జిల్లా అధికారుల సముదా యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ మనోహర్, టీబీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వంశీకృష్ణ, డిఐఓ, రామకృష్ణ,ముఖ్య అతిథిగా భువనగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిప్పి,జిల్లా యువజన క్రీడల అధికారి ధనంజనేయులు జడ్పీ సీఈఓ శోభారాణి టీబీ ముక్త్ గ్రామాల సర్పంచులు,అధికారులు జిల్లా,ఎన్‌సీసీ క్యాడెట్లు తదితరులు పాల్గొన్నారు. క్షయ్ మిత్ర పిలుపు మేరకు నవభారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టీబీ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను పంపిణీ చేస్తున్నందుకు యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సరగడ కరుణ్కు ముఖ్య అతిథులు శాలువాతో సత్కరించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.జిల్లాలో నవభారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ, టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికా హారం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో టీబీ ముక్త్ భారత్ లక్ష్య సాధనకు నవభారత్ యూత్ అసోసియేషన్ తన వంతు సహకారం అందిస్తుందని సరగడ కరుణ్ తెలిపారు. జిల్లాలో అవగాహన సదస్సులు నిర్వహిం చడంతో పాటు, టీబీ నిర్ధారణ పరీక్షలకు ప్రజలను ప్రోత్సహిస్తూ అవసరమైన అన్ని విధాలుగా సహకరిస్తామని వెల్లడించారు.టీబీ రహిత జిల్లాగా యాదాద్రి భువనగిరిని తీర్చిది ద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి" అని ఆయన పిలుపు నిచ్చారు.

## సేవ్ డెమోక్రసీ) నినాదంతో నిర్వహించిన చలో లోక్ భవన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం





**భువనగిరి, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి) :** కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి ఇచ్చిన పిలుపుతో ఈరోజు నెక్లెస్ రోడ్‌లోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి లోక్ భవన్ వరకు నిర్వహించిన నిరసన ర్యాలీలో టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఏఐసీసీ సెక్రటరీ సచిన్ సావంత్ రాష్ట్ర మంత్రులు, ఎంపీలు సహచర ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తొ పాటు 22వ,23వ వార్డు కౌన్సిలర్లు బర్రె పూజిత జహంగీర్ జాలిగం విగ్నేష్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం మాట్లాడుతు ప్రజా స్వామ్య బద్ధం గా ఎన్నికలు నిర్వహించకుండ సర్ పేరుతో ఓట్లు తొలగించడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు.వెంటనే సర్ ను క్యాన్సల్ చేసి,మోడీ అమిత్ శా,సీ ఈ సి గ్యానేష్ కుమార్ ను అరెస్ట్ చేసి జైల్లో వేయాలని డిమాండ్ చేసారు.

## యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా రాణించాలి

**మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్**



**తుంగతుర్తి, అక్టోబర్ 8,(ప్రజా జ్యోతి) :** నిరుద్యోగ యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా రాణించాలని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అన్నారు. గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు తడకమళ్ళ రవికుమార్ ఇటీవల ఏర్పాటు చేసిన రాయల్ చైనీస్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ఆయన సందర్శించి మాట్లాడారు. యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోటీ పడుతూనే ప్రత్యామ్నాయంగా వివిధ వ్యాపారాల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, నాయకులు గుండగాని రాములు గౌడ్, కేతిరెడ్డి గోపాల్ రెడ్డి, తునికి సాయిలు గౌడ్, గుండగాని దుర్గయ్య, కొండగడుపుల నాగయ్య, కరుణాకర్, గొపగాని రమేష్ గునిగంటి సంతోష్, ఉప్పుల నాగమల్లు, బొజ్జ సాయి కిరణ్ మల్లికార్జున్, మల్లేష్, మధు, సాయి, గోపి, రాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ ప్రియాంక గాంధీలపై పోలీసుల చర్యలకు నిరసన



**ఆలేరు అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి) :** ఓటర్ల జాబితా సవరణ ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత తదితర అంశాలపై కాంగ్రెస్ పార్టీ అయ్యన్ డిఐఏ కూటమి నేతలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రియాంక గాంధీ రాహుల్ గాంధీ ప్రతిపక్ష ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటనపై బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్, ఆలేరు పిఏసిఎస్ చైర్మన్ జనగాం ఉపేందర్రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు, పట్టణ మండల అధ్యక్షులు సాగర్ రెడ్డి ,అశోక్, కౌన్సిలర్ లు మల్లెల సరిత శ్రీకాంత్, జట్ట నీరజ సిద్ధులు, పిఏసిఎస్ డైరెక్టర్ మోహన్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు సందుల సురేష్, దూసరి మురళి ,సలీం, కూల నర్సింలు, మహేష్ ,రాజశేఖర్, గౌస్ ,సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## "ప్రశ్నిస్తే అరెస్టులా?..

**- రాహుల్ గాంధీ అరెస్ట్ సిగ్గుచేటు**

**- ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పోరాడుతాం.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోలేపాక రామచంద్రు**

**- తుంగతుర్తి లో కాంగ్రెస్ నిరసన**



**తుంగతుర్తి, అక్టోబర్ 8, (ప్రజా జ్యోతి) :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన ఓటు హక్కును కూడా హరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇది ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోలేపాక రామచంద్రు ఆరోపించారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు రేగటి రవి గౌడ్ ఆధ్వర్యంలో తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుండి తెలంగాణ తల్లి చౌరస్తా వరకు గురువారం కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రు మాట్లాడుతూ.... అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కును కూడా కాపాడుకోలేని పరిస్థితి రావడం దురదృష్టకరం. ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు, ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపుపై రాహుల్ గాంధీ మొదటి నుంచీ ప్రశ్నిస్తున్నారు అని అన్నారు.బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలోని ప్రజా సంస్థలను బలోపేతం చేయడం కంటే వాటిని నిర్వీర్యం చేస్తోందని ఆయన విమర్శించారు. పేద విద్యార్థులు కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలనుకుంటే పేపర్ లీకేజీలతో వారి భవిష్యత్తును దెబ్బతీస్తున్నారని ఆరోపించారు.

ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతున్న సమయంలో ఎన్నికల్లో గెలవడానికి ఓటర్లనే తొలగించే పరిస్థితి వస్తే ప్రజాస్వామ్యం ఎక్కడ మిగులుతుంది అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిరసన చేస్తుంటే ఆయనను, ఇతర ప్రతిపక్ష నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. అక్టోబర్ 6న ఢిల్లీలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా పలువురు ప్రతిపక్ష నేతలను పోలీసులు అదుపులోకి తీసుకోవడం పట్ల మండిపడ్డారు. ఇది కేవలం ఒక పార్టీకి సంబంధించిన సమస్య కాదు. ఓటు హక్కు, రాజ్యాంగం, ప్రజాస్వామ్య సంస్థల పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత. మేధావులు, విద్యార్థులు, ప్రజాస్వామ్యవాదులు ఈ అంశాలపై ఆలోచించి ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలి అని పోలేపాక రామచంద్రు పిలుపునిచ్చారు.

ఈ నిరసన కార్యక్రమంలో గ్రంథాలయం చైర్మన్ గంగరాజు యాదవ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు బికోజి, ఎస్సీ సెల్ అధ్యక్షులు శంకర్, దాసరి శ్రీను,కొండ రాజు, కొండ పరశురాం, గ్రంథాలయం డైరెక్టర్ లు వెంకటేష్ నేత, సైజాన్, శ్రీశైలం, తూము లింగయ్య, భాష బోయిన వెంకన్న, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు పొలాల్లో కరెంట్ కోతల కత్తి!



**- పంటలు ఎండుతున్నా..**
**కాంగ్రెస్ సర్కార్‌కు చలనం లేదా?**
**- రైతులతో కలిసి ధర్నా..**
**ప్రభుత్వంపై గాదరి కిశోర్ నిప్పులు**



**తుంగతుర్తి, (తిరుమలగిరి), అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి) :** వ్యవసాయానికి విద్యుత్ కోతలు విధించడాన్ని నిరసిస్తూ తిరుమలగిరి పట్టణంలో మున్సిపల్ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ధర్నాలో రైతుల తో కలిసి తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా. గాదరి కిశోర్ కుమార్ పాల్గొని రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.

ఈ సందర్భంగా గాదరి కిశోర్ కుమార్ మాట్లాడుతూ... రాష్ట్రంలో రైతుల పరిస్థితి దారుణంగా మారిందని అన్నారు. ఒకవైపు సాగునీరు అందక, మరోవైపు వ్యవసాయానికి విద్యుత్ సరఫరా సక్రమంగా లేక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తుంగతుర్తి నియోజకవర్గానికి గతంలో కాళేశ్వరం ద్వారా సాగునీరు అందించామని చెప్పినప్పటికీ ప్రస్తుతం ఆ నీరు రైతులకు అందుబాటులో లేకపోవడం బాధాకరమన్నారు.

**పొట్ట దశలో పంటలు..**

**కళ్ల ముందే ఎండుతున్నాయ్! :** ప్రస్తుతం వానాకాలం పంటలు కీలకమైన పొట్ట దశలో ఉన్నాయని, ఈ సమయంలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తే పంటలను కాపాడుకునే అవకాశం రైతులకు ఉంటుందని కిశోర్ కుమార్ అన్నారు. విద్యుత్ కోతల కారణంగా బోర్లు, వ్యవసాయ మోటార్లు సక్రమంగా పనిచేయక పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా ఎండిపోయిన పంట పొలాలు, నెర్రలు వారిన నేలలు, ఆందోళనలో ఉన్న రైతులే కనిపిస్తున్నారని అన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయిన చోట వెంటనే కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ అధికారులు, ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు.

**'యాదాద్రి విద్యుత్‌ను రైతులకు ఎందుకు ఇవ్వరు?' :** యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో పూర్తిస్థాయి విద్యుత్ ఉత్పత్తికి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. యాదాద్రి ప్లాంట్‌లో పూర్తి స్థాయి ఉత్పత్తిపై ప్రభుత్వం ఇటీవలే సమీక్ష నిర్వహించి, దసరాలోపు పూర్తిస్థాయిలో ఉత్పత్తి జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే.

రైతులకు వ్యవసాయ అవసరాలకు సరిపడా విద్యుత్ అందడం లేదని కిశోర్ కుమార్ ఆరోపించారు. సాగునీరు, విద్యుత్ కొరతతో వ్యవసాయ రంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని అన్నారు.

**'రైతుల సమస్యలు పరిష్కరించకపోతే ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటాం' :** రైతుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, పంటలు ఎండిపోకుండా వ్యవసాయానికి నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని గాదరి కిశోర్ కుమార్ డిమాండ్ చేశారు. రైతులకు అండగా బీఆర్ఎస్ పోరాటాలు కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వంపై రాజకీయ విమర్శలు చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై పలు ఆరోపణలు చేశారు. ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోకపోతే ప్రజాక్షేత్రంలో ప్రజలతో కలిసి ప్రశ్నిస్తామని అన్నారు. రైతుల ఉసురు ప్రభుత్వానికి తగులుతుందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ధర్నాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

## ఎండిపోతున్న వరి పంటను కాపాడాలి



**మునగాల అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి) :** రైతులు వేసిన పంటలను కాపాడుకోవడానికి సరిపడా కరెంటు ఇచ్చి ఎండిపోతున్న వరి పంట పొలాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ మునగాల మండలం పరిధిలోని నరసింహులు గూడెం గ్రామ రైతు సంఘం ఆధ్వర్యంలో రేపాల సబ్ స్టేషన్ ముట్టడించారు.

ఈ కార్యక్రమానికి హాజరైన రైతు సంఘం నాయకులు బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ ఎల్ నీ నో ప్రభావంతో వర్షాలు కురవక రైతులు ఒక పక్క ఇబ్బందులు పడుతుంటే మరో పక్క బోరు బావుల ద్వారానైనా పంట పొలాలను కాపాడుకోవడం కోసం రైతులు చేస్తున్న ప్రయత్నానికి ప్రభుత్వం సరిపడ కరెంట్ ఇవ్వక రైతాంగాన్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటూ పాలన చేస్తున్న ముఖ్యమంత్రి రైతాంగానికి సరిపడా కరెంటు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. రేపాల సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో రైతాంగానికి లోఓల్టేజ్ కరెంట్ వల్ల కోతలు విధించి రైతుల బోరు మోటార్లు కాలిపోవడం జరుగుతుందన్నారు. అనధికార విద్యుత్ కోతల వలన రైతులు పొలాల వద్దనే పడిగాపులు కాయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. పంట పొలాలలోకి కూలి పనులకు వెళ్లిన వారికి సైతం కరెంటు కోతల వలన త్రాగడానికి నీరు దొరకడంలేదన్నారు. లోఓల్టేజ్ సమస్య ఇలాగే కొనసాగితే రైతుల పంటలు ఎండిపోయి అప్పుల ఊబిలోకి కూరుకుపోయి రైతాంగం ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందన్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవతీసుకొని రేపాల సబ్‌స్టేషన్లో పరిధిలోని గ్రామాల రైతాంగానికిలో వోల్టేజ్ సమస్యను పరిష్కారం చేసి కరెంటు సరిపడా ఇచ్చి పంట పొలాలను కాపాడాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మొగిలిచెర్ల సీతారాములు, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బొంత స్వరూప, విజయలక్ష్మి,కొండారెడ్డి, వార్డు మెంబర్లు రమేష్, శివరాజు,ఖాసింఅలీ, నాగరాజు, రవీందర్ రెడ్డి, సోమయ్య, బ్రహ్మం, వేణుగోపాలరెడ్డి, రాజశేఖరరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రాంబాబు, మదార్, తదితర రైతులు పాల్గొన్నారు.

## ఆధునిక సాగుపై అవగాహన.. కిసాన్ మేళా - ఏవో ప్రీతమ్ కుమార్



**గరిడేపల్లి,అక్టోబర్ 08(ప్రజా జ్యోతి):** రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించ డంతో పాటు,వ్యవసాయంలో నూతన సాంకేతికతను అందిపు చ్చుకునేలా ప్రోత్సహించేందుకు కిసాన్ మేళా--2026 నిర్వహిస్తు న్నట్లు మండల వ్యవసాయ అధికారి ప్రీతమ్ కుమార్ తెలిపారు.శుక్రవారం గరిడేపల్లి మండలం గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం నందు ఉదయం 10 గంట లకు కిసాన్ మేళా నిర్వహిం చనున్నట్లు పేర్కొన్నారు.ఈ మేళాలో వ్యవసాయ యాంత్రీక రణ పరికరాలు,ప్రభుత్వ సబ్సిడీ పథకాలు,పంట వైవిధ్యీకరణ, ఉద్యాన పంటలు,పశుపోషణ, ఆధునిక సాగు విధానాలు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు తెలుసుకునేలా నిపుణులతో ప్రత్యేక అవగాహన కార్యక్రమా లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రైతులు సంప్రదాయ సాగు విధా నాలతో పాటు తక్కువ పెట్టుబడి తో అధిక దిగుబడులు సాధించే ఆధునిక పద్ధతులపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ రాయితీలు,ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చుకోవాలని కోరారు.మండలంలోని రైతులం దరూ కిసాన్ మేళాకు పెద్ద సంఖ్యలో హాజరై నిపుణుల సూచనలు,సలహాలు తెలుసు కుని తమ పంటల సాగులో వాటిని ఆచరణలో పెట్టాలని ఏవో ప్రీతమ్ కుమార్ కోరారు.

## ఉనికి కోసమే బిఆర్ఎస్ ధర్నా

**- పదేళ్లు అధికారంలో ఉండి ఏం చేశారు?**

**- అధికారంలోకి వచ్చి ఐదు నెలల్లో మేమేం చేశామో చూపిస్తాం!**





**ఆలేరు అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కార్యాలయం ముందు మంగళవారం బిఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు చేసిన ధర్నా కేవలం ఉనికి కోసమేనని ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్ అన్నార.ఈ మేరకు మున్సిపల్ కార్యాలయం ఆవరణలో బుధవారం వారు మీడియా సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ పదేళ్లు టిఆర్ఎస్ ప్రభుత్వం చేయని అభివృద్ధి మూడేళ్ల కాంగ్రెస్ సర్కార్,ఐదేళ్లు తాము మున్సిపాలిటీలో అధికారంలోకి ఎంత అభివృద్ధి చేశాము చూపిస్తాం రండి అని సవాలు చేశారు.అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ జనగాం ఉపేందర్రెడ్డి, వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు,మండల పార్టీ అధ్యక్షుడు అశోక్, టౌన్ అధ్యక్షుడు సాగర్ రెడ్డి,కౌన్సిలర్లు సరిత శ్రీకాంత్, నీరజ సిద్ధులు, నాయకులు తాళ్లపల్లి మహేష్, సందుల సురేష్, గాజుల ఆంజనేయులు, గాదె సోమిరెడ్డి, కూల నరసింహులు, బండ వీర మల్లయ్య, మల్లేశు, కుమార్ సలీం గౌసు కోఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గొర్రెల మందల వద్దకు పశు వైద్యులు రావాలి

**వినతి పత్రం అందజేస్తున్న రాజు**



**ఆలేరు అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో ప్రత్యేకంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి గొర్రెలు మేకల మందల వద్దకు వచ్చి ఉచిత వైద్య సేవలు అందించాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు సంబంధిత అధికారికి వినతి పత్రం అందజేసి మాట్లాడుతూ దివాలకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి అవసరమైన అన్ని రకాల మందులు ఉచితంగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు నాగయ్య కోశాధికారి కనకయ్య మహేష్ అంజయ్య ప్రసాద్ రాములు ముకుందం ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ Nizamabad

### ఎస్జిఎఫ్ అండర్-17 రాష్ట్ర స్థాయి
## హాకీ పోటీలకు తుంపల్లి విద్యార్థులు ఎంపిక




సిరికొండ, ప్రజా జ్యోతి ఆర్మూర్ పట్టణంలో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి హాకీ ఎంపిక పోటీలలో మండల పరిధిలోని తుంపల్లి గ్రామ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎస్జిఎఫ్ అండర్-17 రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యారని వ్యాయామ ఉపాధ్యాయులు (పీడీ) సడక్ నగేష్ తెలిపారు. ఈ పోటీలలో తుంపల్లి పాఠశాలకు చెందిన విద్యార్థులు బొల్లబోయిన జశ్వంత్, రామావత్ తరుణ్, లావడియా సింహాద్రి, మాలావత్ కిరణ్, బాదావత్ దినేష్, రామావత్ హర్షిత్ అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు ఈ నెల 12, 13, 14 తేదీలలో జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జరగనున్నాయి.జిల్లా స్థాయిలో గెలుపొంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను సిరికొండ మండల విద్యాధికారి (ఎంఈఓ) పి. రాములు, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఏ. మనోహర్, ఉపాధ్యాయ బృందం, గ్రామ సర్పంచ్ రాజేందర్, ఉప సర్పంచ్ శ్రీకాంత్, ఏఏపీసీ చైర్మన్ లత తదితరులు ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా విశేష ప్రతిభ చాటి పాఠశాలకు, గ్రామానికి, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

### విద్యుత్ సరఫరా లేక
## లోలం గ్రామంలో ఎండిపోతున్న వరి పంట



ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) అక్టోబర్. 8 ఇందల్వాయి: మండలంలోని లోలం గ్రామంలో సరైన విద్యుత్ సరఫరా లేక రైతులు వేసినట్టే ఎండిపోతుందని దీనిపై దినేష్ మండిపడ్డారు రైతుల సమస్యలు పట్టించుకోకుండా కాలయాపన చేస్తుందని ఈ ప్రభుత్వాన్ని ఒకటే ప్రశ్నిస్తున్నానని ఆయన అన్నారు వెంటనే ప్రభుత్వం ఎండిపోయిన పొలాలను పరిశీలించి వారికి నష్టపరియం చెల్లించాలని ఆయన అన్నారు రైతులుతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జిల్లా బీజేపీ అధ్యక్షుడు కులచారి దినేష్ కుమార్ అన్నారు. గురువారం గ్రామంలో పర్యటించిన ఆయన రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సమస్యపై ఏఈ, డీఈ అధికారులు పట్టించుకోకపోవడంతో రైతులు నష్టపోతున్నారని ఆరోపించారు. మరోవైపు యూరియా కొరత, రైతుబంధు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరిచిపోయిందని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు కాలయాపన చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతుల సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరిస్తోందని దినేష్ కుమార్ అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోతున్న రైతులను ఆదుకోవాలని, లేకపోతే రైతులు రోడ్డెక్కే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి మండల అధ్యక్షులు జి శ్రీనివాస్. పి వాసు బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు

## చిన్నమల్లారెడ్డిలో ఫారం పాండ్ పనుల పరిశీలన

- పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి
- చిన్నమల్లారెడ్డిలో ఫారం పాండ్ పనులను పరిశీలించిన అధికారులు
- సీఎం ప్రజావాణి దరఖాస్తుల విచారణలో భాగంగా గ్రామంలో పర్యటన





కామారెడ్డి రూరల్, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి) కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి గ్రామంలో సీఎం ప్రజావాణి దరఖాస్తుల విచారణ నిమిత్తం జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సీఈఓమండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీఓ హెప్సీబా రాణి గురువారం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ఉపాధి హామీ పథకం పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పర్యటనలో భాగంగా గ్రామ పరిధిలో చేపడుతున్న ఫారం పాండ్ () నిర్మాణ పనులను అధికారులు ప్రత్యేకంగా పరిశీలించారు. వ్యవసాయ రంగానికి, రైతులకు ఉపయోగకరంగా ఉ ఒడేలా ఫారం పాండ్ల నిర్మాణాలను చేపట్టాలని, వర్షపు నీటిని సద్వినియోగం చేసుకునే విధంగా పనులు ఉ ఒడాలని సూచించారు. నిర్మాణ పనుల ప్రస్తుత స్థితి, పూర్తయిన పనులు, ఇంకా కొనసాగుతున్న పనులు, పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఫారం పాండ్ పనుల వద్ద క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించిన అధికారులు పనుల నాణ్యత, పనుల పురోగతి, కూలీల హాజరు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ నిధులు సద్వినియోగం అయ్యేలా పనులను నిబంధనల ప్రకారం చేపట్టాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. పనుల్లో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.

**పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి**

గ్రామంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఇప్పటికే ప్రారంభించిన పనులను మధ్యలో నిలిపివేయకుండా అవసరమైన చర్యలు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూర్చే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సిబ్బందికి సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను కేవలం కార్యాలయాల్లో పరిశీలించడం కాకుండా అవసరమైన సందర్భాల్లో క్షేత్రస్థాయికి వెళ్లి వాస్తవ పరిస్థితులను పరిశీలించి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

**రైతులకు ఉపయోగపడేలా పనులు**

ఫారం పాండ్‌ల నిర్మాణం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకోవడంతో పాటు వ్యవసాయ అవసరాలకు నీటి లభ్యత మెరుగుపడే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రకృతి వనరుల సంరక్షణకు, భూగర్భ జలాల పెంపునకు, రైతుల వ్యవసాయ అవసరాలకు ఉపయోగపడే పనులను ప్రోత్సహించాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులు కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామానికి దీర్ఘకాలికంగా ఉపయోగపడే ఆస్తులుగా మారేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

**అధికారుల సూచనలతో పనులకు వేగం**

అధికారుల క్షేత్రస్థాయి పర్యటనతో గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై మరింత వేగం పెరగనుందని స్థానికులు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయడంతో పాటు భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులపై కూడా అధికారులు దృష్టి సారించాలని గ్రామస్తులు కోరారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు, వ్యవసాయానికి అనుకూలమైన అభివృద్ధి పనులు మరింతగా చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామస్థులతో మాట్లాడి ప్రభుత్వ పథకాల అమలుపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీమాయల లక్ష్మీ రాజు, ఉప సర్పంచ్ స్వప్న లక్ష్మీనారాయణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేందర్, ఉపాధి హామీ పథకం ఏపీఓ, టెక్నికల్ అసిస్టెంట్ (టీఏ), ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఉపాధి హామీ కూలీలు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### నీలా పాఠశాలను సందర్శించిన
## మండల విద్యాశాఖ అధికారి



రెంజల్, అక్టోబర్ 08(ప్రజాజ్యోతి ): రెంజల్ మండలంలోని నీలా గ్రామంలో గల జెడ్పిహెచ్ఎస్ పాఠశాలను గురువారం రోజున స్థానిక ఎంఈఓ కట్ట ఆంజనేయులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మొదట ఉపాధ్యాయుల హాజరు రిజిస్టార్ ను పరిశీలించి ప్రతి ఒక్క ఉపాధ్యాయులు ఉదయం ప్రార్థన కు తప్పకుండా హాజరు కావాలని అలాగే ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలని పాఠశాల సిబ్బందికి తెలియజేశారు. అనంతరం వంటశాల లోని వంట సామాగ్రిని పరిశీలించి నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం పిల్లలకు అందించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో గెజిటెడ్ హెడ్ మాస్టర్ ఆదినారాయణ, పీడీ సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

## లింగంపేటలో కాంగ్రెస్ నాయకులు ధర్నా




ప్రజా జ్యోతి లింగంపేట్ అక్టోబర్ 8 రాహుల్ గాంధీ అక్రమ అరెస్టును నిరసిస్తూ గురువారం లింగంపేట అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులు ధర్నా నిర్వహించాయి కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పిలుపుమేరకు మండల అధ్యక్షుడు సాయిరాం యాదవ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని సర్పంచులు, పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి

# సంగారెడ్డి SANGAREDDY

## హత్నూర స్మశాన వాటికకు విద్యుత్ స్తంభాలు శాంక్షన్



హత్నూర 8 అక్టోబర్ (ప్రజాజ్యోతి) మండల కేంద్రమైన హత్నూర లో మైనార్టీ స్మశాన వాటికకు గురువారం నాడు గౌరవనీయులైన మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆదేశానుసారం మరియు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో మా హత్నూర గ్రామ మాజీ సర్పంచ్ వీరస్వామి గౌడ్ సహకారంతో హత్నూర గ్రామ మైనారిటీల స్మశాన వాటికకు కరెక్ట్ స్తంభాల తీగలు (వైర్) మరియు ట్రాన్స్ఫార్మర్ వైరు ఇవాళ మంజూరు కావడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ 8వ వార్డు సభ్యులు షకీరా ఆసిఫ్ మరియు ధనుంజయ్ మాజీ వార్డ్ మెంబర్ ఖదీర్ మైనారిటీ మత పెద్దలు అబ్దుల్ భారీ ముఫ్తీ, సీనియర్ నాయకులు ఇస్మాయిల్,వజీద్ బాయ్,అబ్దుల్ కదీర్,అజ్జు,ఆసిఫ్,కరెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మేము మైనార్టీ యువకులు చాలా రోజులుగా పెండింగ్ లో ఉన్న వైర్ తీగలను సాంక్షన్ చేయాలని పట్టు కరెంట్ తీగలు వేయాలని నాయకులను కోరడం జరిగింది ముఖ్యంగా దీనికి చాలా కృషి చేసిన మదన్ రెడ్డి గార్కి ఆవుల రాజు రెడ్డి గార్కి మరియు సర్పంచ్ వీరస్వామి గౌడ్ గార్కి అప్పటి ఏ ఈ విజయ్ కుమార్ సార్,ఇప్పటికీ ఏ ఈ రాఘవ సార్ గార్కి లక్ష్మీకాంత రెడ్డి గార్కి దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి మా యొక్క హృదయపూర్వక ధన్యవాదాలు హత్నూర మైనార్టీ బృందం

## సాంకేతికతను ఆలోచనాత్మకంగా ఉపయోగించాలి

– డిజిటల్ అలవాట్లపై అప్రమత్తంగా ఉండాలి – డాక్టర్ ఇంద్రాని ప్రమోద్ కెల్కర్





పటాన్ చెరు(ప్రజాజ్యోతి) విద్యార్థులు ఆరోగ్యకరమైన డిజిటల్ అలవాట్లను పెంపొందించుకోవడంతో పాటు సాంకేతికతను ఆలోచనాత్మకంగా, ప్రయోజనకరంగా వినియోగించాలని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్ ఐయాన్) నాణ్యత, విశ్లేషణ విభాగాధిపతి డాక్టర్ ఇంద్రాని ప్రమోద్ కెల్కర్ సూచించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో 'సాంకేతికత––మానసిక ఆరోగ్యం' అంశంపై మేధోపరమైన, పర్యావరణ, సామాజిక, భావోద్వేగ, ఆర్థిక, ఆధ్యాత్మిక, వృత్తిపరమైన, శారీరక అంశాల మధ్య సమతుల్యతే సంపూర్ణ ఆరోగ్యానికి కీలకమన్నారు. సాంకేతికత మానసిక ఆరోగ్యానికి ఉపయోగకరమైన వనరుగా నిలిచే అవకాశం ఉన్నప్పటికీ, అధిక స్క్రీన్ సమయం, సోషల్ మీడియా వినియోగం, డిజిటల్ ఓవర్‌లోడ్, సైబర్ బెదిరింపులు, సామాజిక పోలికలు, నిద్రకు అంతరాయం వంటి సమస్యలకు దారితీయవచ్చని హెచ్చరించారు. ఇంజనీరింగ్, ఐటీ విద్యార్థులు అధిక విద్యా ఒత్తిడి, ఎక్కువ సమయం స్క్రీన్ చూడటం, తగినంత నిద్ర లేకపోవడం వల్ల ఒత్తిడి, మానసిక అలసటకు గురయ్యే అవకాశం ఉందన్నారు. డిజిటల్ డిటాక్స్, ఆన్‌లైన్ కౌన్సెలింగ్, తోటివారి మద్దతు, అభ్యాస వనరులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమాన్ని మహిళా సాధికారత సెల్ చైర్‌పర్సన్ డాక్టర్ ప్రీతి పర్వేకర్, సభ్యుల సహకారంతో నిర్వహించారు.



**గీతంలో ఎన్‌సీసీ ర్యాంకుల ప్రదానోత్సవం**

నాయకత్వం, క్రమశిక్షణ, అంకితభావం, నిబద్ధతకు గుర్తింపుగా గీతం ఎన్‌సీసీ హైదరాబాద్ 33 (టి) బెటాలియన్, సంగారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ర్యాంకుల ప్రదానోత్సవం నిర్వహించారు. లాన్స్ కార్పొరల్, కార్పొరల్, సార్జంట్, కంపెనీ సార్జంట్ మేజర్, కంపెనీ క్వార్టర్ మాస్టర్ సార్జంట్, జూనియర్ అండర్ ఆఫీసర్, సీనియర్ అండర్ ఆఫీసర్ ర్యాంకులకు పదోన్నతి పొందిన క్యాడెట్లను ఈ సందర్భంగా సత్కరించారు.కొత్త బాధ్యతలను గర్వం, నిజాయితీ, క్రమశిక్షణతో నిర్వర్తిస్తూ తోటి క్యాడెట్లకు ఆదర్శంగా నిలవాలని నిర్వాహకులు సూచించారు. ఎన్‌సీసీ ర్యాంకులు విశ్వాసం, బాధ్యత, నాయకత్వం, సేవకు ప్రతీకలని పేర్కొన్నారు. పదోన్నతి పొందిన క్యాడెట్లు ఎన్‌సీసీ విలువలను నిలబెట్టి గీతంకు గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు.

### దౌల్తాబాద్ అంబేద్కర్ రస్తాచౌలో
## విద్యుత్ సమస్యలపై రైతుల ధర్నా రాస్తారోక



హత్నూర 8 అక్టోబర్ (ప్రజాజ్యోతి) మండల్ దౌల్తాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం నాడు రైతులు విద్యుత్ సమస్యలపై ఆందోళనకు దిగారు భారతీయ కిసాన్ సంఘం ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా రైతులు పెద్ద సంఖ్యలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా భారతీయ కిసాన్ సంఘం రైతులు మాట్లాడుతూ ప్రస్తుత విద్యుత్ సరపరలు తరచూ అంతరాయాలు ఏర్పడడంతో పాటు ఓల్టేజ్ సమస్య కూడా తీవ్రంగా ఉంటుందని వారు ఆరోపించారు.దీంతో బోరు మోటార్లు సైతం కాలిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు మోటార్లు మరమ్మతులకు గురి కావడం కొత్త మోటార్లు ఏర్పాటు చేసుకోవాల్సి రావడంతో ఆర్థిక భారం పడుతుందని మరోవైపు వరి పొట్ట దశకు చేరుకున్న వారి పంటకు సకాలంలో నీరు అందక పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికే ఎకరాకు వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలను సాగు చేశామని వారు అన్నారు విద్యుత్తు సమయానికి అందకపోవడంతో పంటలు దెబ్బతింటే తమ పరిస్థితి ఏంటి అని వారు అన్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యుత్ కొరత లేకుండా చూడాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో హత్నూర మండల పలు గ్రామాల భారతీయ కిసాన్ రైతులు తదితరులు పాల్గొన్నారు

### జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా
## కలిసిన ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్ సందీప్ కుమార్

వృత్తిపట్ల అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:- ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్‌గా నూతనంగా నియమితులైన సందీప్ కుమార్ గురువారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కలెక్టరేట్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించిన సందీప్ కుమార్‌కు అభినందనలు తెలిపారు. కొత్త బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, వృత్తిపట్ల అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించిన సేవలను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం వేగవంతంగా అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు.

### దుర్గా మాత నవరాత్రుల సందర్భంగా
## అన్నదానానికి 50,000 విరాళం



వట్టిపల్లి అక్టోబర్ 8 ప్రజాజ్యోతి వట్‌పల్లి మండల కేంద్రంలోని దుర్గా మాత ఆలయంలో నవరాత్రుల సందర్భంగా 9 రోజుల పాటు నిర్వహించనున్న నిత్య అన్నదాన కార్యక్రమానికి కాంగ్రెస్ మండల నాయకులు పెద్దపట్ల వినయ్ గౌడ్ గారు ₹50,000 విరాళంగా అందజేశారు. ఈ మొత్తాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వట్‌పల్లి గ్రామ సర్పంచ్ మచ్కూరి రవీందర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకట్ రావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దిగంబర్ రావు, చీూఖ× ఆందోల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఖాజా, వార్డు సభ్యులు నర్సింహ గౌడ్, బాగ్లీ ఇస్మాయిల్ పాల్గొన్నారు. అలాగే ఆలయ కమిటీ సభ్యులు బాగన్న, కిష్టయ్య, దుర్గయ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పక్కన పిచ్చి మొక్కల తొలగింపు సర్పంచ్



వట్టిపల్లి అక్టోబర్ 8 ప్రజా జ్యోతి వట్ పల్లి : మండల పరిధిలోని ఉసిరికాపల్లి గ్రామ పరిధిలో రోడ్డు పక్కన పెరిగిన పిచ్చి మొక్కల కారణంగా వాహనదారులు ఇబ్బందులు, ప్రమాదాలకు గురికాకుండా ఉసిరికాపల్లి గ్రామ సర్పంచ్ సిర్గాపురం శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలను తొలగించారు. జేసీబీ సహాయంతో రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలు, పొదలను తొలగించి వాహనదారులకు రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కవెల్లి రాజు, వార్డు సభ్యులు మోహన్, మాజీ ఎంపీటీసీ నర్సింహులు, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింహులు, విజేందర్ రెడ్డి, శివయ్య, గ్రామ సేవకులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల పరిసరాల్లో పోలీసుల నిఘా

- విద్యార్థుల భవిష్యత్తుకు పోలీసుల రక్షణ కవచం
- పాన్ షాపులు, కిరాణా షాపు యజమానులకు కఠిన హెచ్చరిక
- వెల్దుర్తి ఎస్సై కరుణాకర్ రెడ్డి





**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) అక్టోబర్ 08:** పాఠశాల విద్యార్థులను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు వెల్దుర్తి పోలీసులు కఠిన చర్యలకు శ్రీకారం చుట్టారు. ఎస్సై కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలల పరిసర ప్రాంతాల్లోని పాన్ షాపులు, కిరాణా దుకాణాలను పోలీసులు తనిఖీ చేశారు. విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని గంజాయి, ఇతర నిషేధిత మరియు మత్తు పదార్థాలను విక్రయించడం, సరఫరా చేయడం లేదా ప్రోత్సహించడం చేస్తే ఏమాత్రం ఉపేక్షించేది లేదని పోలీసులు స్పష్టం చేశారు. ముఖ్యంగా పాఠశాల విద్యార్థులకు ఎలాంటి మత్తు పదార్థాలు విక్రయించినా, సరఫరా చేసినా కఠిన చర్యలు తప్పవని షాపు యజమానులను హెచ్చరించారు. పాఠశాలల సమీపంలో అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలు లేదా మత్తు పదార్థాల విక్రయాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాలపై ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని పోలీసులు కోరారు. వెల్దుర్తి పరిధిలో గంజాయి, మత్తు పదార్థాల అక్రమ విక్రయాలకు తావులేకుండా నిఘా మరింత పెంచుతామని ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు. యువత భవిష్యత్తుతో చెలగాటమాడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

# ప్రజల ఐక్యతకు ఫలితం.. టీబీ రహిత గ్రామంగా హస్తాల్పూర్

- డీఎంహెచ్ఓ చేతుల మీదుగా సర్పంచ్ నరసింహారెడ్డికి ఘన సత్కారం



**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) అక్టోబర్ 08:** టీబీ నిర్మూలన దిశగా వెల్దుర్తి మండలం హస్తాల్పూర్ గ్రామం మరో ముందడుగు వేసింది. గ్రామంలో ఒక్క టీబీ కేసు కూడా నమోదు కాకపోవడంతో మెదక్ జిల్లాలో టీబీ రహిత గ్రామంగా హస్తాల్పూర్ ప్రత్యేక గుర్తింపు సాధించింది. జిల్లాలో ఎంపికైన 13 టీబీ రహిత గ్రామాల్లో హస్తాల్పూర్ స్థానం సంపాదించుకోవడం విశేషంగా నిలిచింది. మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో హస్తాల్పూర్ గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డిని జిల్లా వైద్యాధికారి డాక్టర్ జ్ఞానేశ్వర్ అభినందించి ప్రశంసాపత్రం అందజేశారు. గ్రామంలో టీబీ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించడం, అనుమానిత లక్షణాలను గుర్తించడం, వైద్య పరీక్షలకు ప్రజలను ప్రోత్సహించడం వంటి చర్యలకు అధికారులు ప్రశంసలు తెలిపారు. గ్రామ ప్రజల సహకారం, ప్రజాప్రతినిధుల చొరవ, వైద్య సిబ్బంది సమన్వయం ఫలితంగానే హస్తాల్పూర్‌కు ఈ ఘనత దక్కిందని అధికారులు పేర్కొన్నారు. టీబీ లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు సూచించారు. హస్తాల్పూర్‌ను టీబీ రహిత గ్రామంగా కొనసాగించేందుకు భవిష్యత్తులోనూ ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, గ్రామస్థులు కలిసికట్టుగా పనిచేయాలని అధికారులు సూచించారు.

# ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు

- గైనిక్ సమస్యలకు సకాలంలో చికిత్స అవసరం
- గైనకాలజిస్ట్ డాక్టర్ క్రాంతి ప్రియ



**సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 8(ప్రజాజ్యోతి):-** మహిళలు తమ ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వైద్యులను సంప్రదించాలని శ్రీకర హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ క్రాంతి ప్రియ సూచించారు. గురువారం ఆమె మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మహిళల్లో నెలసరి సమస్యలు, అధిక రక్తస్రావం, కడుపునొప్పి, తెల్లబట్ట, ఇన్ఫెక్షన్లు, పీసీఓఎస్, ఫైబ్రాయిడ్స్ వంటి గైనిక్ సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా యువతుల్లో పీసీఓఎస్ సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో జీవనశైలిపై ప్రత్యేక శ్రద్ధ అవసరమన్నారు. అధిక ఒత్తిడి, శారీరక శ్రమ లేకపోవడం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు సమస్యలను మరింత పెంచే అవకాశం ఉందన్నారు. సమతుల్య ఆహారం తీసుకోవడంతో పాటు ప్రతిరోజూ వ్యాయామం చేయడం, బరువును నియంత్రణలో ఉంచుకోవడం, తగినంత నిద్రపోవడం అవసరమని సూచించారు. నెలసరి క్రమం తప్పడం, అసాధారణంగా అధిక రక్తస్రావం, తీవ్రమైన కడుపునొప్పి వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయరాదని తెలిపారు. ఇలాంటి సమస్యలు కొనసాగితే స్వయంగా మందులు వాడకుండా గైనకాలజిస్ట్‌ను సంప్రదించి అవసరమైన పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గర్భధారణకు ముందు వైద్యుల సలహా తీసుకోవడం, గర్భిణీలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా తల్లి, బిడ్డ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చున్నారు. మహిళలు తమ ఆరోగ్యంపై అవగాహన పెంచుకుని, చిన్న సమస్యగా భావించకుండా సకాలంలో చికిత్స పొందాలని సూచించారు.

# విద్యార్థులకు అనుకూలంగా యూనిఫాంలో అందించాలి

- సర్ఫ్ డైరెక్టర్ రజిత



**ములుగు,అక్టోబర్8 (ప్రజాజ్యోతి)** విద్యార్థులకు అనుకూలంగా ఉండే యూనిఫాంలోనే అందచేయాలని,అనుకూలం లేని వాటిని టైలర్ ల ద్వారా ఆల్టరేషన్ చేసి అందివ్వాలని సర్ఫ్ డైరెక్టర్ రజిత పేర్కొన్నారు.గురువారం మండలంలోని కేజీబీవీ పాఠశాలను అడిషనల్ డిఆర్డిఓ సుధీర్ కుమార్,డిపిఎం లు విద్యాసాగర్,వాసుదేవ్, ఏపీఎం ఆనంద్ కుమార్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులలో యూనిఫాంలో చేపట్టిన ఆల్టరేషన్ పనులను ఆమె పరిశీలించి విద్యార్థులకు కూలంగా ఉండే విధంగా ఆపరేషన్ చేసి ఇవ్వాలని సూచించారు.అనంతరం తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థినిలతో మాట్లాడుతూ మీకు అందిస్తున్న యూనిఫాంలు సౌకర్యంగా ఉన్నాయా లేదా అని తెలుసుకున్నారు.టైలర్లు ఆల్టరేషన్ చేస్తున్న యూనిఫామ్ లను పరిశీలించి నాణ్యత మరియు ఫిట్టింగ్ మరింత మెరుగుపరిచేందుకు వీలైన సూచనలు,సలహాలు టైలర్లకు అందిస్తూ మీరు చేస్తున్న ఆల్టరేషన్ పనులు బాగున్నాయని కితాబులిచ్చారు.అనంతరం మండల కేంద్రంలోని పాల కేంద్రాన్ని సందర్శించి నాణ్యమైన పాల సేకరణ చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషలాఫీసర్ అరుణ, సీసీలు,సిఏలు తదితరులు పాల్గొన్నారు.





# సేంద్రీయ వ్యవసాయం క్షేమదాయకం

- రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి
- జిల్లా కలెక్టర్ హైమావతి



**ములుగు,అక్టోబర్8(ప్రజాజ్యోతి)** ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి పేర్కొన్నారు.గురువారం మండల పరిధిలోని క్షీరసాగర్ గ్రామంలో నిర్వహిస్తున్న రి భూ సర్వే కార్యక్రమాన్ని ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సర్వే ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహిస్తున్న సర్వేయర్ ఆయనకు సహకరిస్తున్న స్థానిక సర్పంచ్ బాల్రెడ్డి కృషిని అభినందించారు.ఈ సందర్భంగా ఆమె గ్రామంలో సేంద్రియ వ్యవసాయం చేస్తున్న నరేష్ రెడ్డి క్షేత్రాన్ని ఆమె సందర్శించి మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయం ద్వారా కలిగే ప్రయోజనాలను తెలుపుతూ రైతులు సేంద్రియ వ్యవసాయంపై దృష్టి పెట్టాలని,సేంద్రీయ వ్యవసాయం ద్వారా నాణ్యమైన ఆహార ధాన్యాలను పండించడం ద్వారా రాబోయే తరాలకు మంచి ఆరోగ్యాన్ని అందించిన వాళ్లమవుతామని తెలిపారు.

**గ్రామం పేరు మార్చండి సర్పంచ్ బాల్రెడ్డి వినతి**

రెవెన్యూ,భూ రికార్డులలో ఉన్న చీలా సాగర్ పేరును క్షీరా సాగర్ గా మార్చి మా గ్రామ ప్రజల చిరకాల కోరికను మన్నించి రికార్డులలో సరి చేస్తారని కలెక్టర్కు వినతిపత్రం అందజేస్తూ ఆయన కోరారు.గతంలో గ్రామం పేరు క్షీరసాగర్ గా పిలువబడిందని గ్రామ చరిత్ర చెబుతుండగా కాలక్రమేన పిలిచే విధానంలో మార్పు రావడం వల్ల క్షీరసాగర్ కు బదులు చీలాసాగర్ గా మారిందని గతంలో జరిగిన తప్పిదం వల్ల రికార్డులలో ఉండడం గ్రామ ప్రజలు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని ప్రజల ఆవేదనను దృష్టిలో ఉంచుకొని ఈ పేరును తిరిగి అధికారికంగా క్షీరసాగర్ గా మార్చి భవిష్యత్తు తరాలకు పాత పేరు నే పరిరక్షించాలన్న ఉద్దేశంతో మీకు విన్నవించుకుంటున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచు వెంకటేష్ గౌడ్,మాజీ ఎంపీటీసీ సురేష్,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# 13న సెక్రటేరియట్ ముట్టడిస్తాం

- 12వ తేదీలోపు సమస్యలను పరిష్కరించాలి
- తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రమౌళి



**సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి):-** రిటైర్డ్ ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఈనెల 12వ తేదీ లోపు నెరవేర్చాలని లేనిపక్షంలో 13 న రిటైర్డ్ ఉద్యోగుల చలో సెక్రటేరియట్ కార్యక్రమం చేపడుతామని తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయ్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కోహెడ చంద్రమౌళి,జిల్లా అధ్యక్షుడు పోనమల్ల రాములు హెచ్చరించారు . సిద్దిపేట జిల్లా కేంద్రం లోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో వారు మాట్లాడుతూ మార్చ్ నెల నుండి రిటైర్డ్ ఉద్యోగులకు,రిటైర్డ్ ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలు ప్రభుత్వం చెల్లించడం లేదని మండిపడ్డారు. ఇప్పటికే చాలా మంది రిటైర్డ్ ఉద్యోగులు ఆర్థికంగా సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పి ఆర్ సి లు రాక ఇప్పటివరకు 250మంది ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. ఈ నెల 12 వ తేదీ వరకు ప్రభుత్వం స్పందించకపోతే సెక్రటేరియట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశం లో రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి రవీందర్ రావు,నాయకులు నాగిరెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది రాజు
- పెద్దమాసాన్ పల్లి, ఎల్లారెడ్డిపేట గ్రామ నూతన కార్యవర్గం ఎన్నిక



**తొగుట, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి):** గ్రామస్థాయి నుండి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది రాజు సూచించారు. దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, డిసిసి ఆదేశాల మేరకు తొగుట మండలంలోని పెద్దామసాన్ పల్లి, ఎల్లారెడ్డిపేట గ్రామాల్లో నూతన కాంగ్రెస్ గ్రామ కమిటీలను గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా జనరల్ సెక్రటరీ కూచి మహిపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పంది రాజులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దమాసాన్ పల్లి నూతన గ్రామ కమిటీ అధ్యక్షునిగా గుమ్మడిదల ప్రభాకర్, ఉపాధ్యక్షునిగా మెట్టు స్వామి, యూత్ అధ్యక్షునిగా రాజు ఎన్నికయ్యారు. ఎల్లారెడ్డి పేట గ్రామ అధ్యక్షులుగా చెట్టి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు చేత్రి స్వామి ఎన్నికయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. యునూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ నాయకులు పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయిలో విస్తృతంగా నిర్వహిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు అక్కం స్వామి, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు పీట్ల సత్తయ్య, తొగుట మండలం చందాపూర్ గ్రామంలో మార్కెట్ వైస్ చైర్మెన్ కొంగరి నర్సింలు, మండల ఉపాధ్యక్షులు మజ్జిగ వెంకట్ రెడ్డి, ఎల్లారెడ్డి పేట సర్పంచ్ రాంపురం రమేష్,ఉప సర్పంచ్ గౌస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గంట రవీందర్,నాయకులు పబ్బతి మల్లారెడ్డి, దేవునూరు పోచయ్య,మిద్దె స్వామి, భరత్, మండల జనరల్ సెక్రటరీ నవీన్,బయన్న చందు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుచ్చగౌడ, కనికి స్వామి, తాళ్ళ స్వామి, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# లింగంపేటలో బతుకమ్మ వేడుకల స్థల ఏర్పాట్ల పరిశీలన



**తొగుట, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి):** రాబోయే బతుకమ్మ పండగ వేడుకలను పురస్కరించుకొని తొగుట మండలం లింగంపేట గ్రామంలో బతుకమ్మ ఘాట్ వద్ద చేయవలసిన పనులతో పాటు ఏర్పాట్లను గ్రామ సర్పంచ్ గొడుగు జయమ్మ నర్సింలు గురువారం పరిశీలించారు. పటేల్ చెరువు, బర్రింకల కుంటలో బతుకమ్మల నిమజ్జనం సందర్భంగా జెసిబి సహాయంతో చెరువులో పేరుకు పోయిన పిచ్చి మొక్కలను తొలగించడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. అదేవిధంగా చెరువు వద్ద అవసరమైన లైటింగ్, విద్యుత్ ఏర్పాటు, ఇతర మౌలిక వసతుల అవసరాలను పరిశీలించామన్నారు. బతుకమ్మ వేడుకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించామని, బతుకమ్మ పండగ కు తగిన విధంగా సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మురళి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అన్సర్, వార్డు సభ్యులు అంజనేయులు, లక్ష్మీనారాయణ, గ్రామస్తులు, గ్రామ యువకులు, ఆ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ సాంస్కృతికీ

# ప్రతిబింబం బతుకమ్మ పండుగ

- ప్రకృతిని ఆటపాటలతో ఆరాధించే అరుదైన 'దైవం బతుకమ్మ
- మండల వ్యాప్తంగా మొదటిరోజు బతుకమ్మ సంబరాలు

**మిడిదొడ్డి , అక్టోబర్ 08 ( ప్రజా జ్యోతి )** తెలంగాణ ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రతిష్టాత్మకంగా జరుపుకునే పండగ బతుకమ్మ పండుగ మండల వ్యాప్తంగా ఆడపడుచులు బతుకమ్మ సంబరాలను సంతోషంగా జరుపుకున్నారు. గురువారం భూ శీ పల్లి అక్బర్ పేట, మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో మొదటిరోజు బతుకమ్మ పండుగ కొనసాగింది. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు భిన్నంగా బతుకమ్మ పండుగను చిన్నపిల్లలు మహిళలు ఆడపడుచులు కలిసి బతుకమ్మ పండుగ సంబరాలను ప్రారంభించారు. నేటి నుండి తొమ్మిది రోజులపాటు బతుకమ్మ సంబరాలను కొనసాగిస్తున్నామన్నారు. ఆడపడుచుల గాజుల సవ్వడి దరువులుగా మారి ఒకే సి పోవేసి చందమామ అనే ఉయ్యాల పాటలు ఒకే గొంతు రాగంలో రావడంతో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. మొదటి రోజు బొడ్డెమ్మ, గౌరమ్మతో ప్రారంభమై తొమ్మిది రోజులపాటు సద్దుల బతుకమ్మతో ముగిస్తుందని తెలియజేశారు.



### ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్

# టోర్నమెంట్‌కు అంబటి రాజు గౌడ్

- జావెలిన్ త్రోలో రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించిన రాజు

**సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి ):-** సిద్దిపేట అర్బన్ మండలం తడకపల్లి కి చెందిన అంబటి రాజుగౌడ్ 2027 ఫిబ్రవరిలో ఉత్తరాఖండ్ డెహ్రాడూన్ లో జరగబోయే ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ కు జావెలిన్ త్రో విభాగం లో ఎంపికయ్యారు. ఈ నెల 7వ తేదీన హైదరాబాద్ జింఖానా స్టేడియం లో జరిగిన స్టేట్ లెవెల్ సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ లో జావెలిన్ త్రో విభాగంలో మొదటి స్థానం సాధించారు. వ్యవసాయ శాఖలో వ్యవసాయ విస్తరణ శాఖ అధికారిగా ఉద్యోగం లో ఉన్న రాజు గౌడ్ ప్రస్తుతం మెదక్ ఎంపీ రఘునందన్ రావు వద్ద ప్రభుత్వ పిఎ గా పని చేస్తున్నాడు.



# నీటి పొదుపు భవిష్యత్తుకు మేలు

సర్పంచ్ ధర్మాజీపేట తిరుపతిరెడ్డి



**చిన్నకోడూరు, అక్టోబరు08, (ప్రజాజ్యోతి):-** నీటిని పొదుపుచేస్తేనే భవిష్యత్తు తరాలకు మేలు చేసిన వా మెట్టుపల్లి సర్పంచ్ ధర్మాజీపేట తిరుపతిరెడ్డి అన్నారు.గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద నిర్మిస్తున్న ఇంకుడు గుంతల నిర్మాణ పనులను టెక్నికల్ అసిస్టెంట్ జహంగీర్ తో కలిసి పరిశీలించారు. జలసిరి కింద నిర్మిస్తున్న ప్రతి వ్యక్తిగత ఇంకుడు గుంతకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, గ్రామస్తులు ఉన్నారు.

### తెలంగాణ సాంస్కృతి

# సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ

బతుకమ్మ చెరువు కట్ట వద్ద విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్న సర్పంచ్ పంచ స్వామి



**దౌల్తాబాద్, అక్టోబర్ 08 ( ప్రజా జ్యోతి)** తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ అని సర్పంచ్ పంజా స్వామి అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండల పరిధిలోని గాజులపల్లి గ్రామంలో బతుకమ్మ చెరువు వద్ద విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. నేటి నుండి తొమ్మిది రోజులపాటు బతుకమ్మ సంబరాలు ప్రారంభమవుతాయని అందుకు ఆడపడుచులకు ఇబ్బంది కలగకుండా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసుకొని విద్యుత్ కాంతులను వెలిగిస్తామని తెలియజేశారు. గాజులపల్లి గ్రామంలో ఎప్పుడు లేని విధంగా గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఏకైక సర్పంచ్ పంజా స్వామి అని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఎక్కడ సమస్యలు ఉన్న అక్కడికి వెళ్లి వెంబడే సమస్యలను పరిష్కారం చేయడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఆడపడుచులు తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ సంబరాలను జరుపుకోవడం కోసం విద్యుత్ కాంతులను వెలిగిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మానంద రెడ్డి ,పి సందీప్ రెడ్డి, కే రాజు రెడ్డి, కే దుర్గారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# గిరాయిపల్లి టీబీ రహిత గ్రామంగా ఎంపిక



**కొండపాక అక్టోబర్ 8( ప్రజా జ్యోతి):** -మండలంలోని గిరాయిపల్లి గ్రామం టీబీ (క్షయ) రహిత గ్రామంగా ఎంపికైంది. ఈ సందర్భంగా గురువారం సిద్దిపేట కలెక్టరేట్‌లో జిల్లా వైద్యాధికారి డాక్టర్ చేరుపల్లి ధనరాజు చేతుల మీదుగా గ్రామానికి టీబీ రహిత గ్రామంగా ఎంపికైన సర్టిఫికెట్‌ను అందజేశారు. అనంతరం గ్రామ ప్రతినిధులను సన్మానించారు. గ్రామాన్ని టీబీ రహితంగా తీర్చిదిద్దేందుకు సహకరించిన ఏఎన్ఎం ఝాన్సీ లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి స్నేహప్రియ, ఆశా వర్కర్ బాలమణి, అంగన్‌వాడీ టీచర్ భవాని, ఉపసర్పంచ్ దెబ్బెట రాజు, వార్డు సభ్యులు జీల రజిత, అబ్బెనబోయిన శిరీష, మేకల లక్ష్మి, దెబ్బెట మానస, మేకల రాజు, దెబ్బెట యాదమల్లయ్యతో పాటు గ్రామపంచాయతీ సిబ్బందికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆశా వర్కర్ల "చలో ఢిల్లీ" కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

**కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఐక్యంగా ఉద్యమించాలి**



**యాలాల్ అక్టోబర్ 8 ప్రజాజ్యోతి :** యాలాల్ : ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 1, 2, 3 తేదీల్లో నిర్వహించనున్న "చలో ఢిల్లీ" కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆశా వర్కర్లకు జ×ుఖ జిల్లా కార్యదర్శి కే. శ్రీనివాస్, యు. బుగ్గప్ప లు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ఆశా వర్కర్లతో మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారి శ్రమకు తగిన గుర్తింపు, గౌరవం, వేతన భద్రత కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని అన్నారు.

ఆశా వర్కర్లకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, పెరుగుతున్న పనిభారానికి అనుగుణంగా పారితోషికం పెంపు వంటి న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించకుండా కేవలం హామీలతో కాలయాపన చేయడం సరికాదని, దేశవ్యాప్తంగా ఆశా వర్కర్లు ఐక్యంగా పోరాడితేనే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 1, 2, 3 తేదీల్లో జరిగే చలో ఢిల్లీ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఆశా వర్కర్ల పోరాటానికి కార్మిక, ప్రజా సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, వారి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఐక్యంగా ఉద్యమిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం ఆశ వర్కర్ పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం - మక్తా మహబూబ్‌పేట్ 241 డివిజన్‌లో బతుకమ్మ ఏర్పాట్లు శూన్యం



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్తా మహబూబ్‌పేట్ 241 డివిజన్‌లో బతుకమ్మ పండుగ సమీపిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటివరకు ఎలాంటి సరైన ఏర్పాట్లు చేయకపోవడం పట్ల స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బతుకమ్మలు ఆడుకునేందుకు అవసరమైన ప్రదేశాలను సిద్ధం చేయాలని, పారిశుధ్యం, లైటింగ్ తదితర సౌకర్యాలు కల్పించాలని చాలాసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం.బతుకమ్మ పండుగలో మహిళలు, ఆడపడుచులు పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున కనీస సౌకర్యాలు లేకపోవడం వల్ల వారు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మక్తా మహబూబ్‌పేట్ 241 డివిజన్‌లో బతుకమ్మ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను తక్షణమే పూర్తి చేయాలని కోరుతున్నాము.ప్రజల ఫిర్యాదులను ఇకనైనా నిర్లక్ష్యం చేయకుండా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి. ప్రజలు కోరారు.

# మహిళా లోకం కదిలింది.. ఇక ప్రభుత్వం కదలాల్సిందే

**- ఐదో రోజుకు చేరిన సిద్ధాపూర్ రిలే నిరాహార దీక్ష..**
**- జీవో 641 రద్దు కోసం మహిళల సమరభేరి**



**కొత్తూరు అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి) :** డంపింగ్ యార్డు ఏర్పాటుకు సంబంధించిన జీవో 641ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిద్ధాపూర్ జేఏసీ చేపట్టిన రిలే నిరాహార దీక్ష ఐదో రోజుకు చేరుకుంది. ఐదు రోజులుగా ప్రజలు దీక్ష చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. తాజాగా మహిళలు దీక్షా శిబిరానికి తరలిరావడంతో మహిళా లోకం కూడా ఉద్యమంలోకి కదిలింది.ఇంటిని నడిపే మహిళలు.. ఇప్పుడు తమ ఊరిని, తమ పిల్లల భవిష్యత్తును కాపాడుకునేందుకు రోడ్డెక్కారు. అయినా ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తోంది? మహిళల ఆందోళన కూడా ప్రభుత్వానికి కనిపించడం లేదా అంటూ జేఏసీ నాయకులు నిలదీశారు.మహిళలు ముందుకు వచ్చారంటే సమస్య తీవ్రతను ప్రభుత్వం అర్థం చేసుకోవాలని అన్నారు.ప్రజలు వద్దంటున్న డంపింగ్ యార్డును ఎందుకు బలవంతంగా తీసుకురావాలని చూస్తున్నారు.జీవో 641 రద్దు చేయడానికి ఇంకా ఎన్ని రోజులు దీక్షలు చేయాలి? అని ప్రశ్నించారు.జేఏసీ నాయకులు ఒడ్డె బాలయ్య,బిచ్యా నాయక్, నరేందర్ రెడ్డి, నగేష్ నాయక్,మాట్లాడుతూ.. ఇది రాజకీయ పోరాటం కాదు.. మన నేల కోసం, మన నీటి కోసం, మన పిల్లల భవిష్యత్తు కోసం జరుగుతున్న పోరాటం. యువతతో పాటు మహిళా లోకం కూడా కదిలింది. ఇక ప్రభుత్వం కదలాలి..జీవో 641 రద్దు చేయాలి" అని స్పష్టం చేశారు.ఈ దీక్షలో జేఏసీ కో కన్వీనర్ బిచ్యా నాయక్, నగేష్ నాయక్, మాజీ సర్పంచ్ తుల్చామ్మా, కుర్మిలమ్మ మహిళల సంఘాల అధ్యక్షులు, ఎలారం లేచామామ్మ,గోవిందమ్మా,సమీనా ఖాన్,లోకిశ్వరి, లింగమ్మ, ఇందిరమ్మ, భూపతి పద్మ,యాచారం చంద్రమ్మ,గానోజ్ ఉమా చిట్టి,బాబురాజ్ నాయక్, మోహన్ నాయక్,మాజీ సర్పంచ్ వైఎం తాండ రమేష్, వార్డు సభ్యులు రమేష్ నాయక్,రాము నాయక్,రాజు నాయక్,నవీన్,నజీర్,చరణ్ సంగిభావం తెలిపిన జేఏసీ కో చైర్మన్ ఒడ్డె బాలయ్య, నరేందర్ రెడ్డి,ఎల్లారం రాజేందర్ రెడ్డి,శ్రీధర్ చారి,శివ తదితరులు దీక్షకు సంగిభావం తెలిపారు.

# రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు పరిగి విద్యార్థినుల ఎంపిక



అవంతిక రెడ్డి
ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గిర్మాపూర్
పెద్దేముల్ మండలం



శ్రీ నయన
కృష్ణవేణి టాలెంట్ స్కూల్, పరిగి



ఝాన్సీ
ZPHS, బండేలక్మిచెర్ల

**ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జట్టులో శ్రీ నయన, ఝాన్సీ, అవంతిక రెడ్డికి స్థానం**

**పరిగి, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి) :** అండర్--17 బాలికల 70వ ఎస్‌జీఎఫ్ క్రికెట్--2026 పోటీలకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జట్టులో పరిగి ప్రాంతానికి చెందిన ఇద్దరు విద్యార్థినులు అలాగే పెద్దేముల్ మండల విద్యార్థిని ఒకరు ఎంపికయ్యారు. పరిగిలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌కు చెందిన శ్రీ నయన, బండేల్కిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఝాన్సీ, పెద్దేముల్ మండలం గిర్మాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన అవంతిక రెడ్డి జట్టులో స్థానం సాధించారు.

అక్టోబర్ 10 నుంచి 13 వరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో వీరు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు.

# ముస్లిం స్మశాన వాటికకు రూ.5 లక్షల నిధులు మంజూరు చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్



రజిత వెంకటేష్ కు సన్మానించిన మసీదు కమిటీ సభ్యులు



**పరిగి, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు నాయికొటి వాడ లోని ముస్లిం స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణం కోసం మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ రూ. 5 లక్షల నిధులు మంజూరు చేశారు.

ఈ సందర్భంగా స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినందుకు పరిగి మసీదు కమిటీ సదర్ అబ్దుల్ మోయిజ్, నాయబ్ సదర్ సమీ పటేల్, కమిటీ ముహ్తమద్ రఫీక్ తోపాటు 13వ వార్డు కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్‌ను శాలువాతో సన్మానించి అభినందించారు.

అనంతరం వారు మాట్లాడుతూ, తమ వినతిని సానుకూలంగా పరిశీలించి ముస్లిం స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులతో స్మశాన వాటిక అభివృద్ధి చెందడంతో పాటు ప్రజలకు సౌకర్యం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రియాజ్, కాలనీవాసులు, మసీదు కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో ప్రతి ఇంటికి ఇంకుడు గుంత తప్పనిసరి



**- వీబీజీ రామ్ పథకం కింద ఇంకుడు గుంతల నిర్మాణాలు**
**- చౌడాపూర్ మండల ఇన్‌చార్జ్ ఎంపీవో శ్రీనివాస్ రెడ్డి**
**- చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం చంద్రశేఖర్**



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 08 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామపంచాయతీలో ప్రతి ఇంటికి తప్పనిసరిగా ఇంకుడు గుంత ఉండేలా చర్యలు చేపట్టాలని చౌడాపూర్ మండల ఇన్‌చార్జ్ ఎంపీవో శ్రీనివాస్ రెడ్డి మరియు చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వీబీజీ రామ్ పథకం కింద ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా గ్రామంలో ఒకే రోజు 60 ఇంకుడు గుంతల నమూనా ముగ్గులు వేయించి,ప్రజలకు ఇంకుడు గుంతల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు.వర్షపు నీరు వృథాగా పోకుండా ఇంటి వద్దే ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు.భూగర్భ జలాల పరిరక్షణకు ఇంకుడు గుంతలు ఎంతో ఉపయోగకరమని ఎంపీవో శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.గ్రామంలోని ప్రతి ఇంటికీ ఇంకుడు గుంత ఉండేలా గ్రామపంచాయతీ అధికారులు,సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ప్రజలు కూడా ఈ కార్యక్రమానికి సహకరించి వర్షపు నీటిని సంరక్షించడంతో పాటు కొత్తపల్లి గ్రామాన్ని నీటి సంరక్షణలో ఆదర్శంగా నిలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది కార్యదర్శి సురేందర్,జంబుల రఘు,జోగు కృష్ణయ్య,జోగు శ్రీనివాస్,పెంటల రమేష్,జంబల శ్రీనివాస్,పెంటల నర్సింలు మరియు మహిళలు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకర వృద్ధాప్యానికి వినికిడే కీలకం

**- అత్యధిక కాలం జీవించడం కాదు.. ఆరోగ్యంగా జీవించడం ముఖ్యం**
**- హియర్ ఎన్ సే క్లినిక్ డాక్టర్ గరిమా వేగివాడ, డాక్టర్ రావుస్ ఈఎన్‌టీ హాస్పిటల్ డాక్టర్ సాయి కృష్ణ**



Dr Garima Vegivada



Dr Sai Krishna Vegivada

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి):** అత్యధిక కాలం జీవించడం కాదు.. ఆరోగ్యంగా జీవించడం ముఖ్యమని హియర్ ఎన్ సే క్లినిక్ (హైదరాబాద్) ఆడియాలజిస్ట్ ఒ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ గరిమా వేగివాడ, డాక్టర్ రావుస్ ఈఎన్‌టీ హాస్పిటల్ క్లినికల్ డైరెక్టర్ - ఆడియాలజీ, కన్సల్టెంట్ డాక్టర్ సాయి కృష్ణ తెలిపారు. ఆరోగ్యకర వృద్ధాప్యానికి వినికిడి భద్రతే ప్రాణాధారం అన్నారు. భారత్‌లో వృద్ధాప్యం పెరుగుతుందని, ఆరోగ్యకరమైన జీవనంపై పునరాలోచన అవసరమని నీతి ఆయోగ్ పిలుపు ఇచ్చిందన్నారు. వినికిడి లోపం,శరీర సమతుల్యత సమస్యలు, జ్ఞాపకశక్తి మెదడు ఆరోగ్యం, ఒంటరితనం ఇవన్నీ వృద్ధులు తమ స్వేచ్ఛాయుతమైన జీవితాన్ని గడిపే విధానంతో ముడిపడి ఉన్నాయన్నారు.భారతదేశ వృద్ధాప్య సంరక్షణ వ్యూహం కేవలం వ్యాధులకే పరిమితం కాకుండా,వృద్ధులు ఇతరులతో ఎలా సంభాషిస్తున్నారు, ఎలా నడుస్తున్నారు, సమాజంలో ఎలా భాగస్వామ్యం అవుతున్నారు అనే అంశాలపై దృష్టి సారించాలన్నారు. భారతదేశం పెరుగుతున్న వృద్ధుల జనాభాకు అనుగుణంగా సిద్ధమవుతున్న తరుణంలో వినికిడి, సమతుల్యత సంరక్షణ అనేది కేవలం పరికరాలకే పరిమితం కాకుండా పునరావాసం, భద్రత, మెదడు ఆరోగ్యం, మానవ సంబంధాల వైపు దృష్టి సారించాలన్నారు. భారతదేశంలో వృద్ధాప్య శాతం పెరుగుతుందన్నారు. ఇప్పుడు మన ముందున్న ప్రశ్న భారతీయులు ఎంతకాలం జీవిస్తారన్నది మాత్రమే కాదని, ఆ జీవిత కాలాన్ని ఎంత ఆరోగ్యంగా గడుపుతారన్నది కూడా ముఖ్యమన్నారు.ఆగస్టు 2026లో నీతి ఆయోగ్ విడుదల చేసిన 'రీఇమాజినింగ్ కేర్: స్ట్రాటజీస్ ఫర్ ఎంపవరింగ్ కేర్‌గివర్స్ ఇన్ వికసిత్ భారత్ఏ2047' నివేదిక భారతదేశంలో మారుతున్న జనాభా తీరును, మారుతున్న కుటుంబ వ్యవస్థలను, దీర్ఘకాలిక సంరక్షణ అవసరాలను స్పష్టం చేసిందన్నారు. 2050 నాటికి దేశంలో వృద్ధుల సంఖ్య దాదాపు 34.7 కోట్లకు (347 మిలియన్లు) చేరే అవకాశం ఉందని ఈ నివేదిక అంచనా వేస్తూ,మరింత పటిష్టమైన, వ్యవస్థీకృతమైన సంరక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చిందన్నారు.వృద్ధాప్యం గురించిన ఈ చర్చలో చాలావరకు విస్మరించబడే అతి ముఖ్యమైన అంశాలు వినికిడి,శారీరక సమతుల్యత అన్నారు. మనం వృద్ధులలో మధుమేహం, రక్తపోటు,క్యాన్సర్, గుండె జబ్బుల గురించి విస్తృతంగా మాట్లాడుతుంటాం. కానీ ఇతరుల మాటలను వినగలగడం, వైద్యుడి సూచనలను అర్థం చేసుకోగలగడం, ప్రమాద హెచ్చరిక శబ్దాలను గుర్తించడం, సంబంధాలను నిలుపుకోవడం, క్షేమంగా నడవగలగడం వంటి సామర్థ్యాలు కూడా స్వతంత్రంగా జీవించడానికి అంతే ముఖ్యమైనవి. పిల్లలు ఇంట్లో లేనప్పుడు భారతదేశం సంప్రదాయబద్ధంగా వృద్ధుల సంరక్షణ కోసం కుటుంబాలపైనే ఎక్కువగా ఆధారపడుతూ వచ్చింది. అయితే, వలసలు, పట్టణీకరణ, చిన్న కుటుంబాల పెరుగుదల ఈ విధానాన్ని మారుస్తున్నాయి.లాంగిట్యూడినల్ ఏజింగ్ స్టడీ ఇన్ ఇండియా మొదటి విడత అధ్యయనం ప్రకారం,సుమారు 5.9 శాతం మంది వృద్ధులు ఒంటరిగా జీవిస్తున్నారు.ఒంటరిగా జీవించడమంటే పిల్లలు లేరని కాదు,చాలామంది పిల్లలు వేరే ఊర్లోనో లేదా విదేశాల్లోనో ఉంటున్నారు.కానీ వినికిడి,శరీర సమతుల్యత లేదా జ్ఞాపకశక్తి లోపాలు తలెత్తడం మొదలైనప్పుడు, ఈ భౌతిక దూరం తీవ్ర ప్రభావం చూపుతుంది. ఒక వృద్ధురాలికో లేదా వృద్ధుడికో కాలింగ్ బెల్ శబ్దం వినిపించడం లేదనే విషయాన్ని ఎవరు గమనిస్తారు? వారు సంభాషణలను అర్థం చేసుకోలేకపోతున్నారని ఎవరు గుర్తిస్తారు? వారిని వినికిడి పరీక్షకు ఎవరు తీసుకెళ్తారు? వారు కళ్లు తిరగడంతో ఇబ్బంది పడుతున్నారని లేదా బయట నడవడానికి భయపడుతున్నారని ఎవరు కనిపెడతారు? ఇవి కేవలం వైద్యపరమైన ప్రశ్నలు మాత్రమే కాదు. ఇవి సంరక్షణకు సంబంధించిన ప్రశ్నలు' అని తెలిపారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 150 కోట్లకు (1.5 బిలియన్లు) పైగా ప్రజలు ఏదో ఒక స్థాయి వినికిడి లోపంతో జీవిస్తున్నారు. వీరిలో 43 కోట్లకు పైగా ప్రజలకు తీవ్రమైన (వైకల్యంతో కూడిన) వినికిడి లోపం కారణంగా పునరావాసం అవసరమవుతోంది. 60 ఏళ్లు పైబడిన వారిలో ప్రతి నలుగురిలో ఒకరికి పైగా ఇటువంటి తీవ్రమైన వినికిడి లోపం ఉంది. వినికిడి లోపం అనేది భావవ్యక్తీకరణ, సామాజిక భాగస్వామ్యం, మానసిక శ్రేయస్సు, స్వతంత్ర జీవనంపై ప్రభావం చూపుతుంది. సకాలంలో పరిష్కరించని వినికిడి లోపానికి, జ్ఞాపకశక్తి మందగించడానికి, చిత్తవైకల్యం వచ్చే ప్రమాదం పెరగడానికి మధ్య సంబంధం ఉందని కూడా గుర్తించింది. వినికిడి లోపానికి, మతిమరుపు మధ్య ఉన్న సంబంధం సంక్లిష్టమైనది, వినికిడి లోపమే నేరుగా మతిమరుపునకు కారణం అవుతుందని చెప్పలేం. అయినా, మెదడు ఆరోగ్యానికి సంబంధించిన విస్తృతమైన చర్చల్లో వినికిడి లోపాన్ని విస్మరించలేం.

# గాంధీ, అహింస దినోత్సవ ముగింపు వేడుకలు



**హైదరాబాద్, అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి) :** గాంధీ జయంతి, అంతర్జాతీయ అహింస దినోత్సవ ముగింపు వేడుకలు తెలంగాణ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో అబిడ్స్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథి, తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకృష్ణారెడ్డి హాజరయ్యారు. జస్టిస్ వామన్ రావు, ప్రొ.సూర్య ధనుంజయ్, లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, మేజర్ ప్రొ.కె.ఏ.శివప్రసాద్, లయన్ ప్రేమ్ చంద్ మునోత్ జైన్, డా.రాజ్ నారాయణ ముదిరాజ్, డా.మహమ్మద్ అక్తర్ అలీ, మేఘడ స్వప్న రాజేష్, తాసిన్ సభ, జి.వేణుగోపాల్, బిచ్చుకారి సూర్యులు పాల్గొన్నారు. గాంధీ శాంతి పురస్కారాలు-2026ను టి.అంజన దేవి, ప్రొ.జగన్మోహన్ సిద్ధ, డా.మృదుల నందన, డా.ఎం.రాజ్ కుమార్, డా.సంగీత మోత్కురు, డా.రవితేజ, లెఫ్టినెంట్ డా.బి.దీపిక, డా.పి.అశ్విని రెడ్డి, ఎస్.మధు సూదన్, జి.అంజయ్య, ఎం.విజయభాస్కర్ రెడ్డి, కె.జోజి రెడ్డి, తరుణ్ కుమార్ మెహతా, ఎడ్ల బాలరాజ్, పి.సుందర్, ఎం.కిరణ్మయి, కె.రవీందర్, ఎండీ సోహెబ్ రూమీ, జమీల్ రబ్బాని, మిత్రా జాన్ బనయన్, కె.ప్రపూర్ణ రెడ్డిలకు అందజేశారు. కూచిపూడి కళాకారులు కుమారి శిరీష, చిన్నారి సిరి నందన, భరతనాట్యం కళాకారుడు నెహ్రూ నాయక్, వ్యాసరచన పోటీల విజేతలను సన్మానించారు.

# ఘనంగా యాలాల మండల విస్తృత స్థాయి సమావేశం



**యాలాల్ అక్టోబర్ 8 ప్రజా జ్యోతి :** కాంగ్రెస్ అంటేనే ప్రజా ప్రభుత్వమని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం తాండూరు పట్టణం లోని ఎస్ వీ ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన యాలాల మండల కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మట్లాడుతూ... గత ప్రభుత్వాలలో ఒక తెల్ల రేషన్ కార్డు కూడా ఎవరికి అందలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. 420 హామీలను దశలవారీగా పూర్తి చేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. మండల పరిధిలో కాంగ్రెస్ బలంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహిపాల్, తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ అనిల్ కుమార్, సర్ కన్వీనర్ కరణం పురుషోత్తమరావు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు శ్రీధర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మురళి గౌడ్, మాజీ మండల అధ్యక్షులు భీమయ్య, మాజీ పిఏసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు శివయ్య, ఉప సర్పంచులసంఘం ఉపాధ్యక్షులు వెంకటయ్య, ఏఎంసి డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి ఏఎంసీ డైరెక్టర్ అమర్నాథ్ రెడ్డిమండల యూత్ అధ్యక్షులు వీరేశం, సీనియర్ నాయకులు హనుమంతు, మాజీ సర్పంచ్ బసవరాజ్, చంద్రశేఖర్ గౌడ్, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో మూడు రోజుల కామిక్ కాన్ పాప్-కల్చర్ వేడుక



**హైదరాబాద్, అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి) :** మూడు రోజుల పాప్-కల్చర్ వేడుక హైదరాబాద్ కామిక్ కాన్ డిసెంబర్ 11 నుంచి 13 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్నట్లు కామిక్ కాన్ ఇండియా సీఈఓ షెఫాలి జాన్సన్ గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నోడ్విన్ గేమింగ్ కో-ఫౌండర్, ఎండీ అక్షత్ రాఠీ తోకలసి ఆయన మాట్లాడుతూ మారుతి సుజుకి సమర్పణలో, క్రంచ్‌రోల్ భాగస్వామ్యంతో నోడ్విన్ గేమింగ్ నిర్వహిస్తున్న ఈ వేడుకలో కామిక్స్, యానిమే, గేమింగ్, కాస్‌ప్లే, సంగీతం, స్టాండ్-అప్ కామెడీ, అంతర్జా తీయ అతిథులు, లైవ్ ఈవెంట్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని తెలిపారు. ఇండియా జాయ్ భాగస్వామ్యంతో పాటు ఇండై గేమ్ ఉత్సవ్ హైదరాబాద్ చాప్టర్ కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి ఈ వేడుక ప్రారంభం కానుందని తెలిపారు. టిక్కెట్లు కామిక్ కాన్ ఇండియా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.

# షాద్‌నగర్‌కు స్పోర్ట్స్ యూనివర్సిటీతో కొత్త ఆశలు

**- క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలకు చేరాలి**
**- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపు**




**షాద్‌నగర్, అక్టో బర్ 8(ప్రజాజ్యోతి):** యువత క్రీడల్లో ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని, శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతతను పెంపొందించుకోవాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. షాద్‌నగర్ మినీ స్టేడియంలో స్థానిక క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారీ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వయంగా బ్యాటింగ్ చేసి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి టోర్నమెంట్లు దోహదం దతాయని ఎమ్మెల్యే అన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడల్లో రాణించి తమ ప్రాంతానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

**క్రీడా మౌలిక వసతుల కల్పనకు కృషి :** షాద్‌నగర్ నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు తనవంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. క్రీడా రంగానికి అవసరమైన నిధులు కేటాయించేందుకు కృషి చేస్తానని, క్రీడల అభివృద్ధి విషయంలో మాటలకే పరిమితం కాకుండా అవసరమైన చర్యలు చేపడతానని పేర్కొన్నారు.

**ఫ్యూచర్ సిటీలో స్పోర్ట్స్ యూనివర్సిటీ :** ఫ్యూచర్ సిటీలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు కానుందని ఎమ్మెల్యే తెలిపారు. భవిష్యత్తులో హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలు జరిగే అవకాశాలు ఉన్నాయని పేర్కొంటూ, యువ క్రీడాకారులు ఇప్పటి నుంచే క్రమశిక్షణతో సాధన చేసి తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని సూచించారు.

**విజేతకు రూ.70 వేలు.. రన్నరప్‌కు రూ.30 వేలు :** క్రికెట్ టోర్నమెంట్‌లో విజేత జట్టుకు రూ. 70 వేల నగదు బహుమతి, రన్నరప్ జట్టుకు రూ.30 వేల నగదు బహుమతి అందజేయనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో జట్లు పోటీల్లో పాల్గొంటున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూరి బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, క్రీడా క్లబ్ నిర్వాహకులు, మేనేజ్‌మెంట్ సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## టీబీ నిర్మూలనకు ప్రజల భాగస్వామ్యం కీలకం

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. రాజగోపాల్ రావు



**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి) :** టీబీ నిర్మూలనకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయడంతో పాటు ప్రజల భాగస్వామ్యం కీలకమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. రాజగోపాల్ రావు అన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్‌పై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టీబీని ముందస్తుగా గుర్తించి సకాలంలో చికిత్స అందించడం, పోషకాహారం, అవగాహన కార్యక్రమాలపై దృష్టి సారించాలన్నారు. జిల్లా టీబీ అధికారి డా. హిమబిందు మాట్లాడుతూ యాక్టివ్ కేస్ ఫైండింగ్, స్క్రీనింగ్, ఛాతీ ఎక్స్‌రే, నాట్ పరీక్షలు, కాంటాక్ట్ ఇన్వెస్టిగేషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 2025 జనవరి--డిసెంబర్ కాలంలో 163 గ్రామ పంచాయతీలు టీబీ ముక్త్ పంచాయతీలుగా గుర్తింపు పొందాయని అధికారులు తెలిపారు. వీటిలో 4 గోల్డ్, 38 సిల్వర్, 121 బ్రాంజ్ పంచాయతీలు ఉన్నాయి.

టీబీ కార్యక్రమాల పర్యవేక్షణకు మండల స్థాయిలో జీూం బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, రాత్రిపూట చెమటలు వంటి లక్షణాలుంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావుతో పాటు వివిధ శాఖల అధికారులు, ఎన్ సి సి,మై భరత్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## బొడిగె మల్లయ్య గౌడ్ నేత్రాలు సజీవం



**చొప్పదండి, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి):** చొప్పదండి పట్టణంకు చెందిన బొడిగె మల్లయ్య గౌడ్ (70) అనారోగ్యంతో మరణించగా లయన్స్ క్లబ్ సభ్యులు కొల్లూరి జితేందర్ నేత్రదానంపై అవగాహన కల్పించి తన కుమారులు బొడిగె శ్రీనివాస్ గౌడ్, నరేందర్ గౌడ్ అనుమతితో నేత్రాలను ఎల్ వి ప్రసాద్ ఆసుపత్రి టెక్నీషియన్ గాజుల సతీష్ ద్వారా సేకరించి హైదరాబాదులోని ఎల్ వి ప్రసాద్ ఆసుపత్రి కి తరలించారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యుడు కొల్లూరి జితేందర్ మాట్లాడుతూ మల్లయ్య నేత్రాలు ఇద్దరు అంధులకు చూపును ఇస్తాయని, తాను భౌతికంగా మరణించినా నేత్రాలు సజీవంగా ఉంటాయని అన్నారు. పుట్టెడు దుఖంలోనూ ఉదారత చాటిన మృతుడి కుటుంబ సభ్యులను అభినందించారు.

## నూతన ఎస్సైకి సన్మానం



**చొప్పదండి, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి):** చొప్పదండి ఎస్సైగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎన్.రాజ్ కుమార్ ను భారత్ మినీ డోర్ ఆటో అసోసియేషన్ సభ్యులు గురువారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు యామ తిరుపతి, అధ్యక్షుడు పాలూరు ప్రసాద్, ఉపాధ్యక్షుడు రేగుల సతీష్, కోశాధికారి లంక రవి, ప్రధాన కార్యదర్శి పోగుల రమేష్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు డబ్బులు విడుదల చేయాలి



**చొప్పదండి, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి):** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు డబ్బులు విడుదల చేయడంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని చొప్పదండి మండల బి ఆర్ఎస్ నాయకుడు బిసవేణి రాజశేఖర్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని, 5 లక్షల రూపాయల సబ్సిడీ ఇస్తామని కూడా ప్రకటించిందని పేర్కొన్నారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత లబ్ధిదారులకు మూడున్నర లక్షలు మాత్రమే ఇస్తున్నారని అన్నారు. ఒక లక్ష రూపాయలు భార్యాభర్తలకు ఉపాధి పని కింద చూపెడుతున్నారని, మిగతా రు.50,000 జీఎస్టి పేరుతో ఇవ్వడం లేదని ఆరోపించారు. మూడున్నర లక్షలు విడుదల చేయడానికి కూడా చాలా నెలలు గడుస్తున్నవని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం ఇస్తున్న డబ్బు తెచ్చిన అప్పులకు వడ్డీ కట్టడానికే సరిపోతుందని, అసలు కట్టడానికి ఇల్లు విక్రయించే పరిస్థితి ఉందని అన్నారు. లబ్ధిదారులకు ఎటువంటి షరతులు లేకుండా డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## నిరుపేద వైద్యానికి 2 లక్షల సిఎమ్ఆర్ఎఫ్ ఎల్ఓసీ మంజూరు



**ఇల్లంతకుంట అక్టోబర్ 8(ప్రజా జ్యోతి) :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని వెల్జిపురం గ్రామానికి చెందిన కంకణాల లక్ష్మారెడ్డి అనారోగ్యానికి గురై చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఏం ఎల్ ఏ ముఖ్యమంత్రి సహాయనిధి సి ఎమ్ ఆర్ ఎఫ్ ?2,00,000/- (రెండు లక్షల రూపాయలు) ఎల్ ఓ సి మంజూరూ చేయించగా గురువారం రోజు స్థానిక సర్పంచ్ నాయిని నవీన్కుమార్ బాధితునికి అందజేశారు ఈ సందర్భంగా బాధితుడు తనవైద్య

సహాయానికి సహకరించిన మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ కి సర్పంచ్ నాయిని నవీన్ కుమార్, పి ఏ సి ఎస్ డైరెక్టర్ గుండ వెంకన్న, ఉప సర్పంచ్ కంకణాల శ్రావణి నరేష్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థులు



**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి) :** అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు ఎస్జీఎఫ్ జోనల్ స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ప్రత్యేక అభినందన సభ నిర్వహించారు.

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు క్రీడలను వార్షిక ప్రణాళికలో భాగం చేయాలని అన్నారు. ఫుట్‌బాల్ ఆట ద్వారా శారీరక దృఢత్వంతో పాటు ఏకాగ్రత, క్రమశిక్షణ, సమన్వయం, జట్టు భావన, నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. గోదావరిఖనిలోని సింగరేణి స్టేడియంలో ఇటీవల నిర్వహించిన ఎస్జీఎఫ్ జోనల్ స్థాయి ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబరిచిన ఎం. ఆరాధ్య రెడ్డి (9వ తరగతి), డి. సంషిత (8వ తరగతి), ఈ. గ్రేసి (8వ తరగతి), పి. అనుమ్ (10వ తరగతి), ముక్రమ్ (10వ తరగతి), బి. కరన్‌దీప్ (10వ తరగతి), టి. నిశ్చల్ (10వ తరగతి), కే. ఋషికేష్ (9వ తరగతి) రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 12, 13, 14 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని డాక్టర్ నరేందర్ రెడ్డి ఆకాంక్షించారు. ఎంపికైన విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్నారుల్లో క్యాన్సర్‌ను సకాలంలో గుర్తించి, సరైన చికిత్స అందించాలి

చిన్నారుల క్యాన్సర్‌పై అవగాహన అవసరం



**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి) :** చిన్నారుల్లో క్యాన్సర్‌ను సకాలంలో గుర్తించి, సరైన చికిత్స అందిస్తే దాదాపు 80 శాతం వరకు పూర్తిగా నయం చేసే అవకాశం ఉందని యశోద హాస్పిటల్స్ సోమాజిగూడ పీడియాట్రిక్ ఆంకాలజీ, హెమటాలజీ క్లినికల్ డైరెక్టర్, హెచ్‌ఓడీ డాక్టర్ పరిణిత రెడ్డి గుత్తా తెలిపారు. గురువారం కరీంనగర్‌లోని యశోద మెడికల్ సెంటర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పుట్టినప్పటి నుంచి 18 ఏళ్ల వయసు వరకు చిన్నారుల్లో వివిధ రకాల క్యాన్సర్లు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. పెద్దలు, చిన్నారుల్లో వచ్చే క్యాన్సర్ల చికిత్స విధానాల్లో గణనీయమైన తేడా ఉంటుందన్నారు. వ్యాధి స్వభావాన్ని బట్టి శస్త్రచికిత్స, కీమోథెరపీ, రేడియోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, ఇమ్యునోథెరపీ, స్టెమ్ సెల్ ట్రాన్స్‌ప్లాంట్ వంటి ఆధునిక చికిత్సా విధానాలను అందిస్తున్నట్లు వివరించారు. చిన్నారుల్లో నిరంతరం తగ్గని జ్వరం, అసాధారణ రక్తస్రావం, కీళ్ల నొప్పులు, రక్తహీనత, శరీరంలో గంతులు, తగ్గని వాంతులు, కొత్తగా మెల్లకన్ను రావడం, రాత్రివేళల్లో తగ్గని తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. సకాలంలో వ్యాధిని గుర్తించి చికిత్స ప్రారంభిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు.

చిన్నారుల క్యాన్సర్‌పై తల్లిదండ్రుల్లో అవగాహన పెంచే ఉద్దేశంతో నిర్వహిస్తున్న చిల్డ్రన్స్ క్యాన్సర్ అవేర్‌నెస్ కార్యక్రమాల్లో భాగంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు డాక్టర్ పరిణిత రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ సోమాజిగూడ సీనియర్ మేనేజర్లు సుధీర్ రెడ్డి, హరీష్ రెడ్డి పాల్గొన్నారు.

## గరిటె తిప్పి.. విద్యార్థుల సమస్యలు తెలుసుకుని ఎస్సీ బాలుర వసతిగృహంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- వంటగదిలోకి వెళ్లి భోజన తయారీ పరిశీలన
- విద్యార్థులతో ముఖాముఖి





**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి) :** విద్యార్థులకు అందుతున్న వసతులు, భోజన నాణ్యతను తెలుసుకునేందుకు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా స్వయంగా వంటగదిలోకి వెళ్లారు. కరీంనగర్‌లోని కార్ఖానాగడ్డ ఎస్సీ బాలుర కళాశాల వసతిగృహాన్ని గురువారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆమె.. హాస్టల్‌లోని సౌకర్యాలను పరిశీలించడంతో పాటు విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.

వసతిగృహంలోని గదులు, పరిసరాలు, వంటగది, ఇతర సౌకర్యాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. వంటగదిలో భోజనం తయారవుతున్న తీరును స్వయంగా పరిశీలించారు. కూర వండుతున్న సమయంలో గరిటె పట్టుకుని కలియబెట్టడం ప్రత్యేకంగా ఆకట్టుకుంది. భోజనం నాణ్యత, వంటకు ఉపయోగిస్తున్న పదార్థాలు, పరిశుభ్రత తదితర అంశాలను వంట సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భోజనం విషయంలో నాణ్యతతో రాజీ పడకూడదని సూచించారు. వంటగది, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు.

**విద్యార్థులతో ముఖాముఖి :** హాస్టల్‌లోని విద్యార్థులతో కలెక్టర్ నేరుగా మాట్లాడారు. భోజనం, తాగునీరు, వసతి, ఇతర సౌకర్యాలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.

**భవనానికి వెంటనే మరమ్మతులు :** హాస్టల్ భవనం పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్.. అవసరమైన మరమ్మతులను వెంటనే చేపట్టాలని ఆదేశించారు. మరమ్మతులు పూర్తయ్యే వరకు విద్యార్థులను ప్రత్యామ్నాయ వసతి గృహానికి తరలించాలని అధికారులకు సూచించారు.

విద్యార్థుల భద్రతకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వంట సిబ్బందితో కూడా కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ నిర్వహణకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ తనిఖీలో సోషల్ వెల్ఫేర్ డీడీ భాగ్యలక్ష్మి, ఏఎస్‌డబ్ల్యూఓ తిరుపతినాయక్, ఎస్‌డబ్ల్యూఓ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## టిబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో ఎలిగేడు మండలానికి అరుదైన గుర్తింపు



**ఎలిగేడు, అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి) :** టిబీ ముక్త్ భారత్ లో భాగంగా ఎలిగేడు మండలానికి చెందిన ఐదు గ్రామాలు టిబీ రహిత గ్రామాలుగా ఎంపికై, నిర్ధారణ పొందాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రతినిధులకు గురువారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి పవిత్ర చేతుల మీదుగా 2025 గాను ప్రశంస పత్రాలు అందజేశారు.

ఎలిగేడు మండలంలోని నర్సాపూర్, ర్యాకల్ దేవ్ పల్లి, లోకపేట, రాములపల్లి, నారాయణపల్లి గ్రామాలు టిబీ ముక్త్ భారత్ కార్యక్రమం కింద చేపట్టిన చర్యల్లో భాగంగా టిబీ రహిత గ్రామాలుగా గుర్తింపు పొందాయి. గ్రామాల్లో క్షయ వ్యాధి నియంత్రణకు తీసుకున్న చర్యలు, ప్రజల్లో కల్పించిన అవగాహన, అనుమానిత కేసులను గుర్తించడం, పరీక్షలు నిర్వహించడం, అవసరమైన వారికి చికిత్స అందించడం వంటి చర్యల ఫలితంగా ఈ గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా గ్రామాల ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరుల కృషిని అధికారులు అభినందించారు. టిబీ రహిత గ్రామాలుగా గుర్తింపు పొందడం ప్రజారోగ్య పరిరక్షణలో కీలక ముందడుగు అని పేర్కొన్నారు. గ్రామాల్లో క్షయ వ్యాధిపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, వ్యాధి లక్షణాలు ఉన్న వారిని తొలిదశలోనే గుర్తించి పరీక్షలు చేయించడం ద్వారా టిబీని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అధికారులు సూచించారు. ఎలిగేడు మండలంలోని ఐదు గ్రామాలు ఒకేసారి టిబీ రహిత గ్రామాలుగా గుర్తింపు పొందడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ గుర్తింపు భవిష్యత్తులో కూడా గ్రామాలను టిబీ రహితంగా కొనసాగించేందుకు మరింత బాధ్యతను పెంచుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి నిస్సి క్రిస్టియన సర్పంచులు, పల్లెర్ల వెంకటేష్ గౌడ్, ర్యాకల్ దేవ్ పల్లి సర్పంచ్ మద్దెల రమాదేవి సంపత్, రంగులత శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## టీబీ రహిత గ్రామంగా గోపాలపల్లి ఎంపిక



**ముస్తాబాద్, అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి) :** టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని గోపాలపల్లి గ్రామం టీబీ రహిత గ్రామంగా ఎంపికైంది. పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పరిధిలో నామాపూర్ సబ్ సెంటర్ లో నిర్వహించిన ఆరోగ్య కార్యక్రమాల ద్వారా గ్రామంలో టీబీ వ్యాధిగ్రస్తులు లేని గ్రామంగా గోపాలపల్లి గుర్తింపు పొందింది.

టీబీ వ్యాధి నిర్మూలనలో భాగంగా ఆరోగ్య సిబ్బంది గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు అనుమానితులను గుర్తించి పరీక్షలు నిర్వహించారు. టీబీ లక్షణాలు ఉన్నవారికి వైద్య పరీక్షలు చేయించడం, వ్యాధి నిర్ధారణ అయితే సకాలంలో చికిత్స అందించడం వంటి చర్యలు చేపట్టారు. ప్రజలకు టీబీ వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, చికిత్స ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.

ఈ కృషి ఫలితంగా గోపాలపల్లి గ్రామం టీబీ రహిత గ్రామంగా ఎంపిక కావడం పట్ల గ్రామ ప్రజలు, ఆరోగ్య సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా గురువారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా గోపాలపల్లి గ్రామానికి సంబంధించిన అవార్డును ఏఎన్ఎం జలేంద్ర (సిస్టర్) అందుకున్నారు. గోపాలపల్లి గ్రామం టీబీ రహిత గ్రామంగా ఎంపిక కావడంలో సహకరించిన వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలను పలువురు అభినందించారు. భవిష్యత్తులో కూడా గ్రామంలో టీబీ వ్యాధి నివారణకు ప్రజలు, ఆరోగ్య శాఖ సమన్వయంతో మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.

## వైద్యశాఖ ఉద్యోగాలకు భారీ పోటీ

- 40 పోస్టులకు 2,454 దరఖాస్తులు
- స్టాఫ్‌నర్స్, ఏఎన్‌ఎం, ఎంఎల్‌హెచ్‌పీ, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకు వందల సంఖ్యలో పోటీ
- గైనకాలజీ డాక్టర్ పోస్టులకు నిల్..!




**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 8, ప్రజాజ్యోతి :** పెద్దపల్లి జిల్లాలో వైద్యశాఖలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టుల భర్తీకి భారీ స్పందన లభించింది. ఎనిమిది విభాగాల్లోని 40 పోస్టులకు ఏకంగా 2,454 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ముఖ్యంగా స్టాఫ్‌నర్స్, ఏఎన్‌ఎం, ఎంఎల్‌హెచ్‌పీ, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకు భారీగా దరఖాస్తులు రావడంతో పోటీ తీవ్రంగా నెలకొంది.

స్టాఫ్‌నర్స్ 15 పోస్టులకు 920 మంది, ఏఎన్‌ఎం 3 పోస్టులకు 492 మంది, ఎంఎల్‌హెచ్‌పీ 8 పోస్టులకు 416 మంది, ల్యాబ్ టెక్నీషియన్ 8 పోస్టులకు 416 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఎస్‌టీఎల్‌ఎస్ రెండు పోస్టులకు 55 మంది, ఫార్మసిస్ట్ ఒక పోస్టుకు 149 మంది, పాథాలజిస్ట్ ఒక పోస్టుకు ఆరుగురు దరఖాస్తు చేసుకున్నారు. మరోవైపు రెండు గైనకాలజీ డాక్టర్ పోస్టులకు ఒక్క దరఖాస్తు కూడా రాకపోవడం చర్చనీయాంశంగా మారింది.

ఈ పోస్టులకు ఆయా విభాగాలను బట్టి విద్యార్హతలు, సంబంధిత వృత్తిపరమైన అర్హతలు, రిజిస్ట్రేషన్ తదితర నిబంధనలు వర్తిస్తాయి. స్టాఫ్‌నర్స్ పోస్టులకు నర్సింగ్ అర్హత, ఏఎన్‌ఎం పోస్టులకు సంబంధిత ఏఎన్‌ఎం శిక్షణ, ఎంఎల్‌హెచ్‌పీ పోస్టులకు సంబంధిత వైద్య విద్యార్హత, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకు సంబంధిత ప్రయోగశాల సాంకేతిక విద్యార్హత అవసరంగా నోటిఫికేషన్‌లో పేర్కొన్నట్లు సమాచారం. మిగిలిన పోస్టులకు కూడా ఆయా విభాగాలకు సంబంధించిన ప్రత్యేక విద్యార్హతలు, రిజిస్ట్రేషన్ నిబంధనలు వర్తిస్తాయి. ఖాళీల భర్తీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర తెలిపారు. దరఖాస్తుల పరిశీలనకు కమిటీ ఏర్పాటు చేసి, అనంతరం జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా ఉన్న కమిటీ ఆధ్వర్యంలో ఎంపిక ప్రక్రియ పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

## డిజిటల్ సాంకేతికతతో బోధన మరింత ప్రభావవంతం

ఖాన్ అకాడమీ వనరులను సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 8, ప్రజాజ్యోతి :** డిజిటల్ సాంకేతికతను తరగతి గది బోధనతో అనుసంధానం చేసి విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపర్చాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు.

పెద్దపల్లి జిల్లాలోని మదర్ థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న డిజిటల్ అక్షరాస్యత శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణలోని అంశాలను ఉపాధ్యాయులు క్షుణ్ణంగా అవగాహన చేసుకొని పాఠశాల స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. ఖాన్ అకాడమీ అందిస్తున్న డిజిటల్ వనరులను సద్వినియోగం చేసుకొని విద్యార్థుల్లో ముఖ్యంగా గణిత నైపుణ్యాలను పెంపొందించాలని సూచించారు. ప్రతి విద్యార్థి నిర్దేశిత అభ్యసన ఫలితాలను సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారి అభ్యసన పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.

విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా డిజిటల్ సాధనాలను వినియోగించడం ద్వారా బోధనను మరింత ప్రభావవంతంగా నిర్వహించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. శిక్షణ ద్వారా పొందిన జ్ఞానాన్ని విద్యార్థుల అభ్యసనలో ప్రత్యక్షంగా ఉపయోగపడేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంఓ డాక్టర్ పి.ఎం. షేక్ పాల్గొని శిక్షణ అంశాలపై ఉపాధ్యాయులకు మార్గదర్శకత్వం అందించారు. జిల్లాలోని 14 మండలాలకు చెందిన గణిత ఉపాధ్యాయులు శిక్షణలో పాల్గొన్నారు. విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు హాజరయ్యారు.

## ఆటో డ్రైవర్‌కు కృత్రిమ కాలు కోసం ఆర్థిక సహాయం

గాయత్రి విద్యాసంస్థల అధినేత శ్రీనివాస్ చేయూత



**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 8, ప్రజాజ్యోతి :** అనారో గ్యంతో కుడికాలు కోల్పోయిన ఆటో డ్రైవర్‌కు కృత్రిమ కాలు ఏర్పాటుకు లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఎలైట్ ఆధ్వర్యంలో రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ పర్సనలైజ్డ్ సర్వీస్ డే సందర్భంగా గురువా రం నిర్వహించిన సేవా కార్యక్రమంలో శాంతినగర్‌కు చెందిన అరికెళ్ల రాములుకు గాయత్రీ విద్యాసంస్థల చైర్మన్, లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఎలైట్ చార్టర్డ్ ప్రెసిడెంట్ అల్లెంకి శ్రీనివాస్ ఈ మొత్తాన్ని అందజేశారు. ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న రాములు అనారోగ్య కారణంగా కుడికాలును మోకాలి కింది భాగం వరకు కోల్పోయారు. రోజువారీ కార్యకలాపాలు, ఉపాధి కొనసాగించేందుకు కృత్రిమ కాలు అవసరం కావడంతో క్లబ్‌ను ఆశ్రయించారు. స్పందించిన శ్రీనివాస్ తన వంతు సహాయంగా రూ.5 వేలు అందించారు. అవసరంలో ఉన్న వారికి చేయూతనివ్వడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఈ సందర్భంగా ఆయన అన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఎలైట్ సభ్యులు పాల్గొన్నారు.

## ఖాబ్రస్తాన్ స్థల సమస్యను
# త్వరలో పరిష్కరిస్తా: జిల్లా కలెక్టర్ దివాకర్





**సత్తుపల్లి అక్టోబర్08(ప్రజా జ్యోతి)** పట్టణంలోని వేంసూరు రోడ్డులో నీలాద్రి అర్బన్ పార్క్ సమీపంలో ఉన్న ఖాబ్రస్తాన్ స్థల సమస్యను త్వరలో పరిష్కరిస్తామని ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ ఐఏఎస్ గురువారం హామీ ఇచ్చారు. ఎన్నో సంవత్సరాలుగా ఫారెస్ట్ అధికారులకు, ముస్లిం సమాజానికి మధ్య వివాదంగా కొనసాగుతున్న ఖాబ్రస్తాన్ భూమి సమస్యను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ ఐఏఎస్ దృష్టికి తీసుకెళ్లి, సమస్యను పూర్తిగా వివరించారు. అనంతరం కలెక్టర్ దివాకర్, డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ తో కలిసి ఖాబ్రస్తాన్ స్థలాన్ని పరిశీలించారు. సమస్యను పరిశీలించిన కలెక్టర్, సంబంధిత అధికారులతో చర్చించి త్వరలోనే సమస్యకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ అజయ్ యాదవ్, తాసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు, ఫారెస్ట్ అధికారులతో పాటు వివిధ శాఖల అధికారులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి కుటుంబానికి యస్‌బిఐటి ఆర్థిక చేయూత



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** యస్.బి.ఐ.టి. కళాశాలకు చెందిన పొనుగంటి శ్రీకాంత్ ఆకస్మిక మృతి పట్ల కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ఆర్థిక సహాయంగా రూరెండు లక్షలు కుటుంబ సభ్యులకు గురువారం అందజేసినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ద్వితీయ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఏఐ అండ్ ఎం.ఎల్) విద్యార్థి అయిన పి. శ్రీకాంత్ గత సంవత్సరం నవంబర్‌లో రోడ్ యాక్సిడెంట్‌కు గురై మృతి చెందడం తమను తీవ్రంగా కలిచి వేసిందని, తల్లి దండ్రులకు ఆర్థిక స్వావలంభన నిమిత్తం తమ కళాశాల తరుపున ఈ ఆర్థిక సహాయం అందించినట్లు తద్వార మృతుడి కుటుంబానికి తమ కళాశాల భరోసాను అందించగలదని కృష్ణ ఆశించారు. గత మూడు సంవత్సరాలుగా తమ కళాశాలలోని విద్యార్థుల ఒంటరి తల్లి లేదా తండ్రి, విద్యార్థుల ఆకస్మిక మృతి వంటి కారణాల వలన కుటుంబం అస్తవ్యస్తం కాకుండ కళాశాల తరుపున ఆదుకునే సదుద్దేశంతో రెండు లక్షల రూపాయలు అందజేసే కార్యక్రమాన్ని ప్రారంబించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. ఖమ్మం జిల్లా వరద బీభత్సంలో నాయకన్‌గూడెంకు చెందిన విద్యార్థి తల్లి దండ్రులను కోల్పోడం, తండ్రిని కోల్పోయిన విద్యార్థి వంటి పరిస్థితులలో ఇటువంటి సహాయాన్ని గతంలో అందించినట్లు కళాశాల వైస్‌ఛైర్మన్ కె. శ్రీచైతన్య గుర్తుచేశారు. ఏదైనా ప్రకృతి వైపరీత్యాలు, విపత్తుల వల్ల ప్రమాదవశాత్తు తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులకు తమ కళాశాల అండగా ఉంటుందని, ఆర్ధంతరంగా విద్యకు ఆటంకం కలగకూడదనే సదుద్దేశంతో ఈ పథకాన్ని అవలంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా జి. రాజ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి తండ్రి పొనుగంటి శ్రీనుకు గురువారం కళాశాలలో రెండు లక్షల రూపాయల చెక్‌ను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 11 కేవీ హెచ్‌టీ విద్యుత్ కనెక్షన్లకు ఏకరీతి సర్వీస్ లైన్ ఛార్జీలు

- వినియోగదారులకు మరింత పారదర్శకత, స్పష్టత, వేగవంతమైన సేవలు ఎస్‌ఈ





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి 11 కేవీ స్థాయిలో అర్హత కలిగిన హై టెన్షన్ (఍) విద్యుత్ కనెక్షన్లు, అదనపు లోడ్లకు ఏకరీతి సర్వీస్ లైన్ ఛార్జీలను అమలు చేసే విధానం అందుబాటులోకి తీసుకొచ్చిందని ఖమ్మం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ శ్రీఇనుగుర్తి శ్రీనివాసాచారి తెలిపారు. లైసెన్స్ డ్యూటీ ఫర్ సప్లై అఫ్ ఎలక్ట్రిసిటీ ఆన్ రిక్వెస్ట్ నిబంధనలకు చేసిన మూడవ సవరణగా రెగ్యులేషన్ నం. 07 ఆఫ్ 2026ను టిజి ఈఆర్సీ జారీ చేసిందన్నారు. ఈ సవరణ ద్వారా అర్హత కలిగిన 11 కేవీ హెచ్టి వినియోగదారులకు సర్వీస్ లైన్ ఛార్జీల విషయంలో స్పష్టమైన, ఏకరీతి విధానం ద్వారా మెరుగైన సేవలు అందుతాయని అన్నారు. పారదర్శకత, జవాబుదారీతనం, సామర్థ్యం, వినియోగదారుల కేంద్రిత సేవలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగదారులకు సులభతరమైన, వేగవంతమైన విద్యుత్ సేవలు అందించే దిశగా నిరంతరం చర్యలు చేపడుతోంది.

**వినియోగదారులకు మరింత స్పష్టత**

కొత్త నిబంధనల ప్రకారం,ఇప్పటికే ఉన్న 11 కేవీ విద్యుదీకరించిన కామన్ ఫీడర్ నుంచి ఓవర్‌హెడ్ లైన్ ద్వారా 1 కిలోమీటర్ పరిధిలో ఉన్న 11 కేవీ హెచ్టి కొత్త కనెక్షన్లు, అదనపు లోడ్లకుసరఫరా కల్పించుటకు ప్రతి కె వి ఏ కాంట్రాక్టెడ్ డిమాండ్‌కు రూ 4,078 సర్వీస్ లైన్ ఛార్జీ వర్తిస్తుందన్నారు. దీంతో అర్హత కలిగిన వినియోగదారులకు సర్వీస్ లైన్ వ్యయంపై ముందుగానే స్పష్టత లభించడంతో పాటు,దరఖాస్తుల పరిశీలన,ప్రాసెసింగ్‌లో మరింత ఏకరూపత ఏర్పడుతుందని వివరించారు. గతంలో 11 కేవీ స్థాయిలో స్థల పరిశీలన, సాంకేతిక అంచనాల ఆధారంగా సర్వీస్ లైన్ వ్యయాన్ని నిర్ణయించాల్సి ఉండేదని, కొత్త విధానం అమలుతో అర్హత కలిగిన సర్వీసులలో అంచనాలపై ఆధారపడే అవసరం తగ్గి,దరఖాస్తుల ప్రాసెసింగ్ మరింత సరళంగా, వేగవంతంగా జరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నార.

**పారిశ్రామిక,వాణిజ్య రంగాలకు ప్రయోజనం**

ఈ విధానం వల్ల పారిశ్రామిక, వాణిజ్య, ఐటీ తదితర రంగాల్లో కొత్త విద్యుత్ కనెక్షన్లు లేదా అదనపు లోడ్ల కోసం దరఖాస్తు చేసే అర్హత కలిగిన వినియోగదారులకు వ్యయంపై ముందస్తు స్పష్టత ఏర్పడుతుందని వివరించారు. విద్యుత్ కనెక్షన్ల మంజూరు ప్రక్రియలో పారదర్శకత, సమయపాలన పెరగడం ద్వారా వ్యాపారాలు, పరిశ్రమలకు అవసరమైన విద్యుత్ మౌలిక సదుపాయాల కల్పన మరింత సులభతరం కావడంతో పాటు పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని మరింత బలోపేతం చేయడానికి ఏకరీతి సర్వీస్ లైన్ ఛార్జీలు ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా విద్యుత్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంతో పాటు వినియోగదారులకు మరింత పారదర్శకమైన,సమర్థవంతమైన,సులభతరమైన సేవలు అందించడమే లక్ష్యంగా ఆధునిక సాంకేతికత, వేగవంతమైన సేవల ద్వారా నాణ్యమైన విద్యుత్ సేవలను అందించేందుకు ఎస్‌ఈ తెలిపారు.

# గిన్నిస్ రికార్డు అచీవర్ అబ్దుల్ నుమాన్‌కు ఘన సన్మానం

**కొత్తగూడెం కలెక్టరేట్, పాల్వంచ /అక్టోబర్ 8 ,(ప్రజా జ్యోతి)** కరాటేలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించిన అబ్దుల్ నుమాన్‌ను టీఆర్‌వీకేఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు, గురువారం స్థానిక కేటీపీఎస్ హెచ్-58లోని టీఆర్‌వీకే ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నుమాన్‌ను పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా నుమాన్ తండ్రి, కేటీపీఎస్‌లో



ఆర్టిజన్‌గా పనిచేస్తున్న అబ్దుల్ రెహమాన్‌ను కూడా అభినందించారు. అదేవిధంగా నుమాన్‌కు కరాటేలో శిక్షణ ఇస్తున్న నవోదయ కరాటే ఇన్‌స్టిట్యూట్ మాస్టర్ రాంబాబును, ఆయన విద్యాభ్యాసం చేస్తున్న లిటిల్ ఫ్లవర్ స్కూల్ యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా టీఆర్‌వీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్, జెన్‌కో సెక్రటరీ ముత్యాల రాంబాబు, తోపాటు కేటీపీఎస్ 5, 6, 7 దశల నాయకులు, జెన్‌కో, టీఆర్‌వీకేఎస్ రాష్ట్ర, బ్రాంచ్ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ నుమాన్ సాధించిన విజయం తెలంగాణ రాష్ట్రంతో పాటు టీఎస్ జెన్‌కోకు గర్వకారణమని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రానికి, సంస్థకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



# సింగరేణి పివిఎన్‌ఆర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించండి

- జీఎంకు వినతిపత్రం అందజేసిన ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు



**సత్తుపల్లి అక్టోబర్ 08(ప్రజా జ్యోతి)** సెక్రటరీ జనరల్, మినిమం వేజ్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్ సూచన మేరకు, సత్తుపల్లి ఏరియాలోని సింగరేణి పీవీ నరసింహారావు కాలనీలో కార్మికులు, ఉద్యోగులు, వారి కుటుంబాల సౌకర్యార్థం మౌలిక వసతులు, క్రీడా సౌకర్యాలు, భద్రతా సదుపాయాలు కల్పించడంతో పాటు,పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ వెంకటాచారికి ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధి, భద్రత మరియు సంక్షేమానికి సంబంధించి కింది సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

**క్రీడా మైదానం ఏర్పాటు**

కార్మికులు, ఉద్యోగులు మరియు వారి పిల్లల కోసం ప్రత్యేక క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేయాలని,ఎండి క్వార్టర్స్‌లో పార్కింగ్ షెడ్, పీవీ నరసింహారావు కాలనీలోని ఎండి క్వార్టర్స్‌లో ఉన్న పార్కింగ్ సమస్యను పరిష్కరించేందుకు భవనాల మధ్య ఖాళీ స్థలంలో రేకుల షెడ్ ఏర్పాటు చేసి పార్కింగ్ సౌకర్యం కల్పించాలని, వాకింగ్ పాత్‌ఉద్యోగులు, కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని కాలనీలో వాకింగ్ పాత్ కల్పించాలని, ఓపెన్ జిమ్ కాలనీలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసి ఉద్యోగులు, కార్మికులు వారి కుటుంబ సభ్యులకు అందుబాటులోకి తీసుకురావాలని,సీసీ కెమెరాల ప్రస్తుతం ఉన్న సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి, అవసరమైన ప్రాంతాల్లో కొత్త హై-మెగాపిక్సల్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేపించాలని, ముఖ్యంగా నిర్మానుష్య ప్రాంతాలు, బ్లైండ్ స్పాట్స్, కాలనీ ప్రవేశ ద్వారాల వద్ద అదనపు కెమెరాలు ఏర్పాటు చేయాలి. సెక్యూరిటీ గార్డుల కాలనీలో తగినంత భద్రతా సిబ్బంది లేకపోవడంతో రాత్రి వేళల్లో భద్రతా సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున, తగిన సంఖ్యలో సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు,కమ్యూనిటీ హాల్‌నుకాలనీలోని కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించినప్పటికీ కార్మికులు, ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదని, వెంటనే వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఇండోర్ స్టేడియంలో సింథటిక్ కోర్టు ఇండోర్ స్టేడియంలో సింథటిక్ కోర్టును ఏర్పాటు చేసి క్రీడాకారులు, కార్మికులు మరియు ఉద్యోగులకు అందుబాటులోకి తీసుకురావాలి.

**స్విమ్మింగ్ పూల్ పూర్తి చేయాలి:**

కాలనీలో నిర్మాణంలో ఉన్న స్విమ్మింగ్ పూల్ పనులను వెంటనే పూర్తి చేసి కార్మికులు, ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులకు అందుబాటులోకి తీసుకురావాలని, కాంపౌండ్ వాల్, సోలార్ ఫెన్సింగ్ కాలనీ చుట్టూ ఉన్న కాంపౌండ్ వాల్ ఎత్తును పెంచడంతో పాటు భద్రతను మరింత బలోపేతం చేసేందుకు సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి. పొదలు, చెట్లను తొలగించి కాలనీ పరిసర ప్రాంతాల్లో చెట్లు, పొదలు అధికంగా పెరగడంతో పాములు, ఇతర విషపురుగులు సంచరించే అవకాశం ఉన్నందున, పెరిగిన పొదలు, చెట్లను తొలగించి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలి. కార్మికులు, ఉద్యోగులు మరియు వారి కుటుంబాల భద్రత, ఆరోగ్యం, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పై సమస్యలను తక్షణమే పరిష్కరించి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని వినతిపత్రంలో విన్నవించారు. వినతిపత్రంపై సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ వెంకటాచారి సానుకూలంగా స్పందిస్తూ, సమస్యలను పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ మురళీకృష్ణ, జేవీఆర్ పిట్ సెక్రటరీ సీతారామరాజు, కిష్టారం పిట్ సెక్రటరీ షణ్ముఖాచారి, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ శ్రీధర్, ఇక్బాల్, అశోక్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# యాసంగిలో తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- సూపర్ ఎల్‌నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం గణనీయంగా తగ్గిన భూగర్భ జలాలు
- ప్రాజెక్టులు, చెరువుల్లో పరిమిత నీటి నిల్వలు త్రాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలి
- కాలువల ద్వారా యాసంగి సాగుకు నీటి విడుదలకు అవకాశం లేదు
- వరి వంటి అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలి
- బోరుబావుల్లోనూ తగ్గిన నీటి లభ్యత నీటి పొదుపు పద్ధతులు పాటించాలి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** యాసంగి సీజన్‌లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల ప్రణాళికను ముందుగానే సిద్ధం చేసుకోవాలని, అధిక నీటి అవసరమయ్యే వరి వంటి పంటలకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సూపర్ ఎల్‌నినో పరిస్థితుల ప్రభావంతో ఖమ్మం జిల్లాలో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైందని, ఫలితంగా గత ఏడాదితో పోలిస్తే భూగర్భ జలమట్టాలు గణనీయంగా తగ్గిపోయాయని తెలిపారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపిక జిల్లాలో ఈ ఏడాది వర్షపాతం లోటుగా నమోదవడంతో పాటు ప్రధాన, మధ్య తరహా ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు ఆశించిన స్థాయిలో నిండలేదని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటి నిల్వలు పరిమితంగా ఉన్నందున యాసంగిలో సాగునీటి అవసరాలను తీర్చడం సవాలుగా మారే పరిస్థితి ఉందన్నారు. రైతులు తమ వద్ద అందుబాటులో ఉన్న నీటి వనరులను ముందుగానే అంచనా వేసుకుని, ఆ నీటికి అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. కాలువ నీటిపై ఆధారపడి పంటలు సాగు చేయవద్దు ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు చాలా తక్కువగా ఉన్నందున యాసంగి పంటలకు కాలువల ద్వారా సాగునీరు విడుదల చేసే అవకాశం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. కాలువ నీరు వస్తుందనే అంచనాతో అధిక నీటి అవసరమయ్యే పంటలను సాగు చేసి చివరి దశలో నీటి కొరతను ఎదుర్కొనే పరిస్థితి రాకుండా రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న పరిమిత నీటి నిల్వలను భవిష్యత్తులో త్రాగునీటి అవసరాలకు వినియోగించాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ఇప్పటి నుంచే నీటి వనరులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలకు ప్రాధాన్యత యాసంగిలో అధిక నీటి అవసరమయ్యే వరి పంట సాగును రైతులు సాధ్యమైనంత వరకు తగ్గించాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా బోరుబావుల నీటిపై ఆధారపడి విస్తృతంగా వరి సాగు చేయడం వల్ల భూగర్భ జలాలపై మరింత ఒత్తిడి ఏర్పడే అవకాశం ఉందన్నారు. వరి స్థానంలో తక్కువ నీటితో సాగయ్యే పప్పుధాన్యాలు,పొద్దుతిరుగుడు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. కంది,పెసర,మినుము,శనగ,పొద్దుతిరుగుడు ,నువ్వులు వంటి పంటలను ప్రాంతాలనుకూలంగా, నేల స్వభావం, నీటి లభ్యతకు అనుగుణంగా ఎంచుకోవాలని తెలిపారు. పంటల ఎంపికలో నీటి లభ్యతను అంచనా వేసుకోవాలి. రైతులు యాసంగి పంటలను ఎంపిక చేసుకునే సమయంలో తమ పొలానికి అందుబాటులో ఉన్న నీటి వనరు, బోరు బావి సామర్థ్యం, నీటి నిల్వలు, పంట కాల వ్యవధి, నేల స్వభావం, మార్కెట్‌లో డిమాండ్, తదితర అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పంట పూర్తయ్యే వరకు అవసరమయ్యే నీటి పరిమాణాన్ని ముందుగానే అంచనా వేసుకోకుండా అధిక నీటి అవసరమయ్యే పంటలను సాగు చేయవద్దని తెలిపారు. భూగర్భ జలాలను సంరక్షించుకోవాలి. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది బోరు బావుల్లో నీటి లభ్యత కూడా గణనీయంగా తగ్గిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇప్పటికే తక్కువగా ఉన్న భూగర్భ జలాలను అధికంగా తోడటం వల్ల వేసవి కాలంలో త్రాగునీటి అవసరాలకు కూడా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. బోరుబావుల నీటిని విచక్షణారహితంగా వినియోగించకుండా, పంటలకు అవసరమైన మేరకే నీటిని వినియోగించాలని రైతులకు సూచించారు. నీటి వృథాను అరికట్టి, అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. సూక్ష్మ నీటిపారుదల పద్ధతులను వినియోగించాలి. తక్కువ నీటితో అధిక ప్రయోజనం పొందేందుకు డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ నీటిపారుదల పద్ధతులను రైతులు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. పొలాల్లో నీటి వృథాను తగ్గించే పద్ధతులను పాటించాలని, అవసరమైన మేరకు మాత్రమే నీటిని అందించాలని తెలిపారు.

**పంటల మార్పిడితో నేల ఆరోగ్యం, నీటి సంరక్షణ**

పప్పుధాన్యాలు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు పంటల మార్పిడి ద్వారా నేల ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. పంటల వైవిధ్యాన్ని పెంచడం ద్వారా ఒకే పంటపై ఆధారపడే పరిస్థితిని తగ్గించవచ్చన్నారు. రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలి. యాసంగిలో తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల వారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. రైతు వేదికలు, గ్రామ సభలు, రైతు సమావేశాల ద్వారా నీటి లభ్యత, పంటల ఎంపిక,ప్రత్యామ్నాయ పంటల సాగు,నీటి పొదుపు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. మండలాల వారీగా నీటి లభ్యతను అంచనా వేసి, దానికి అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులతో సమన్వయం చేసుకుంటూ ప్రతి గ్రామంలో తక్కువ నీటి అవసరమయ్యే పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.

**త్రాగునీటికి అత్యధిక ప్రాధాన్యత**

ప్రస్తుతం అందుబాటులో ఉన్న పరిమిత నీటి వనరులను భవిష్యత్తులో త్రాగునీటి అవసరాలకు కూడా వినియోగించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ఇప్పటి నుంచే నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వ్యవసాయంతో పాటు ప్రజల త్రాగునీటి అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకుని నీటి వినియోగంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. రైతులు వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలి. యాసంగి సీజన్‌లో రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ తమ పొలాలకు, నీటి లభ్యతకు అనుగుణమైన పంటలను ఎంచుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. అధిక నీటి అవసరమయ్యే వరి వంటి పంటలపై ఆధారపడకుండా పప్పు ధాన్యాలు, పొద్దుతిరుగుడు వంటి తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి నీటి చుక్కను సంరక్షిస్తూ, భవిష్యత్తులో సాగునీరు, త్రాగునీటి కొరత తీవ్రతరం కాకుండా రైతులు,ప్రజలు,సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆషా స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం: కలెక్టర్ దివాకర్ టిఎస్

- స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలను ఆవిష్కరించిన కలెక్టర్

**సత్తుపల్లి అక్టోబర్08(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలను అందుబాటులోకి తీసుకువచ్చారు. గురువారం సత్తుపల్లి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సమక్షంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్, ఐఏఎస్ చేతుల మీదుగా స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలను ఆవిష్కరించారు. అనంతరం





ఆయన మాట్లాడుతూ ఈ పుస్తకాలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో ఆంగ్ల భాషపై అవగాహన, మాట్లాడే నైపుణ్యం పెంపొందించేందుకు ఎంతగానో ఆయన పేర్కొన్నారు. ఆశ స్వచ్ఛంద సంస్థ చేసే కార్యక్రమాలు ఎందరికో ఉపయోగపడుతున్నాయని, వారి సేవలను కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే చిన్నారులకు ఇంగ్లీష్ కోసం ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, వార్డు కౌన్సిలర్లు, కార్యకర్తలు, ప్రైవేటు విద్యాసంస్థలు యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపేట ప్రయాణికుల నరకయాతన..

### పటాన్‌చెరు వరకు ప్రత్యేక బస్సులు నడపాలని డిమాండ్!

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా సదాశివపేట ప్రజలు తీవ్ర ప్రయాణ ప్రాంగణ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సదాశివపేట నుంచి పటాన్‌చెరు వైపు వెళ్లే ఆర్టీసీ బస్సుల సంఖ్య సరిపోక నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. హైదరాబాద్





వెళ్లాలంటే గంటల తరబడి వేచి చూడటమే కాకుండా, నిలబడి నడుము విరగ్గొట్టుకుని ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది.
జహీరాబాద్, బీదర్, కర్ణాటక ప్రాంతాల నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులన్నీ సదాశివపేట బస్టాండ్‌కు చేరుకునేసరికే ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి. దాంతో సదాశివ పేట నుంచి పటాన్‌చెరు, హైదరాబాద్ వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, దినసరి కార్మికులు బస్సుల్లోకి ఎక్కడానికే ఇబ్బంది పడుతున్నారు. స్థానికంగా సదాశివపేట నుంచి పటాన్‌చెరు వరకు ప్రత్యేకంగా స్పెషల్ ఆర్టీసీ బస్సులు నడపాలని, ఆర్టీసీ యాజమాన్యం వెంటనే స్పందించి ప్రజల రవాణా ఇబ్బందులను తీర్చాలని సదాశివ పేట ప్రజలు, ప్రయాణికులు తీవ్రస్థాయిలో డిమాండ్ చేస్తున్నారు.

## జూరాల కాలువకు నీరొదిలిన రైతులపై కేసు

మొదటిపేజీ తరువాయి..

యూనిట్‌లోకి అనుమతి లేకుండా చొరబడి లెఫ్ట్ కెనాల్ గేట్లను బలవంతంగా ఎత్తి, నీటిని విడుదల చేయడంతో దాని స్క్రూరాడ్లు వంగిపోయినట్లు తెలిపారు. ప్రజా ఆస్తులను ధ్వంసం చేసినందుకు కారకులపై తగిన చర్యలు తీసుకోవాలని డీఈఈ తన ఫిర్యాదులో వెల్లడించారు. ఈ మేరకు ప్రాపర్టీ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు అమరచింత ఎస్సై పార్వతి తెలిపారు. అలాగే జూరాల ప్రాజెక్టు నుంచి నీరు వదలాలంటూ సెప్టెంబర్ 21న నిరసన చేపట్టిన బీఆర్ఎస్, బీజేపీ నేతల పైన కూడా కేసులు నమోదయ్యాయి. మరోవైపు తెలంగాణలో జూరాల సాగునీటి అంశం మరోసారి తీవ్ర రాజకీయ వివాదానికి దారితీసింది. సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయంటూ జూరాల ప్రాజెక్టు వద్ద ఆందోళనకు దిగిన రైతులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. వనపర్తి జిల్లా పరిధిలోని జూరాల కాలువకు నీటిని విడుదల చేసుకున్న 14 మంది రైతులపై కేసులు నమోదైనట్లు అమరచింత ఎస్సై స్వాతి వెల్లడించారు. ప్రాజెక్టు ఇరిగేషన్ డీఈ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. రైతులపై కేసులు నమోదు చేయడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. పంటలు ఎండిపోతుంటే సాగునీటి కోసం ఆందోళన చేసిన రైతులపై కేసులు పెట్టడం సరికాదని విమర్శించారు. రైతులపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని ఆరోపిస్తూ రైతులు, వివిధ పార్టీల నాయకులు జూరాల ప్రాజెక్టు వద్ద ఆందోళన చేపట్టారు. అధికారులను నీటిని విడుదల చేయాలని కోరినా స్పందన లేకపోవడంతో సెప్టెంబర్ 19వ తేదీన సాయంత్రం కొందరు రైతులు స్వయంగా గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసుకున్నారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 19, 20వ తేదీల్లో జరిగిన ఆందోళనలకు సంబంధించి కేసులు నమోదు అయ్యాయి. జూరాల నుంచి సాగునీరు విడుదల చేయాలని సెప్టెంబర్ 21వ తేదీన జమ్మిచేడు వద్ద ధర్నా చేసిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులపైనా కేసులు నమోదు చేశారు. రైతులపై కేసులు నమోదు చేయడంపై హరీశ్‌రావు తన ఎక్స్ అకౌంట్ ద్వారా స్పందించారు. కళ్ల ముందే పంటలు ఎండిపోతుంటే వాటిని కాపాడుకునేందుకు



జూరాల నీటిని విడుదల చేయాలని ఆందోళన చేసిన రైతులపై కేసులు పెట్టడం అత్యంత హేయమైన చర్య అని విమర్శించారు. 'కళ్ల ముందే ఎండుతున్న పంటలకు జూరాల నీటిని విడుదల చేయాలని ఆందోళన బాట పట్టిన రైతులపై కేసులు నమోదు చేయడం అత్యంత హేయమైన చర్య' అని హరీశ్‌రావు ట్వీట్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో రైతుల చేతులకు బేడీలు వేయడం, పోలీస్ స్టేషన్లలో కేసులు పెట్టడం పరిపాటిగా మారిందని హరీశ్ రావు ఆరోపించారు. నీళు అందక పంటలు ఎండిపోతుంటే కడుపు మండిన రైతులు రోడ్డెక్కి ప్రశ్నిస్తే వారిపై కేసులు ఎలా పెడతారని ఆయన నిలదీశారు. జూరాల నీటిని విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని హరీశ్‌రావు ఆరోపించారు. ఇంజినీర్లతో రైతులపై కేసులు పెట్టించడం ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని విమర్శించారు. కృష్ణా నదిలో నీటి ప్రవాహాలు ఉన్న సమయంలో నీటిని లిఫ్ట్ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని హరీశ్‌రావు ఆరోపించారు. నీటిని సద్వినియోగం చేసుకోకుండా వదిలేయడం వల్ల తెలంగాణకు నష్టం జరిగిందని ఆయన అన్నారు. 'తప్పు ప్రభుత్వం చేస్తే శిక్ష రైతులు అనుభవించాలా?' అని హరీశ్‌రావు ప్రశ్నించారు. సాగునీరు, విద్యుత్ సమస్యలపై రైతులు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు. వారి సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం కేసులు పెట్టడం సరికాదన్నారు. 'ఇది ప్రజా పాలననా.. లేక ప్రజా పీడననా?' అంటూ హరీశ్‌రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతులపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ తరఫున డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించకుండా ఇదే వైఖరిని కొనసాగిస్తే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జూరాల ఆయకట్టు రైతులపై కేసులు నమోదు చేయడాన్ని మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి. లక్ష్మారెడ్డి కూడా ఖండించారు. జూరాల డ్యాం వద్ద ఉద్రిక్త పరిస్థితులకు ప్రభుత్వ వైఖరే కారణమని ఆయన విమర్శించారు. కృష్ణా జలాలను ప్రభుత్వం సద్వినియోగం చేసుకోకపోవడం వల్లే రైతులు ఆందోళనకు దిగాల్సి వచ్చిందని లక్ష్మారెడ్డి ఆరోపించారు. పంటలు ఎండిపోతుంటే రైతులు ఆవేదనతో ధర్నా చేస్తే వారిపై కేసులు నమోదు చేయడం ఏంటని ప్రశ్నించారు. రైతులపై నమోదైన కేసులను వెంటనే ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రైతుల పక్షాన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# పేదల ఓట్లు తొలగించే కుట్ర

మొదటిపేజీ తరువాయి..

రాజ్‌ఘాట్ వద్ద లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఇతర



ఇండియా కూటమి నేతలతో కలిసి ఆయన ధర్నాలో కూర్చున్నారు. ఈ సందర్భంగా సీఎం కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో రేవంత్ రెడ్డి బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "మతం, కులం, ప్రాంతం, భాష పేరుతో భారతీయులను విభజించడానికి బీజేపీ ప్రయత్నించింది. ప్రతిపక్షాలను బలహీనపరిచేందుకు, సంస్థలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ఏజెన్సీలను దుర్వినియోగం చేసింది. ఇప్పుడు ఓటమి ఖాయమని తేలడంతో ఓటు హక్కు ఉన్నవారు, ఓటు చోరీకి గురైన వారు అంటూ దేశాన్ని రెండు వర్గాలుగా విభజిస్తోంది" అని ఆయన పేర్కొన్నారు. సుమారు 13 కోట్ల మంది పౌరుల ఓట్లను తొలగిస్తే, అది ప్రపంచంలోనే అతిపెద్ద ఓటు హక్కు హరణ ప్రక్రియ అవుతుందని రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. "1952 నుంచి జరిగిన ప్రతి ఎన్నికలో ఓటర్ల సంఖ్య పెరిగింది. కానీ ఇప్పుడు, రాబోయే ఎన్నికల్లో దేశంలో మొత్తం ఓటర్ల సంఖ్య తగ్గే విచిత్రమైన పరిస్థితిని సృష్టిస్తున్నారు. అయితే, దీనికి భారత ప్రజలు అంగీకరించరు," అని ఆయన స్పష్టం చేశారు. ఈ పోరాటం కేవలం కాంగ్రెస్ లేదా ఇండియా కూటమిది మాత్రమే కాదని, దేశ భవిష్యత్తుకు సంబంధించినదని ఆయన అన్నారు. బ్రిటిష్ వారి 'విభజించు-పాలించు' ఎత్తుగడలతో ప్రధాని మోదీ అధికారంలోకి రావాలని చూస్తున్నారని ఆరోపించారు. "ఈ రోజు ప్రజల ఓట్లను చట్టవిరుద్ధంగా లాక్కుంటే, రేపు వారి రిజర్వేషన్లు, ప్రాథమిక హక్కులను కూడా లాక్కుంటారు. బీజేపీ వెంటనే సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించి, ప్రతి పౌరుడి ఓటు హక్కును పునరుద్ధరించాలి. లేదంటే ఆ పార్టీ భారత రాజకీయ చరిత్రలో చెత్తబుట్టలో కలిసిపోతుంది," అని రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

## కాంగ్రెస్ చలో లోక్ భవన్ ముట్టడి ఉద్రిక్తం

మొదటిపేజీ తరువాయి..

పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో నిరసన తెలుపుతున్న టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు పొన్నం



ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి మరియు కాంగ్రెస్ నేత మహమ్మద్ అజారుద్దీన్‌లను పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేసి పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టుల అనంతరం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో జరుగుతున్న అక్రమాలపై ప్రజల్లో తీవ్ర అనుమానాలు నెలకొన్నాయని, ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభమైన ఓటు హక్కును కాపాడటంలో సిఇసి విఫలమయ్యారని ఆరోపించారు. పారదర్శకమైన రీతిలో ఎన్నికల వ్యవస్థ సాగాలంటే సిఇసి జ్ఞానేశ్వర్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు శాంతియుతంగా నిరసన తెలుపుతున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అగ్రనేత ప్రియాంక గాంధీతో పాటు ఇండియా కూటమికి చెందిన పలువురు ఎంపీలను కేంద్ర ప్రభుత్వం అరెస్ట్ చేయించడాన్ని కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ఖండించారు. ఈ చర్యలు ముమ్మాటికీ అక్రమమని, అప్రజాస్వామికమని పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్య సూత్రాలను కాలరాస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెంటనే తమ పదవులకు రాజీనామా చేసి దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితాలో అక్రమాలను అరికట్టి పారదర్శకమైన ప్రక్రియను చేపట్టే వరకు తమ పోరాటం ఆగదని తెలంగాణ కాంగ్రెస్ స్పష్టం చేసింది. ప్రజాస్వామ్య రక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం వీధిపోరాటాలు చేస్తుందని తేల్చిచెప్పింది. ముట్టడి నేపథ్యంలో రాజ్‌భవన్, లోక్ భవన్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు భారీగా భద్రతను పెంచారు.

## బీజేపీవ్యతిరేక ఓట్లు తొలగించే కుట్ర

మొదటిపేజీ తరువాయి..

నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వంపై కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేసే వర్గాల పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించడానికే ఈ సర్ ప్రక్రియను దుర్వినియోగం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. సీజేపీ, ఇతర పౌర సమాజ ప్రతినిధులతో కలిసి బెంగళూరులోని ఫ్రీడమ్ పార్కులో 'పీపుల్స్ ట్రిబ్యునల్' పేరిట భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అభిజీత్ దీప్కే సహా ప్రముఖ యూట్యూబర్ ధ్రువ్ రాఠీ, నటుడు, కార్యకర్త అయిన ప్రకాశ్ రాజ్- ఎన్నికల సంఘం తీరుపై విరుచుకుపడ్డారు. సర్ ప్రక్రియను తీవ్రంగా విమర్శించిన సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే, ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిలో కొందరు తాము బతికే ఉన్నాయని చూయించేందుకు ఈ కార్యక్రమానికి వచ్చారని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలోనే వారిలో కొందరిని వేదికపైకి తీసుకొచ్చి 'వారు భౌతికంగా చనిపోలేదు. కానీ మన దేశంలో ప్రజాస్వామ్యం చనిపోతోంది.' అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా దాదాపు 13 కోట్ల ఓట్లు, ఇంకా ఒక్క కర్ణాటకలోనే దాదాపు కోటి ఓట్లు తొలగించారని ఆయన ఆరోపించారు. ఓట్లను తొలగించి, దొంగిలించి నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయ్యారని విమర్శించారు. ప్రధాని, ఎన్నికల సంఘం కలిసి ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తున్నారని అన్నారు. మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదేశాలతోనే సీఈసీ జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల సంఘం అధికారులు ఓట్లు తొలగిస్తున్నారని విమర్శలు చేశారు. ఇదే సమయంలో రాబోయే రోజుల్లో నియోజకవర్గాల పునర్విభజన ద్వారా దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని కూడా తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఎట్టి పరిస్థితుల్లోనూ దీనిని అడ్డుకోవాలని దీప్కే పిలుపునిచ్చారు. ప్రముఖ యూట్యూబర్ ధ్రువ్ రాఠీ మాట్లాడుతూ- తాను ఏ రాజకీయ పార్టీ తరపున ఈ కార్యక్రమానికి రాలేదని, కేవలం సాధారణ పౌరుడిగా పాల్గొన్నట్లు తెలిపారు. అలానే ఓట్ల చోరీ అనేది ఏ ఒక్క రాజకీయ పార్టీకి సంబంధించిన సమస్య కాదని, ప్రతి పౌరుడికీ సంబంధించిన అంశమని వ్యాఖ్యానించారు. ఎన్నికల కమిషన్ పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనం పూర్తిగా లోపించాయని, ఓటరు జాబితా నుంచి పేర్లను ఇష్టారాజ్యంగా తొలగించడం, కొత్తగా చేర్చడం చేస్తున్నారని మండిపడ్డారు. సుప్రీం కోర్టు ఆదేశించే వరకు బిహార్‌లో తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల వివరాల్ని ఎన్నికల సంఘం ఎందుకు వెల్లడించలేదని ప్రశ్నించారు. బంగాల్‌లోనూ ఎన్నికలకు ముందు సుమారు 70 వేల మంది ఓటర్ల పేర్లను తొలగించి, ఫలితాల తర్వాత మళ్లీ చేర్చారని ధ్రువ్ రాఠీ ఆరోపించారు. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. నటుడు, కార్యకర్త ప్రకాశ్ రాజ్ కూడా ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని కీలక వ్యాఖ్యలు చేశారు. సర్ ప్రక్రియతో ఓట్ల తొలగింపు కేవలం ఓటు హక్కుపై దాడి మాత్రమే కాదని, ఇది దేశ ప్రజల ఆత్మగౌరవంపై జరుగుతున్న దాడి అని అభివర్ణించారు. 'మా పోరాటం కేవలం జ్ఞానేశ్ కుమార్ రాజీనామాతోనే ఆగిపోదు. ఒక వ్యక్తి స్థానంలో మరో వ్యక్తి వచ్చినా ఎలాంటి మార్పు ఉండదు. ఈ సర్ ప్రక్రియనే పూర్తిగా రద్దు చేయాలి.' అని ప్రకాశ్ రాజ్ డిమాండ్ చేశారు. గిరిజనులు, ముస్లింలు, పేదలు, ఇతర మైనారిటీ వర్గాల ఓటర్లనే లక్ష్యంగా చేసుకొని వారి ఓట్లను తొలగిస్తున్నారని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇక నిరసనకారులు తమ ఆందోళనలను శాంతియుతంగా కొనసాగించాలని, పూర్తి స్థాయిలో న్యాయం జరిగే వరకు వారి తరపున తాము పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు.

### కొత్త ఓటు కోసం భారీగా

# దరఖాస్తులు..



మొదటిపేజీ తరువాయి..

ఇప్పటికే ఉన్న ఓటరు పేరును తొలగించాలన్న అభ్యంతరాలు, తొలగింపు అభ్యర్థనను దాఖలు చేయవచ్చు. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా దాఖలైన క్లెయిమ్‌లు, అభ్యంతరాల గడువు అక్టోబర్ 7వ తేదీతో ముగిసింది. వచ్చిన దరఖాస్తులు, అభ్యంతరాలను పరిశీలించి నవంబర్ 5వ తేదీ వరకు పరిష్కరించనున్నారు. ఆ తర్వాత నవంబర్ 9వ తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు. ఎన్నికల జాబితా సవరణకు సంబంధించిన ఈ షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం ముందుగానే ప్రకటించింది. జిల్లాల వారీగా చూస్తే కొత్త ఓటు నమోదు కోసం అత్యధిక దరఖాస్తులు హైదరాబాద్ జిల్లా నుంచి వచ్చినట్లు ఎన్నికల కార్యాలయం వెల్లడించింది. హైదరాబాద్ పరిధిలోని 15 నియోజకవర్గాల్లో 1,93,135 ఫామ్-6 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 29,226 దరఖాస్తులు ఇప్పటికే ఆమోదం పొందినట్లు సమాచారం. అలాగే హైదరాబాద్ జిల్లా నుంచి 4,127 మంది ఎన్ఆర్ఐలు ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకున్నారు. చిరునామా, ఇతర వివరాల మార్పు కోసం 1,44,495 ఫామ్-8 దరఖాస్తులు అందాయి. ఓటర్ల తొలగింపు అంశంలో హైదరాబాద్ జిల్లా కూడా చర్చనీయాంశంగా మారింది. ఫామ్-7ల దాఖలాపై హైదరాబాద్ నగరంలో రాజకీయ వివాదం నెలకొన్న నేపథ్యంలో ఎన్నికల అధికారులు దరఖాస్తులను పరిశీలిస్తున్నారు. ఇటీవల బల్క్‌గా సమర్పించిన ప్రీ-ఫిల్డ్ ఫామ్-7ల వ్యవహారం కూడా వెలుగులోకి వచ్చింది. అయితే ఎన్నికల అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఉన్న దరఖాస్తులను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయిన తర్వాత తుది ఓటర్ల జాబితాలో ఓటర్ల సంఖ్య గణనీయంగా మారే అవకాశం ఉందని తాజా రిపోర్టులు సూచిస్తున్నాయి. ఇప్పటికే కోట్లాది మంది ఓటర్ల వివరాలను పరిశీలించి తుది జాబితాలో చేర్చేందుకు అధికారులు ప్రక్రియ కొనసాగిస్తున్నారు. నవంబర్ 9వ తేదీన వెలువడే తుది జాబితాతో రాష్ట్రంలోని ఓటర్ల సంఖ్యపై స్పష్టత రానుంది. కొత్తగా ఓటు కోసం దరఖాస్తు చేసుకున్నవారు, తమ వివరాల్లో మార్పులు కోరినవారు తుది జాబితా ప్రచురణ తర్వాత.. తమ పేరు, వివరాలు ఓటర్ల జాబితాలో సరిగ్గా నమోదయ్యాయో లేదో పరిశీలించుకోవడం కీలకమని ఎన్నికల సంఘం అధికారులు పేర్కొంటున్నారు.
ఇటీవల హైదరాబాద్ జిల్లాలో ఓటు తొలగింపు కోసం అందించే ఫారం-7ల బోగస్ పత్రాల కట్టలు లభ్యమవడం రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపింది. అయితే ఇవాళ రాష్ట్ర ఎన్నికల కార్యాలయం (ఎస్ఈవో) రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన ఫారం-7లపై స్పష్టతనిచ్చింది. ఇందులో భాగంగా హైదరాబాద్ జిల్లా పరిధిలోని 15 నియోజకవర్గాల నుంచి 6,335 ఫారం-7లు వచ్చినట్లు ఎస్ఈవో ప్రకటించింది. ముషీరాబాద్ నియోజకవర్గంలో 151 ఫారం-7లుగా రాగా, అందులో 87 తొలగించినట్లు తెలిపింది. గోషామహల్‌లో 222 ఫారం-7లకు గానూ 87 తొలగించినట్లు ఎన్నికల కార్యాలయం స్పష్టం చేసింది. హైదరాబాద్ జిల్లాలోని 15 నియోజకవర్గాల్లో కలిపి మొత్తం 6,335 ఫారం-7లు అందగా, ఇప్పటి వరకు 2,066 తొలగించారు. మరోవైపు రాష్ట్రంలో కొత్తగా ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాల్సిన ఫారం-6లు అత్యధికంగా హైదరాబాద్ జిల్లా నుంచే వచ్చినట్లు ఎస్ఈవో వెల్లడించింది. ఈ జిల్లాలోని 15 నియోజకవర్గాల్లో కొత్త ఓటు కోసం మొత్తంగా 1,93,135 దరఖాస్తులు రాగా, అందులో ఇప్పటి వరకు 29,226 అప్లికేషన్లను ఆమోదించింది.

## సీఈసీ రాజీనామా చేయాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

వరకు తమ ఆందోళన ఆగదని తేల్చి చెప్పారు. లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో కలిసి దాదాపు 300 మంది ఉభయ సభల ఎంపీలు బస్సులో రాజ్ ఘాట్‌కు వెళ్లారు. జాతిపిత మహాత్మా గాంధీ స్మారకం వద్ద ఒక్కొక్కరుగా నివాళులర్పించారు. ఢిల్లీలో శుక్రవారం పెద్ద ఎత్తున ఆందోళన చేయనున్నట్టు తెలిపారు. అంతకుముందు మాట్లాడిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఓట్ల దొంగతనం, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, యువత సమస్యలన్నీ ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని చెప్పారు. జవహర్ లాల్ నెహ్రూ, మహాత్మా గాంధీ, వల్లభ్ భాయ్ పటేల్ వంటి మహానాయకులు సాధించి పెట్టిన స్వేచ్ఛను, ఓటు హక్కును బీజేపీ ప్రభుత్వం లాక్కుంటోందని ఆరోపించారు. లోక్ సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. తమను రెండు రోజులుగా నిరసన తెలపకుండా అడ్డుకున్నారని, మొదటి రోజు ఎన్నికల సంఘం వద్ద, బుధవారం జంతర్ మంతర్ వద్ద అడ్డుకుని దాడులు చేశారని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రహోంమంత్రి అమిత్ షా, జ్ఞానేష్ కుమార్, మోహన్ భగవత్ లు నేరపూరిత కుట్ర ద్వారా రాజ్యాంగాన్ని నాశనం చేస్తున్నారని రాహుల్ ఆరోపించారు. ఓట్లను దొంగిలించి దేశాన్ని హైజాక్ చేశారని, త్వరలోనే ఆ నలుగురిని చట్టం ముందుకు తెస్తామన్నారు. ప్రతిపక్ష ఎంపీలు శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలవనున్నారు. అందుకోసం అపాయింట్‌మెంట్ తీసుకున్నారు. ఆ సమయంలో ఎన్నికల సంఘంపై వస్తోన్న ఆరోపణలకు సంబంధించి వినతి పత్రం సమర్పించనున్నారు. ఇందులో పాల్గొనేందుకు బంగాల్ మాజీ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ ఇప్పటికే ఢిల్లీకి చేరుకున్నారు. ఇదిలా ఉండగా, సీఈసీకి వ్యతిరేకంగా నిరసనలు చేపట్టిన ఇండీ కూటమి ఎంపీలు పట్ల దురుసుగా ప్రవర్తించారన్న ఆరోపణలపై మధ్యప్రదేశ్ కాంగ్రెస్ గురువారం భోపాల్‌లో ఆందోళన నిర్వహించింది. వ్యాపమ్ స్క్వేర్ నుంచి బోర్డ్ ఆఫీస్ స్క్వేర్ వరకు కాంగ్రెస్ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. "ఓటును కాపాడండి, దేశాన్ని కాపాడండి" అనే నినాదంతో భోపాల్ నగర జిల్లా కాంగ్రెస్ కమిటీ నిర్వహించిన ఈ నిరసనలో సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ సహా పలువురు పాల్గొన్నారు. ఓటు హక్కును కాపాడుకునేందుకు రాహుల్ గాంధీ నాయకత్వంలో తమ చివరి రక్తపు బొట్టు వరకు పోరాడుతామని తెలిపారు.

## రామగుండంలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ

### ఈనెల 14న నిర్వహించేందుకు భారీ ప్లాన్

హైదరాబాద్, అక్టోబర్ 08(ప్రజాజ్యోతి): సింగరేణి బొగ్గు గని కార్మికుల సమస్యలపై పోరాటం చేసేందుకు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని.. అందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈనెల 14వ తేదీన రామగుండంలో ' సింగరేణి కార్మిక గర్జన ' పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించనుంది. ఈ విషయాన్ని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ఈ సభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సింగరేణి ప్రాంతాలకు చెందిన పార్టీ నేతలు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) ప్రతినిధులతో హరీశ్‌రావు సమావేశమై మాట్లాడారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తి.. సంస్థ ఆర్థిక పరిస్థితి, కార్మికుల సమస్యలు, థర్మల్ విద్యుత్ ఉత్పత్తి తదితర అంశాలపై వారితో హరీశ్ రావు చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన.. కార్మికుల డిమాండ్ల సాధన కోసం ప్రత్యక్ష పోరాటానికి సిద్ధమవుతున్నట్లు ప్రకటించారు. సింగరేణి సంస్థ లాభాల్లో కార్మికులకు రావాల్సిన వాటాను పూర్తిగా



చెల్లించాలని హరీశ్‌రావు ప్రధానంగా డిమాండ్ చేశారు. అలాగే అర్హులైన కార్మిక కుటుంబ సభ్యులకు డిపెండెంట్ ఉద్యోగాలు కల్పించాలని, క్రమం తప్పకుండా మెడికల్ బోర్డులు నిర్వహించాలని కోరారు. సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలను వెంటనే నిర్వహించాలని.. సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని కూడా హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి తగ్గిందంటూ హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. తన వాదనకు సంబంధించి 2023-24లో 70 మిలియన్ టన్నులుగా ఉన్న బొగ్గు ఉత్పత్తి.. 2025-26లో 58 మిలియన్ టన్నులకు తగ్గిందని పేర్కొన్నారు. పరిపాలనా నిర్ణయాలు, టెండర్లు, కాంట్రాక్టు వ్యవహారాల కారణంగానే ఉత్పత్తి తగ్గిందని ఆయన ఆరోపించారు. సింగరేణి కార్మికుల ఇళ్ల హక్కుల అంశాన్ని కూడా ఈ సందర్భంగా హరీశ్‌రావు ప్రస్తావించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 76 కింద మిగిలిన అర్హులైన కార్మికులకు సేల్ డీడ్‌ల ద్వారా హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే సింగరేణి సంస్థకు సంబంధించిన ప్రైవేటీకరణ చర్యలను వ్యతిరేకిస్తామని తెలిపారు. రామగుండంలో జరగనున్న ఈ సభ ద్వారా సింగరేణి కార్మికుల సమస్యలను రాష్ట్రస్థాయిలో మరింతగా ప్రస్తావించాలని బీఆర్ఎస్ భావిస్తోంది. మరోవైపు, సభకు పెద్ద సంఖ్యలో కార్మికులు, సింగరేణి ప్రాంత ప్రజలు తరలివచ్చేలా పార్టీ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. అక్టోబర్ 14వ తేదీన సాయంత్రం 5 గంటలకు గోదావరిఖని జీఎం కార్యాలయ మైదానంలో సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

## ఉక్రెయిన్‌పై రష్యా రాకెట్ దాడి..

### క్రమటోర్స్క్ బస్టాప్‌పై బాంబుల వర్షం

### బస్టాప్‌లో 33 మంది పౌరుల మృతి

న్యూఢిల్లీ, అక్టోబర్ 08(ప్రజాజ్యోతి): ఉక్రెయిన్‌పై రష్యా మరోమారు క్షిపణి దాడులతో విరుచుకుపడింది. తూర్పు ఉక్రెయిన్‌లోని క్రమటోర్స్క్ పట్టణంలో రద్దీగా ఉన్న ఒక బస్టాప్‌పై జరిగిన రాకెట్ దాడిలో 33 మంది సామాన్య పౌరులు ప్రాణాలు కోల్పోయారు. మరో 18 మంది తీవ్రంగా గాయపడగా, ఈ ఘోర దుర్ఘటనతో ఆ ప్రాంతమంతా భీతావహంగా మారింది. ఈ దాడి ధాటికి బస్టాప్ పరిసరాలన్నీ రక్తసిక్తమయ్యాయి. మృతదేహాలు, శిథిలాలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడి ఉన్న దృశ్యాలు హృదయ విదారకంగా ఉన్నాయి. సమాచారం అందుకున్న వెంటనే సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రులకు తరలించాయి. ఈ ఏడాదిలో రష్యా జరిపిన దాడుల్లో పౌరులు ఇంత పెద్ద సంఖ్యలో మరణించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ దాడిపై ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్స్కీ తీవ్రంగా స్పందించారు. రష్యా ఉద్దేశపూర్వకంగానే పౌరులను లక్ష్యంగా చేసుకుని ఈ ఘాతుకానికి పాల్పడిందని ఆయన ఆరోపించారు. "ఇది ముమ్మాటికీ ఉగ్రవాద చర్య. దీనికి తగిన ప్రతీకారం తీర్చుకుంటాం" అని ఆయన హెచ్చరించారు. అమాయక ప్రజల ప్రాణాలను బలిగొంటున్న రష్యాపై అంతర్జాతీయ సమాజం ఒత్తిడి పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఘటనతో ఇరు దేశాల మధ్య యుద్ధ ఉద్రిక్తతలు మరింత తీవ్రస్థాయికి చేరాయి.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967